21-5Pg1exHMNWJQEf.qxd:21-5Pg1exHMNWJQEf.qxd 01/01/01 7:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 109 పేజీలు: 12 వెల: 6.50

**గాజాలో మారణహోమం: 60 మంది పైగా మృతి**

**వక్ఫ్‌సవరణ చట్టంపై 3 అంశాలపైనే విచారణ!** 9లో

# త్వరలో తెలుగు వర్సిటీ


మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

## హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీని ఎపికి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం

## స్టడీ సెంటర్ల ఏర్పాటుకు ఓపెన్ వర్సిటీకి అనుమతి

## న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

## రూ. 30వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం

## రైతుకు గిట్టుబాటు ధరపై కేబినెట్ సబ్‌కమిటీ నిరంతర పర్యవేక్షణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి పర్చేదిశలో తీసుకునేనిర్ణయాన్ని అమలుచేసే దిశలో కార్యాచరణ ఉండాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించారు. సచివాలయంలో మొదటి బ్లాక్‌లో మంగళవారం జరిగినసమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగింది. నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఎపిఐఐసికి ఉచితంగా 615 ఎకరాల భూ కేటాయింపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పారిశ్రామిక పార్కు ఏర్పాటుకోసం ఎపిఐఐసికి భూ కేటాయింపు చేసేప్రతిపాదనకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సత్యసాయి జిల్లా తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టుకు, కడప జిల్లాలోని కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు భూ కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నారు. ఎకరా 5 లక్షల రూపాయల చొప్పున భూ కేటాయింపునకు నిర్ణయించారు. 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామక నిర్ణయానికి ర్యాటిఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఎపికి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎపిలోని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీ సెంటర్ల ఏర్పాటుకు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకీ అనుమతి ఇచ్చారు. అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపారు. ఎండీయూ వాహనాలను రద్దు చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యం ఇతర సరుకులు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్‌లో చర్చించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సిటీసైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయించేలా జీఓఎం చేసిన సిఫార్సుకు కేబినెట్ అమోదం తెలిపింది. ఎపి లెదర్ >>2

# విద్యాభివృద్ధికి పెద్దపీట


మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు పార్ధసారథి, నాదెండ్ల మనోహర్

## రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీ, ఏలూరు వద్ద ఓపెన్ వర్సిటీ

## ప్రజా పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు మూసివేత

## కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు నాదెండ్ల, పార్ధసారథి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటవుతుందని రాష్ట్ర సమాచారశాఖా మంత్రి కొలుసుపార్ధసారధి, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌లు తెలిపారు, ఎపి ప్రచార,ప్రసార మాధ్యమాల సమాచార సమావేశ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చట్టం, 1985 లోని సెక్షన్ 3(2) ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికై నోటిఫికేషన్ జారీచేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని వివరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చట్టం, 1985 (1985 చట్టంనం.27) లోని సెక్షన్ 3(2) ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడింది, తద్వారా ఈ విషయంలో గతంలో జారీ చేసిన ఆదేశాలను భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాని కార్యకలాపాలను ప్రారంభించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధానంగా తెలుగు భాష మరియు సాహిత్యం మరియు ఇతర లక్ష్యాలను అభ్యసించడానికి విద్యార్థుల అవసరాలను తీర్చడానికి ఎపిలో ఉన్న 3 కేంద్రాలను నిర్వహించడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనే పేరు, ఉప శీర్షికతో ఒక తెలుగు విశ్వవిద్యాలయం ఉండాలని రాష్ట్రం కోరుతోందన్నారు. తెలుగు భాషా సాహిత్యం మరియు సంస్కృతిలో ఉన్నత స్థాయి పరిశోధనా కేంద్రంగా పని చేస్తుంది. ఏలూరు సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర >>2

# ఎపిఐసెట్‌లో 95.86% ఉత్తీర్ణత

## క్వాలిఫైయర్స్‌లో బాలికలదే హవా

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎపిఐసెట్2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఐసెట్ పరీక్ష 34,131 మంది విద్యార్థులు రాయగా 32,719 మంది క్వాలిఫై అయ్యారు. ఈ పరీక్షలో 95.86శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఐసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల విద్య భవిష్యత్తుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఐసెట్‌కు మొత్తంగా 37,572మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 94 పరీక్ష కేంద్రాల్లో మే 7న ఐసెట్ నిర్వహించగా.. 34,131మంది పరీక్షకు హాజరయ్యారు. ఐసెట్‌లో 32,719మంది క్వాలిఫైఅయ్యారు. వీరిలో 15,176మంది అబ్బాయిలు, 17,543మంది అమ్మాయిలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఫలితాలు సంబంధిత వెబ్‌సైట్.వాట్సప్ గవర్నెన్స్ నం. 9552300009లో అందుబాటులో ఉన్నాయి. మనోజ్ మేకా (విశాఖ) అత్యధిక మార్కులతో ఒకటో ర్యాంకు సాధించగా.. ఆ తర్వాత ర్యాంకుల్లో ద్వారకచర్ల సందీప్ రెడ్డి (వైఎస్ఆర్ కడప), ఎస్. కృష్ణసాయి (ఎన్‌టీఆర్ జిల్లా), వల్లూరి సాయిరాం సాత్విక్ (హైదరాబాద్), రేవూరి మాధుర్య (గుంటూరు), షేక్ బషీరున్నీషా (అనకాపల్లి), వి. అజయ్ కుమార్ (తిరుపతి), భీశెట్టి హరి వెంకటప్రసాద్ (తూర్పు గోదావరి), ఎస్. గణేశ్‌రెడ్డి (విశాఖ), మహేంద్ర సాయి చామా (తిరుపతి) సాధించారు.



# త్వరలో విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ రైలు

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాణికులకు ఇండియన్ రైల్వే.. గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రతిపాదనలను సిద్ధం చేసింది. షెడ్యూల్‌తోపాటు ప్రయాణ సమయం తొమ్మిది గంటలుగా రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ప్రయాణికులకు దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.. ఈ వందే భారత్ రైలు బెంగళూరు వెళ్లేవారితో పాటు తిరుపతి వెళ్లే ప్రజలకూ ఉపయోగపడనుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ ఉండనున్నాయి. విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20711) మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు రాకపోకలు సాగించనుంది. ఈ రైలు విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి తెనాలి 5.39, ఒంగోలు 6.28, నెల్లూరు >>2


మంగళవారం హోస్పేటలో హక్కుదారులకు భూమి పట్టాలు వితరణ చేస్తున్న రాహుల్‌గాంధీ, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, డిసిఎం డి.కె.శివకుమార్‌లు

# 6వ గ్యారెంటీగా భూపట్టాల పంపిణి

## హోస్పేట సమర్పణ సంకల్ప సమావేశంలో రాహుల్‌గాంధీ

**బళ్లారి, మే20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినసందర్భంగా విజయనగర జిల్లా హోస్పేటలో సమర్పణ సంకల్ప సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐసిసి అధినేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిసిఎం డి.కె.శివకుమార్‌లుహాజరయ్యారు. బళ్లారి, విజయనగర, కొప్పళ, దావణగెరె జిల్లాల నుంచి లక్షలాది సంఖ్యలో ప్రజలు హాజరుకావడం విశేషం. ఈ సమావేశంలో మాట్లాడిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాష్ట్రంలో పంచగ్యారంటీ యోజనలను సమర్థవంతంగా ఆచరణలోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6వ గ్యారంటీ యోజనగా భూ హక్కును కల్పించే భూమిగ్యారంటీని జారీలోకి తెచ్చిందన్నారు. సుమారు లక్షమందికి భూహక్కుదారులకు ఈ సమావేశంలో వారి పేరిట పట్టాలుగా చేసి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే >>2

# అన్యమత ఉద్యోగులకు విఆర్‌ఎస్

## రూ.5లక్షలు అదనంగా చెల్లించేందుకు ఆమోదం

## ఆ 29మందిని సాగనంపేందుకు టిటిడి నిర్ణయం

## రూ. 10కోట్లతో అనంతవరం వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి


మంగళవారం అన్నమయ్యభవనంలో ధర్మకర్తలమండలి సమావేశం దృశ్యం

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతిలోని పలు కీలకవిభాగాల్లో పనిచేస్తున్న హిందూయేతర (అన్యమతస్తుల)ఉద్యోగులను స్వచ్ఛంద పదవీవిరమణ చేయించాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా గుర్తించిన ఉద్యోగులు గాక ప్రధానంగా పద్ధతి మార్చుకోని అన్యమతం ఆచరిస్తున్న 29మంది ఉద్యోగులను స్వచ్ఛంద పదవీవిరమణ చేయాలని, దీనికి అంగీకరించే వారికి అదనంగా 5లక్షలరూపాయలు చెల్లించడానికి నిర్ణయించారు. ఇందుకు అంగీకరించని వారిని అలా విఆర్‌ఎస్ ఇవ్వకుంటే రానున్న బోర్డు సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేందుకు అడుగేయనున్నారు.అంతేగాక ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునుండి అందే ఆదేశాల మేరకు తగిన నిర్ణయం ఉంటుందనేది టిటిడి అధికారుల వెల్లడించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, దేవాదాయశాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.తిరుమల,తిరుపతిలోనేగాక ఇతర ప్రాంతాల్లోని టిటిడికి చెందిన పలు విభాగాల్లో సుమారు 300మందివరకు అన్యమతస్తులు సేవలందిస్తున్నారనేది సమాచారం. గతంలో విజిలెన్స్ విభాగం అందించిన నివేదికలు. అయితే ఇందులో ప్రధానంగా 29మందిని గుర్తించిన టిటిడి అధికారులు ఆ దిశగా వారిని సాగనంపేందుకు తుదినిర్ణయం తీసుకున్నారు.ఆయా ఉద్యోగులను ఏకంగా ఇళ్లకే పంపించాలని బోర్డు సంచలన నిర్ణయం తీసుకుని ఆమోదించింది. ఇక భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్లు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారుచేస్తూ వడ్డిస్తున్నారనే భక్తులఫిర్యాదులపైకూడా టిటిడి బోర్డు స్పందించింది. లక్షమంది వరకు రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు స్వీకరిస్తున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాంకదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్లిన వాళ్లు మళ్లీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహార పదార్థాలు, తినుబండారాలు తయారుచేయాలనేది టిటిడిఅదనపు ఇఒ వెంకయ్య చౌదరి తీసుకున్న కీలక నిర్ణయం. ఆ దిశగా ఉత్తరభారతదేశ ఆహారపదార్థాలైన చైనీస్‌వంటకాలను కూడా నిషేధించారు. కొండపై హోటళ్లలో నూడిల్స్, గోబీ, చైనీస్ వంటకాలు లేకుండా ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు తిరుమలలో హోటళ్లు నాణ్యతగా ఉన్న ఆహారపదార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ,దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర >>2

# రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం

## అంతర్గత భద్రతకు ప్రమాదం: డి.సిఎం పవన్



**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:**సరిహద్దుల్లో సైనికులు ఎంత భద్రంగా దేశాన్ని రక్షిస్తున్నారో, దేశం లోపల అంతర్గత భద్రతలో పోలీసుశాఖ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండటం కీలకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. దీనిపైనే రాష్ట్ర పోలీసులను, పరిపాలన సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తూ లేఖ రాశానన్నారు.దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యం అని గతంలో జరిగిన కిరాతక దాడుల్లో తేలింది. కోయంబత్తూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడులు తల్చుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని చెప్పారు. సరిహద్దుల్లో భద్రతా సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉంటారో, రాష్ట్ర పోలీసులుకూడా అంతర్గత భద్రతపై అంతే సీరియస్‌గా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి పవన్ విజయవాడ విమానాశ్రయంలో జాతీయమీడియాతో మాట్లాడారు.

# రాష్ట్రంలో విలువల్లేని పాలన

## యధేచ్ఛగా సాగుతున్న కేసులు, అరెస్టుల పర్వం

## ప్రజా ప్రతినిధుల సమావేశంలో మాజీ సిఎం జగన్



**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని మనం రాక్షస యుగంలో ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు.చంద్రబాబు పాలనలో రాజకీయాల నైతికంగా పతనం అయ్యాయని స్పష్టం చేశారు. చంద్రబాబు పరిపాలనలో యథేచ్ఛగా కేసులు, అరెస్టుల పర్వం కొనసాగుతోందన్నారు. వాటికి భయపడాల్సిన అవసరం లేదని.. అలాంటి వారే ఇప్పుడు రాజకీయాలు చేయగలరని, రాజకీయాల్లో మనుగడ కొనసాగించగలరని ఆయన తెలిపారు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి)కి చెందిన వైఎస్సార్సీ ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీ అందరితో ఈరోజు సమావేశంకావడం ఎంతో సంతోషకరం. ఎలాంటి పరిస్థితుల మధ్య మనం ప్రయాణం చేస్తున్నామో నాకంటే మీకే బాగా తెలుసు. మనం రాక్షసయుగంలోఉన్నాం. కలియుగంలో అంటే చంద్రబాబు యుగంలో రాజకీయాలు చేయాలంటే.. కేసులు వేసినా భయపడొద్దు. జైళ్లకు పంపినా, చంద్రబాబు నిన్ను ఎదుర్కొంటాం అని గట్టిగా అంటేనే, అలా ఉండగలిగినప్పుడే రాజకీయాల్లో ఉండగలం. రాజకీయాలు చేయగలం. అదే ఈ కలియుగంలో మనం నేర్చుకుంటున్న పాఠం. ఆ విధంగా ఈరోజు రాజకీయాలు తయారయ్యాయి. నాడు ఏనాడూ గతి తప్పలేదన్నారు.చంద్రబాబు ఈరోజు చేస్తున్న రాజకీయంలో కనీసం ఒక శాతం కూడా మనం చేయలేదు. ఏ ఒక్కరినీ ఇబ్బందిపెట్టే ప్రయత్నంచేయలేదు. నాడు స్థానిక ఎన్నికల్లో >>2


మంగళవారం షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులతో మంత్రి లోకేష్

# స్కూలు పరీక్షలా! అసెంబ్లీలో ప్రశ్నలా?

## ఏది కష్టం?: ప్రశ్నించిన విద్యార్థులు

## ఆసక్తికరమైన జవాబిచ్చిన మంత్రి లోకేష్

## చంద్రబాబు స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి

## ఉన్నత స్థానం చేరాలంటే కష్టపడి పనిచేయాలి

**విజయవాడ,మే20, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులెప్పుడు చురుకుగా,చలాకీగా ఆలోచించాలని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పదోతరగతి ఉత్తమ విద్యార్థులకు సత్కార కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. మీకు స్కూలులోపరీక్షలు కష్టంగా ఉండేవా, అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలు కష్టమా అని చీరాలకు చెందిన సంతోష్ ప్రశ్నించగా, >>2

21-5pg2exHMNWJQE.qxd:21-5pg2exHMNWJQE.qxd 01/01/01 7:47 AM Page 1



## తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అరగంటలో భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. డిసిపి స్థాయి అధికారితో కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని సూచించింది. తిరువూరు మున్సిపల్ ఎన్నికపై వైసిపి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని పేర్కొంది. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు అరగంటలో డిసిపి స్థాయి అధికారితో వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించడమే కాదు, తక్షణమే ప్రశాంత ఎన్నికలకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది.


సరస్వతీ పుష్కరాల సందర్భంగా తెలంగాణలోని కాళేశ్వరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

# త్వరలో తెలుగు వర్సిటీ

>> ఫుట్ వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు సంబంధించిన పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం లభించింది. 30 వేల కోట్ల వరకూ పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్‌లో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చజరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడిందని మంత్రివర్గం అభిప్రాయపడింది. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు అధికారిక నివేదికలను అనుసరించి వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి, రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని స్పష్టం చేశారు. పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు కొనుగోళ్లు జరగకుండా మిగిలిపోకూడదని.. తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోడౌన్లలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోళ్లు ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు... అనే నివేదిక సోమవారం కల్లా ఇవ్వాలని ఆదేశించారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే క్రాప్ రీషెడ్యూల్ చేయాలని, దీనికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. కోకో పంట గిట్టుబాటు ధరపైనా మంత్రిమండలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాండలీజ్ సంస్థకు సూచించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షణ చేయనుంది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇటీవల 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి రూ. 33 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**లిక్కరు స్కామ్ ఎవ్వరు మాట్లాడ వద్దు**

మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్లని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సిఎం స్పష్టం చేశారు.

వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల చైర్మన్,ఉప చైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రి వర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ళ వద్దనే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు.

# వందేభారత్ రైలు

>> 7.43, తిరుపతి 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు 14.15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో అదే రోజు (20712) బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభమై కృష్ణరాజపురం 14.58, కాట్పాడి 17.23, చిత్తూరు 17.49, తిరుపతి 18.55, నెల్లూరు 20.18, ఒంగోలు 21.29, తెనాలి 22.42, విజయవాడ రాత్రి 23.45 గంటలకు చేరుకోనుంది.

# విలువల్లేని పాలన

>> అన్నీ మనం గెల్చాం. కేవలం రెండు మున్సిపాలిటీల్లో మనం ఓడిపోయాం. తాడిపత్రి మున్సిపాలిటీలో మనకు 16 మంది కౌన్సిలర్లు ఉంటే, టిడిపికి 18 మంది ఉన్నారు. ఇద్దరిని లాగుదామని, మన ఎమ్మెల్యే అంటే, నేను వద్దన్నాను. ఎమ్మెల్యేను హౌజ్ అరెస్టు చేయించి, చైర్మన్ ఎన్నిక నిర్వహించాను. అదీ మనం చేసిన విలువలతో కూడిన రాజకీయం. జగనన్నకు చెబుతాం అని కార్యక్రమం పేరుతో ఒక నెంబర్ ఇచ్చాను. దానికి ఎవరు ఫోన్ చేసినా, వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాం. అలాగే స్పందన అనే కార్యక్రమం వారం వారం నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాం. కలెక్టర్లు, మండల స్థాయిలో కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, నేరుగా సిఎంఒ ఫాలోఅప్ చేసేది. అప్పుడు ఎక్కువ సమస్యలు టిడిపి వారివే పరిష్కారమయ్యాయి. పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. ఆరోజు కులం, మతం, రాజకీయం చూడకుండా మనం పాలించాం. అదే ఈరోజు పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఈరోజు తిరువూరు చూసినా, ఎక్కడైనా అదే రాజకీయం. తిరువూరులో 20 మంది కౌన్సిలర్లలో 17 మంది వైయస్సార్సీకి చెందిన వారు. టిడిపి నుంచి ముగ్గురే ఉన్నా, బలవంతంగా లాగే ప్రయత్నం చేస్తున్నారు. 5గురిని లాగారు. అయినా ఆ ఎన్నికలో మనమే గెలవాలి. ఎందుకంటే మన బలం 12. టిడిపికి కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. టిడిపికి బలం లేకపోయినా, పదవి కోసం దారుణంగా వ్యవహరిస్తున్నారు. అదికూడా జరగకుండా పోలీసుల సహాయంతో ఎన్నిక జరగకుండా చూస్తున్నారు. మన నాయకులను హౌజ్ అరెస్టు చేశారు. టిడిపి వారందరినీ రోడ్ల మీదకు వదిలారు. ఈరోజు కోర్టులో హౌజ్ మోషన్ మూవ్ చేశాం. పోలీసు బందోబస్తు కోరాం. ఎన్నికల జరగకుండా చూస్తున్నారు. నరసారావుపేటలో మొత్తం 17 గెల్చాం. కానీ వారిలో కొందరిని లాక్కున్నారు. దీంతో మనకు 13 మంది సభ్యులుఉండగా, టిడిపికి కేవలం ముగ్గురే ఉన్నారు. ఒకరు చనిపోయరు. కోరం లేకపోయినా గెల్చామని ప్రకటించుకున్నారు. కారంపూడిలో మొత్తం 14 వైయస్సార్సీ గెలిస్తే, ఆరుగురిని లాగారు. అయినా అక్కడ మన బలం 8 కాగా, టిడిపికి ఆరుగురు మాత్రమే ఉన్నారు. అయినా అక్కడా కోరం లేకపోయినా గెల్చినట్లు ప్రకటించారు. చివరకు కుప్పంలోనూ అదే పరిస్థితి. కుప్పం మున్సిపాలిటీ, రామకుప్పంలోనూ అదే పరిస్థితి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో వైయస్సార్సీ 9 గెలిస్తే, టిడిపి 1 మాత్రమే గెల్చింది. అయినా చైర్మన్ ఎన్నికలో అక్రమాలు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎందుకీ రాజకీయాలు? సిఎం స్థాయిలోనే అక్రమాలు చేస్తే ఎలా? ఒక పార్టీ మీద గెల్చినప్పుడు, వారిని లాక్కోవడం ఏమిటి? సిఎంగా ఉన్న వ్యక్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడకపోవడం, పోలీసులను పెట్టి భయపెట్టడం ఏమిటి? మన పార్టీ నుంచి ముగ్గురిని లాక్కున్నారు. అయినా మనకు ఇంకా ఆరుగురు ఉన్నారు. మనదే మెజారిటీ. ఎన్నిక పెడితే మనమే గెలుస్తాం. అయినా దౌర్జన్యం చేసి, కోరం లేదని చెప్పి, ఎన్నిక గెల్చే ప్రయత్నం చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం, యలమంచిలి. అక్కడ వైయస్సార్సీ 14. టిడిపి 4గెల్చింది. ఒకరిని లాక్కున్నారు. మిగతావారు గట్టిగా నిలబడడంతో, ఏంచేయలేక వదిలేశారు. మామూలుగా ప్రభుత్వ వ్యతిరేకత అనేది ఏడాది తర్వాత కొంత వస్తుంది. కానీ, చంద్రబాబు ప్రభుత్వానికి ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకత చాలా తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు ఆయన్ను తీవ్రంగా ద్వేషిస్తున్నారు. కారణం, ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చాడు. జగన్ ఇచ్చినవన్నీ ఇవ్వడమే కాకుండా, ఇంకా మూడు ఎక్కువ ఇస్తానన్నాడు. కానీ, ఏదీ నిలబెట్టుకోలేదు. ఇప్పటికీ సంవత్సరం అయిపోయింది. అందుకే ఆయన ప్రభుత్వంపై అంత వ్యతిరేకత వచ్చిందని జగన్ అన్నారు. ఎవరు మాట్లాడినా,గొంతు విప్పినా, వారి గొంతు నొక్కుతున్నారు. మ్యానుఫ్యాక్చర్ విట్నెస్ సృష్టిస్తున్నారు. అంటే నేరంతో ఒక మనిషికి సంబంధం ఉండదు. వారు ఏం చేస్తున్నారంటే.. వారికి సంబంధించిన ఒక వ్యక్తిని ఏర్పాటు చేస్తున్నారు. ఆయన్ను అప్రూవర్ అంటున్నారు. ఆయనతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తున్నారు. ఒక మ్యానుఫ్యాక్చర్ ఎవిడెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఆ మనిషితో, ఈ మనిషి పేరు చెప్పిస్తున్నారు. ఈ మనిషిని అరెస్టు చేస్తున్నారు. చరిత్రలో గతంలో ఏనాడూ ఇలాంటివి జరగలేదు. ఒక తప్పుడు సంప్రదాయానికి ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు ఈరోజు బీజం వేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో పాత కేసులు తిరగ తోడుతున్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. చురుగ్గా పని చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులను ఇరికిస్తున్నారు. ఎవ్వరినీ వదిలి పెట్టకుండా తప్పుడు కేసులు పెడుతున్నారు. కచ్చితంగా ప్రజలు ఇందుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు అన్నారు.

# స్కూలు పరీక్షలా! అసెంబ్లీలో ప్రశ్నలా?

>> పరీక్షలు రాయడం, అసెంబ్లీలో సమాధానాలు చెప్పడం రెండూ కష్టమైనవే. అయితే అసెంబ్లీ ప్రశ్నలను ఎదుర్కోవడం పూర్తిగా భిన్నమైనది. ప్రతిపక్షం సభలో లేకపోయినప్పటికీ అధికారపక్షం సభ్యులు ప్రతిపక్షం కంటే కష్టమైన ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిరోజూ తనకు మూడు ప్రశ్నలు వచ్చాయని, వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి ఉంటుందని తెలిపారు. స్కూల్ డేస్‌లో నేను లాస్ట్ బెంచి అని, తమది అల్లరి బ్యాచ్ అని సరదాగా సమాధానమిచ్చారు. మీకు ఇష్టమైన కొటేషన్ ఏమిటని ఒక విద్యార్థి ప్రశ్నించగా చంద్రబాబుగారి "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు ఎచీవ్" అనే కోట్ తమకు ఇష్టమైనదని చెప్పారు. రాజకీయాల్లో ఎవరి నుంచి స్ఫూర్తి పొందారని మరో విద్యార్థి అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ..."ఓటమి తర్వాత 2005లో చంద్రబాబుగారితో హైదరాబాద్‌లో ఓ ఫంక్షన్‌కి వెళ్లాను... బాబుగారిని చూడగానే ఆయన గౌరవార్థం అక్కడ ఉన్న 5వేలమంది లేచినిలబడ్డారు. రాజకీయాల్లో మంచిచేస్తే ప్రజల్లో గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుసుకున్నా. ఆనాడే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నా"నని చెప్పారు. మీరు అదృష్టాన్ని నమ్ముతారా, హార్డ్ వర్క్‌ను నమ్ముతారా అన్న ఓ విద్యార్థి ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ... జీవితంలో ఉన్నతస్థానాలకు చేరాలంటే కష్టపడి పనిచేయడం ఒక్కటే మార్గం, కష్టానికి ప్రత్యామ్నాయం లేదు, ఈ విషయంలో నేను చంద్రబాబునాయుడు, నరేంద్రమోడీ ద్వారా ప్రేరణ పొందాను. 226రోజుల యువగళం పాదయాత్రలో ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. ప్యాసివ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్ కు! ఈ సందర్భంగా ప్రభుత్వ స్కూళ్లలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల నుంచి మంత్రి లోకేష్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. శ్రీకాకుళానికి చెందిన రౌతు హారిక మాట్లాడుతూ... వందరోజుల యాక్షన్ ప్లాన్ తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని తెలిపింది. కేవలం విద్యాభ్యాసం మాత్రమే కాకుండా లైబ్రరీకి, ప్రాక్టికల్ లెర్నింగ్ కు సమయం కేటాయించాలని కోరింది. దీనికి లోకేష్ సమాధానమిస్తూ... దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించాం, ప్యాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు తేవాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.

పల్నాడు జిల్లా ఒప్పిచర్లకు చెందిన పావని మాట్లాడతూ... తమ గ్రామంలో రోడ్డు సరిగా లేదని, టీచర్లు, విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని చెప్పగా, వెంటనే రోడ్డు వేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. తమ స్కూలులో లైబ్రరీ, ల్యాబ్, ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలని ఆమె కోరింది. సాత్విక అనే విద్యార్థినిమాట్లాడుతూ... తాము మంచి మార్కులు సాధించడానికి డిజిటల్ క్లాస్‌రూమ్స్ బాగా ఉపయోగపడ్డాయని తెలిపింది. ఒకేషనల్ విద్యార్థులకు ల్యాబ్‌ఫెసిలిటీస్ పెంచాలనికోరింది. అనంతపురం జిల్లా అమరాపురానికి చెందిన అక్షిత మాట్లాడుతూ... కెజిబివి స్కూళ్లలో అమలుచేస్తున్న పంచతంత్ర విధానం బాగుందని తెలిపింది. సౌకర్యాలు మెరుగుపర్చి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేసింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తోపాటు అందించే వెజిటబుల్ బిర్యానీతో పాటు రాగిజావ సరిగా ఉండటం లేదని పలువురు విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు.

## నేటినుండి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వద్ద పిసిసి ఛీఫ్ షర్మిల ఆమరణ దీక్ష

**విజయవాడ, మే 20, ప్రభాతవార్త :** విశాఖ ఉక్కుఫ్యాక్టరీ వద్ద ఎపిసిసి ప్రెసిడెంట్ షర్మిలమ్మ నేడు చేపడుతున్న ఆమరణ దీక్షకు మద్దతు పలకాలని ఎపిసిసి పత్రికాముఖంగా పౌరసమాజం, వివిధ రంగాల ప్రజలను కోరింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో ఇప్పటికే తొలగించిన 2వేల మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పర్మినెంట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 8నెలల జీతాలు చెల్లించాలని తాము పలుమార్లు రాష్ట్ర ముఖ్య మంత్రికి తీసుకొచ్చినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తాము ఈ దీక్ష చేపడుతున్నట్లు ఎపిసిసి ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజి తెలిపారు.

## టిడిపి మహానాడుకు 19 కమిటీల ఏర్పాటు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మహానాడు నిర్వహణకు తెలుగుదేశం పార్టీ 19 కమిటీలను నియమించింది. పార్టీలోని ముఖ్య నేతలతో కమిటీని ఏర్పాటు చేసింది. పల్లా శ్రీనివాస్, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ నారా లోకేశ్ నేతృత్వంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. యనమల ఆధ్వర్యంలో తీర్మానాలు, అచ్చెన్న నేతృత్వంలో వసతి ఏర్పాటు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహణ, బీసీ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో భోజనాల కమిటీలను ఏర్పాటుచేశారు. ఒక్కో కమిటీలో 10నుంచి 20మందినేతలకు చోటు కల్పించారు. కడప వేదికగా ఈనెల 27,28, 29 తేదీల్లోమహానాడు నిర్వహించనున్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులకు సిఎం ఘన నివాళి

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర కేసరి, దివంగత సిఎం టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళి అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు సిఎం చంద్రబాబు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. నిరుపేద కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగావెలుగొంది ఆంధ్రకేసరిగా కీర్తిప్రతిష్ఠలు పొందిన ఆ మహనీయుడు మనందరికీ స్ఫూర్తి ప్రదాత. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొని బ్రిటీష్ తుపాకీకి గుండెను చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేం. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం ఆదర్శవంతం. ఆయనకుమరొక్కమారు ఘననివాళి ఘటిస్తున్నాను అని సిఎం చంద్రబాబు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 21-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
నవమి రా.3.20
శతభిషం సా.6.53
వర్జ్యం రా.9.36-10.17
దు.ఘ.11.39-మ.12.31
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్తపనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో మీమాటకు విలువ పెరుగుతుంది.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులలో జాప్యం పెరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణ బాధలు తప్పవు. అనారోగ్య సూచనలు.

**సింహం:** చిరకాల మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహనయోగం.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సన్నిహితులు నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**కుంభం:** ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనాలు.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన వస్తులాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సిసిఐ వార్షికోత్సవాలలో పాల్గొన్న కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# విద్యాభివృద్ధికి పెద్దపీట

>> ఉన్నత విద్యా శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని వివరించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ద్వారా, ప్రభుత్వం ఉన్నత విద్య. జీవితాంతం నేర్చుకునే అవకాశాలను మరింత సమ్మిళితమైన మరియు జ్ఞానవంతమైన సమాజాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంది. ఈ చొరవతో నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి రావడమే కాకుండా విభిన్న వర్గాల అవసరాలను తీరుస్తుంది మరియు రాష్ట్రంలోని రాష్ట్ర లేదా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో సులభంగా ప్రవేశం లేని విద్యార్థులను శక్తివంతం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70 అధ్యయన కేంద్రాలను నిర్వహించడానికి, తద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థుల విస్తృత విద్యా ప్రయోజనాలకు సేవ చేయడానికి, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తున్నది. హైకోర్టులో వివిధ కేటగిరీ లలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తున్నామని మంత్రి నాదెండ్ల సమావేశంలో వివరించారు. గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. ఈ నిర్ణయం వలన ప్రభుత్వానికి రూ.353.81 కోట్లు ఆదా అవుతాయి. దీపం 2 పథకం క్రింద మొదటి ఫేజ్ లో దాదాపు 99,700 మంది లబ్దిపొందాయ ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో భాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడం జరిగింది. ఫేజ్3 లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్దిదారులు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

# అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్

>> వాటికి కనీసం మూతలు ఉండటం లేదనేది కూడా ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో మంగళవారం బోర్డు సమావేశంలో పెద్ద హోటళ్ళు, జనతాక్యాంటీన్లకు టెండర్లు పిలిచి నాణ్యమైన, సరసమైన ధరలకే ఆహారం విక్రయించాలనే బ్రాండెడ్ హోటళ్లకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇక తిరుమలలో విశ్రాంత భవనాల పేర్లు మార్పులో ఇద్దరు దాతలు మాత్రం స్పందించలేదని, దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టిటిడి మార్పుచేయాలని కూడా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్‌నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయించారు. గుంటూరు జిల్లా తుళ్లూరుమండలం అనంతవరంలోని టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధిచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 10కోట్ల రూపాయలు కేటాయింపుకు ఆమోదించారు. తమిళనాడులో శ్రీవారి నామావళిని రీమిక్స్‌చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్‌లెవల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలకు గాను అదనంగా 71కోట్ల రూపాయలు అందించేందుకు ఆమోదం తెలిపారు. స్విమ్స్‌లో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియమాకం కోసం అనుమతి. ఈ బోర్డు సమావేశంలో బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్‌రెడ్డి, సుచిత్ర ఎల్లా, ప్రశాంతిరెడ్డి, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎన్.నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపి మద్యం కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. జూన్ 3 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన రిమాండ్ గడువు ఇవాల్టితో ముగియడంతో నిందితులను సీఐడీ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో కీలక నిందితుల రాజ్ కెసిరెడ్డి, గోవిందప్ప బాలాజీ, చాణక్య, దిలీప్, సజ్జల శ్రీధర్‌రెడ్డి ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ విజయవాడలోని జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ రోజు వారు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు, వారి రిమాండ్‌ను పొడిగించింది.

## వల్లభనేని వంశీ పిటిషన్‌పై విచారణ వచ్చే వారానికి వాయిదా

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు నిరాశ ఎదురైంది. అక్రమ మైనింగ్ కేసులో తనపై పీటీ వారెంట్ దాఖల చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే దిగువ కోర్టు పిటీ వారెంట్ అనుమతించినా వచ్చే గురువారం వారెంట్‌కు అమలు చేయబోమని కోర్టుకి తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం ఇక, వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జరగగా వంశీ మోహన్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వచ్చేగురువారానికి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని రెండు రోజులు కస్టడీ కోరుతూ హనుమాన్ జంక్షన్ పోలీసులు నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## 22 నుంచి సిఎం మూడు రోజుల ఢిల్లీ పర్యటన

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి :** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22వ తేదీ ఢిల్లీ వెళుతున్నారు. 23న పలువురు కేంద్ర మంత్రులను సిఎం కలవనున్నారు. అదే విధంగా రాష్ట్రానికి పెట్టుబడులకు సంబంధించి పలువురు పారిశ్రామిక వేత్తలతో కూడా సిఎం భేటీ అవ్వనున్నారు. 24వ తేదీ ఉదయం 9.30 గంటలకు భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సిఎం పాల్గొంటారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమై అమరావతి చేరుకుంటారు.

# భూపట్టాల పంపిణీ

>>తాండాలుగా ఉన్న గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని తెలిపిన ఆయన, ఎన్నికల సమయంలో ఐదు గ్యారంటీ యోజనల హామీ ఇచ్చి ప్రజలకు ఆచరణలోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పుడు భూహక్కును కల్పిస్తూ వారి పేరిట పట్టాలు చేసి 6వ గ్యారంటీని జారీలోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది సొంతంగా నివసిస్తున్న భూమితోపాటు సాగు చేస్తున్న భూమికి ఎటువంటి యాజమాన్య హక్కులు లేవు. దీనిని గమనించి తాను అటువంటి వారికి హక్కు పత్రాలు ఇవ్వాల్సిందిగా సూచించినట్లు, ఆ మేరకు నేడు 1 లక్ష మందికి పైగా లబ్ధిదారులకు భూ యాజమాన్య హక్కు పత్రాలు ఇస్తూ 2 వేల తాండాలు, హట్టి ప్రాంతాలను రెవెన్యూ గ్రామాలుగా అధికారికంగా ప్రకటించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో దేశంలో కర్ణాటకలో ఎవరూ కూడా భూహక్కు లేని వారు ఉండకూడని రాష్ట్రంగా కర్ణాటక ఉంటుందని, ప్రతిఒక్కరికీ వారు అనుభవిస్తున్న భూ యాజమాన్యహక్కు దక్కాలని చెప్పారు. రాష్ట్రంలో ఇంకా 500 రెవెన్యూ గ్రామాలను ప్రకటించాల్సి ఉన్నదని తెలిపిన ఆయన, 50 వేల మందికి భూహక్కు పత్రాలను ఇవ్వాల్సి ఉన్నదన్నారు. వచ్చే ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని తాను ప్రభుత్వానికి చెప్పినట్లు రాహుల్‌గాంధీ తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ భూమి హక్కుల పత్రాలు లేకుండా ఉండకూడదన్నదే మా ఉద్దేశ్యం మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ ఆశయం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ గ్యారంటీని 6వ గ్యారంటీగా జారీలోకి తెచ్చింద.

ఈ గ్యారంటీ జనపర, నిరుపేదలపరంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు తాము ఐదు గ్యారంటీలను ప్రకటించినప్పుడు ప్రధాని మోదీతోపాటు బీజేపీ నాయకులు ఈ గ్యారంటీలను జారీలోకి తీసుకురావడం కుదరదని ఎద్దేవా చేశారని, అయితే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఐదు గ్యారంటీలను విజయవంతంగా జారీ చేశామన్నారు. లక్షలాది కుటుంబాల మహిళలఖాతాలకు గృహలక్ష్మిద్వారా డబ్బు జమ చేస్తూ మాట నిలబెట్టుకున్నా మన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జనపర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందుకు ఉదాహరణ 5 గ్యారంటీ యోజనలు జారీ చేస్తుండడమేనని ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు. బిజెపి వారు పదేపదే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుండడం హాబీగా పెట్టుకున్నారని, ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి మాట్లాడాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, డీసీఎం డి.కె.శివకుమార్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

21-05Pg3 ong.qxd:21-05Pg3 ong.qxd 01/01/01 8:08 AM Page 1



## బందరు చరిత్ర తిరగరాసేలా
# మసులా బీచ్ ఫెస్టివల్
### ఏర్పాట్లపై చర్చించిన మంత్రులు కందుల దుర్గేష్, కొల్లురవీంద్ర


మసుల బీచ్ ఫెస్టివల్‌పై సమీక్షిస్తున్న మంత్రులు దుర్గేష్,రవీంద్ర

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** బందరు చరిత్ర తిరగ రాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ 2వ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ మేరకు ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. జూన్ 68 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసూల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించారు. మంగినపూడి బీచ్ అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా లక్షలాది సంఖ్యలో తరలివచ్చే సందర్శకులకు తెలిసేలా రాష్ట్ర పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పించాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇసుక తిన్నెలపై ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలు మొదలుకొని సాంస్కృతిక, కళా వైభవాన్ని స్ఫురించేలా, పర్యాటక ప్రాంతాల గొప్పతనం తెలిసేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. మసుల బీచ్ ఫెస్టివల్ కు తరలివచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల రేఖా చిత్రపటాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసే బందోబస్తు, ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, క్రీడల నిర్వహణ, పారిశుద్ధం, జనసమూహ నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై తనదైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మసుల ఫెస్టివల్ కు సంబంధించిన ప్రోమో వీడియోలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల వినోదం కోసం జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయాకింగ్ జల క్రీడలు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, నీటిలో గ్లైడింగ్, స్కూబా డైవింగ్, స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ సినీ కళ కారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సూచించనట్లుగా పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు.

### క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలి

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడల్లో ఏపీని అగ్రగామిగా నిలబెట్టి రాష్ట్ర దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ ప్రకటన నం. DRM/వర్క్స్/BZA/11/2025 తేది : 16.05.2025
PUB/0577

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారుడు ఒక్కొక్కదానికి ఎదురుగా పేర్కొన్న తేదీ మరియు 15.00గం. వరకు క్రింది పనులకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండర్ నం.: E-23-EAST-BZA-2025, పనిపేరు: BZA డివిజన్ యొక్క DVD-BZA సెక్షన్‌లో TRD డిపోలలో మౌళిక ఏర్పాట్లు పెంపుదల. సివిల్ పోర్షన్: BZA-DRM కార్యాలయ కాంపౌండ్‌లో SRC/డిపో & TRD/BZA డిపోల యొక్క నవీకరణ. టెండరు విలువ (రూ) : 42,75,644/-. బయానా : (రూ): 85,500/-. పూర్తి చేయు కాలం : 06 (ఆరు నెలలు). ముగింపు తేదీ: 27.05.2025.

క్ర.సం.: 02. టెండర్ నం.: E-22-EAST-BZA-2025, పనిపేరు: RYPS- బుడమేరు కాల్వ యొక్క వరద ప్రవాహం నుంచి రక్షణ నిమిత్తం రిటైనింగ్-కం-సరిహద్దు గోడ నిర్మాణం. టెండరు విలువ (రూ) : 3,30,12,588/-. బయానా : (రూ): 3,15,100/-. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). ముగింపు తేదీ: 27.05.2025.

క్ర.సం.: 03. టెండర్ నం.: E-21-EAST-BZA-2025, పనిపేరు: SW-I : స్క్రాప్ డిపో/RYP- స్క్రాప్ డంప్ యార్డ్‌లో నీటి కనెక్షన్‌లు మరియు షెల్టర్‌లతో సిసి రోడ్ల యొక్క నిర్మాణం. SW-II: స్క్రాప్ డిపో/RYP: NF ఐటమ్‌లు స్టాకింగ్ కొరకు గోడౌన్ నిర్మాణం. టెండరు విలువ (రూ) : 2,64,38,134/-. బయానా : (రూ): 2,82,200/-. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). ముగింపు తేదీ: 28.05.2025.

క్ర.సం.: 04. టెండర్ నం.: E-19-North-BZA-2025, పనిపేరు: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: Sr.DEN/North/BZA పరిధిలో 2 సంవత్సరాల కాలానికి ADEN/RJY, SLO & తుని సబ్ డివిజన్‌లలో మురికి బురద, చెత్తాచెదారం, ప్లాస్టిక్ మరియు పేపర్ వ్యర్థాలు మరియు ఇతర పదార్థాలు విసిరేయబడినవి ఏరడం, తొలగింపుచే ట్రాక్ రన్నింగ్ మీటర్‌ల వెంబడి రెండు వైపులా సెస్స్/ స్లోప్‌లు కలిపి ట్రాక్‌ల క్లీనింగ్. టెండరు విలువ (రూ) : 37,65,840/-. బయానా : (రూ): 75,300/-. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు నెలలు). ముగింపు తేదీ: 28.05.2025.

కాబోరు టెండర్‌దారులు ఏ టెండర్‌కు అయినా మార్పులు/సవరణ గమనించటానికి టెండర్ ముగింపుకు ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" వీక్షించవలసినదిగా సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ.

ఇ-టెండర్ ప్రకటన Nko. 465/DRM/W/GNT తేది : 19.05.2025
PUB/0578

దిగువ సంతకందారులు క్రింద పేర్కొన్న పనులకు 13.06.2025 యొక్క 15:30గం. వరకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం.: 01. టెండర్ ID: 2771 Sr. DEN/DEN : వెస్ట్ పని యొక్క వివరణ: KCC-BZA స్టేషన్‌లు మరియు KCC-MAG స్టేషన్‌ల మధ్య Br.No.1&1B మరియు కృష్ణా బ్రిడ్జ్ యొక్క స్పాన్ (12x89.065m) పై నీటి పైప్‌లైన్ వేయుటతో సంబంధించి ఓపెన్ వెబ్ గిర్డర్ కొరకు కాలిదారి. సుమారు విలువ (రూ) : 2,97,13,631/-. బిడ్ సెక్యూరిటీ (రూ): 2,98,600/-.

క్ర.సం.: 02. టెండర్ ID: 2772 Sr.DEN/DEN : వెస్ట్ పని యొక్క వివరణ: SW-I: DEN/West/GNT సెక్షన్‌లో SSE/P.Way కార్యాలయాలు మరియు స్టోర్స్‌కు అభివృద్ధి SW-2: గుంటూరు డివిజన్ యొక్క SSE/P.Way కార్యాలయ బిల్డింగ్‌లు మరియు స్టోర్ షెడ్స్‌కు అభివృద్ధి. సుమారు విలువ (రూ) : 1,76,26,918/-. బిడ్ సెక్యూరిటీ (రూ): 2,38,100/-.

క్ర.సం.: 03. టెండర్ ID: 2773 Sr. DEN/DEN : వెస్ట్ పని యొక్క వివరణ: ADEN/NDL సెక్షన్‌లో వంతెనలకు మరమ్మతులు అనగా అప్రోచ్‌ల వద్ద రిటైనింగ్ గోడలు, తనిఖీ మెట్లు, ఫ్లోరింగ్, డ్రాప్ మరియు కర్టెన్ గోడలు, Br.No. ఫ్లెక్స్, ఫౌండేషన్ వివరాల ఫ్లెక్స్, వెంట్‌వే క్లియరెన్స్‌లు. సుమారు విలువ (రూ) : 1,97,44,104/-. బిడ్ సెక్యూరిటీ (రూ): 2,48,700/-.

క్ర.సం.: 04. టెండర్ ID: 2774 Sr. DEN/DEN : నార్త్ పని యొక్క వివరణ: గుంటూరు డివిజన్‌లో RUBల వద్ద సాక్రిఫిషియల్ హైట్ గాజ్‌ల యొక్క ఏర్పాటు. సుమారు విలువ (రూ) : 1,58,77,914/-. బిడ్ సెక్యూరిటీ (రూ): 2,29,400/-.

1. E-బిడ్స్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ 13.06.2025 యొక్క 15:30గం. వరకు, సవివర సమాచారానికి వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి.
2. ఏ తదుపరి కమ్యూనికేషన్/ సవరణ ఏదైనా ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియచేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు.
A0709

## ప్రజల జీవితాల్ని మెరుగుపరచాలనే మీ తపన స్ఫూర్తిదాయకం..
### సిఎం చంద్రబాబును ప్రశంసించిన బిల్‌గేట్స్


బిల్ గేట్స్, చంద్రబాబు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలతో పాలనను బలోపేతం చేయడం, మరింత సులభతరంగా సేవల్ని అందించి ప్రజా జీవితాల్ని మెరుగుపరచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు తపన, కృషి స్ఫూర్తిదాయకమని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్-మెలిందా గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ కొనియాడారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటికీలక రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి గేట్స్ ఫౌండేషన్ - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌కే కాక భారత్‌తో పాటు అల్ప, మధ్యాదాయ దేశాలకూ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. కీలక రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తక్కువ ఖర్చుతో పరిష్కార మార్గాలు కనుగొనడం ప్రజలకు సులభతరంగా ఆయా సేవల్ని అందించే అంశాలపై ఈ ఏడాది మార్చిలో ఢిల్లీ వేదికగా చంద్రబాబు బిల్‌గేట్స్ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురి సమక్షంలో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని చంద్రబాబును అభినందిస్తూ ఇటీవల గేట్స్ లేఖ రాశారు. నేను భవిష్యత్తులో ఏపీలో పర్యటించే నాటికి ఈ ఒప్పందంలోని లక్ష్యాన్ని సాధించడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాకారం కానున్నాయి. మెడ్‌టెక్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి మీరు చూపుతున్న శ్రద్ధతో పేదలకు అత్యంత నాణ్యత కలిగిన పరికరాలు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయి అని లేఖలో బిల్ గేట్స్ పేర్కొన్నారు.

హెల్త్ రికార్డుల డిజిట లైజేషన్ ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్ ద్వారా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలనే మీ ప్రణాళికలు ఆసక్తికరంగా అనిపించాయి. గర్భిణులు, చిన్నపిల్లల ఆరోగ్య రక్షణకు మల్టి పుల్ మైక్రోన్యూట్రియంట్ సప్లిమెంట్లు తదితరాలు ఎలా ఉపయోగపడతాయో చర్చించినందుకు ఆనందంగా ఉంది.

## మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడకూడదు
### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్


కీరవాణిని సత్కరిస్తున్న పవన్ కల్యాణ్

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని డి.సీఎం,పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే. అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు సంగీత దర్శకుడు కీరవాణి అంటూ ప్రశంసించారు. పవన్ కళ్యాణ్‌మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే.., అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు సంగీత దర్శకుడుకీరవాణి. "హరిహర వీరమల్లు" చిత్రంలో ఈ గీతం వినిపిస్తుంది. ఈ చిత్రానికి సంగీతాన్ని అందించిన కీరవాణిని పవన్ కల్యాణ్ స్వయంగా అభినందించి,సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ ఉద్వేగంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారిపోకూడదని పాటలో చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతున్నామన్నారు. హరిహర వీరమల్లు చిత్రానికి కీరవాణి అందించిన నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో స్వయంగా చూశాను. వీరమల్లుకి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు. మొదటిసారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కద్యా అనడం కీరవాణి లో అంకిత భావాన్ని తెలియచేస్తోంది. ఈ రోజు ఉదయం ఆస్కార్ గ్రహీత కీరవాణి గారిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి గారి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన వేటూరి సుందర రామమూర్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమయం తెలియలేదు. కీరవాణి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొంటున్నప్పుడు నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ గారు ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి గారు. తెలుగు కథలను ప్రేమించే కీరవాణి గారు తనకు అమితంగా నచ్చిన 32 కథలను ఒక సంకలనంలా చేసుకొన్నారు. వాటిని నాకు బహూకరించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందులో కీరవాణి రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి. ఆయన సరిగమలతో బాణీలు కూర్చే కూర్పరి మాత్రమే కాదు... చక్కటి తెలుగు పదాలతో గీతాలు అల్లగల నేర్పరి కూడా. తన పదాలతో గీత రచయితలకు మార్గం వేస్తారు.

## గ్రామాల్లో అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**తొట్టంబేడు,మే 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చెందిందని గ్రామాల అభివృద్ధికి ప్రతి పారిశ్రామిక వెత్త సహాకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ గిరిజన కాలనీలో గ్రీన్‌ప్యానెల్ సిఎస్ఆర్ ఫండ్స్‌లో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసారు. దీనిని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభకు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏర్పాట్లను కన్నలి ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షించారు. సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి,ఏర్పేడు,తొట్టంబేడు మండలాల్లో భారీ పరిశ్రమలు ఏర్పడ్డాయన్నారు. తొట్టంబేడు మండలం చెన్నై-విశాఖ కారిడార్‌లో ఉండటంతో పరిశ్రమలు వెలుస్తున్నాయన్నారు. పరిశ్రామిక వెత్తలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సహాకరించాలన్నారు. అలాగే ఆయా పరిశ్రమల పరిసరాల్లో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమలు వస్తునాయంటే గ్రామాల్లోని ప్రజలు తమ పిల్లలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తా యనే ఆశతో ఉంటా రన్నారు. కాబట్టి పారిశ్రామిక వెత్తలు సాధ్యమైనంత వరకు నిరుద్యో గులకు ఉద్యోగాలు ఇవ్వాల న్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చి దిద్దుటకు 2014-2019 అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రణాళిక రూపొందించి భారీ పరిశ్రమలను సాధించారన్నారు. ఏర్పేడు మండలంలోని విమానాశ్రయం సమీపంలోనూ,తొట్టంబేడు మండలంలోని కన్నలి,లింగమనాడుపల్లి పరిసరాల్లో భారీ పరిశ్రమలు వెలిసాయన్నారు. పరిశ్రమలకు అవసరమైన నీరు,విద్యుత్ సరఫరాతోపాటు పారిశ్రామి వెత్తలకు చేయూత ఇవ్వటంలో డిక్సన్,టిసిఎల్,గ్రీన్ ప్యానల్, విద్యాపరంగా ఏర్పేడులో కేంద్ర విద్యాసంస్థలు ఐఐటి,ఐసర్‌లను సాధించి నియోజకవర్గ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసారన్నారు. గ్రీన్ ప్యానెల్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి పారిశ్రామిక వేత్త గ్రామాల అభివృద్ధికి సహాకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. 1994లో ఇక్కడ మొట్టమొదటి భారీ పరిశ్రమను గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద 'లాంకో పరిశ్రమ'తో శ్రీకారం చుట్టారన్నారు.

## తిరువూరులో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** తిరువూరులో పట్టణంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఉద్రిక్తతతో కూడిన వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరో సారి వాయిదా పడింది. టీడీపీ నాయకులను, కార్యకర్తల మధ్య నగర పంచాయతీ ఎన్ని వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. వైకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ .ఎంఎల్సీ అరుణ్‌కుమార్‌లు తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నికను అడ్డుకునేందుకు అనుచరగణంతో విజయవాడ నుంచి తిరువూరు వచ్చారంటూ టీడీపీ కార్యకర్తలు ఆరోపిస్తూ వారిని అడ్డుకునే ప్రయత్నం చేసారు. వారిని వైకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రెండు పక్షాల నాయకులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం, తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. రేపూడి వద్ద దేవినేని అవినాష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నాజిల్ మొరాయించడంతోనే రాకెట్ ఫెయిలైందా?
### రాకెట్ విఫలమవడానికి కారణాలను అన్వేషిస్తున్న ఇస్రో

**శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి ఈ నెల 18న ప్రయోగించిన పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ విఫలమవడానికి కారణాలను అన్వేషిస్తూనే ఉన్నారు. ప్రత్యేకించి మూడవ దశలో నాజిల్ పనితీరుపై కొందరిలో అనుమానాలున్నాయి. రెండు దశలు సక్రమంగా జరిగిన తర్వాత మూడవ దశలో తలెత్తిన సాంకేతిక అవరోధం వల్ల రాకెట్ ఫెయిలైందని ఇస్రో గుర్తించింది. అయితే ఈ మూడవ దశలోని నాజిల్ పనితీరు మీద కొన్ని సందేహాలున్నాయి. రెండవ దశ నుంచి మూడవ దశకు ఘన ఇంధన మోటారు అంటుకునే సమయంలో కొంత ఆలస్యమైనా రాకెట్ వడివడిగా దూసుకెళ్లలేదు. ఘన ఇంధన కర్మాగారం (స్ప్రాబ్) శ్రీహరికోటలోనే నిర్మించి ఉన్నారు. ఇప్పటికి ఎన్నో ఘన ఇందన మోటార్లను తయారు చేసి విజయవంతంగా పిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రయోగించి ఉన్నారు. ఘన ఇంధన దశ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండటమే కాకుండా శ్రీహరికోటలోని స్ప్రాబ్‌లో పనిచేసే వారు ఎక్కువగానే ఉంటారు. అత్యంత క్లిష్టమైన ఈ దశలో ఇంధనం సమకూర్చడానికి శాస్త్రవేత్తలు అలవాటుగా మార్చుకున్నారు. షార్‌లోని ఘన ఇంధన కర్మాగారం వలన ఆ మోటార్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఇటువంటి అత్యంత కీలకమైన స్ప్రాబ్‌లో ప్రస్తుతం పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్‌లోని ఘన ఇంధన దశను కూడా ఏర్పాటు చేశారు. ఈ దశ సక్రమంగా పనిచేయకపోవడమే రాకెట్ ఫెయిలవడానికి ఒక కారణం కాగా, ఆ దశలోని నాజిల్ సరిగ్గా అంటుకోకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. అయితే ఇస్రో శాస్త్రవేత్తలు దీన్ని ఇప్పటికీ ధ్రువీకరించలేదు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక
### -తిరుమల ఆలయ భద్రతకు యాంటీడ్రోన్‌టెక్నాలజీ - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసేందుకు, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ఆధ్యాత్మిక భక్తిభావం పెంపొందించేలా రాష్ట్రంలోని పలు టిటిడి ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక తయారుచేస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు వెల్లడించారు. ఇందుకు నిపుణులైన ఆర్కిటెక్‌లనుండి సాంకేతిక,ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో చర్చించి ఆమోదించిన వివరాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి మీడియాకు వెల్లడించారు. టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, రాష్ట్రరాజధాని అమరావతిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతి జిల్లాలోని నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతిలోని ప్రసిద్ద శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయం, కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాల అభివృద్ధికోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారుచేసేందుకు ప్రతిపాదనలు ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనున్నారు. తిరుమల క్షేత్రంలో మరోప్రసిద్ధ ఆలయం బాల ఆంజనేయస్వామి, పాపవినాశనం పుణ్యతీర్థాల సందర్శనకు వస్తున్న భక్తుల సంఖ్య పెరగడంతో ఇక్కడ ఆధ్యాత్మిక,పర్యావరణ,మౌళిక సదుపాయాలు మరింత పెంచనున్నారు. ఇటీవల భారత్,పాక్ దేశాల మధ్య నెలకొన్న యుద్ద ఉద్రిక్తతల నడుమ ప్రపంచ ప్రసిద్ద హిందూ ఆలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి మరింత భద్రత పెంచాలని నిర్ణయించారు.

## అంజనాద్రిలో 22న హనుమజ్జయంతి ఉత్సవాలు
### - ఆకాశగంగలోని బాలాంజనేయునికి ప్రత్యేక అభిషేకం



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్యక్షేత్రం బాలాంజనేయస్వామికి ఈనెల 22న హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయస్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి ఐదు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. 22వతేదీ గురువారం రోజు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయం, జపాలి ఆంజనేయాస్వామి ఆలయాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వేదపండితులు ఆంజనేయసహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహించనున్నారు. రేపు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తిరుమల నుండి 7వమైలుకు ఉచిత రవాణా సౌకర్యం,తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తోంది. ఆరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తోంది.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని తెలంగాణ ఎంఎల్‌సి దయానందగుప్త, సినీనటి,మిస్‌వరల్డ్ మానసవారణాసి, ఏపి జైళ్ళశాఖ డిజి అంనీకుమార్ దంపతులు మంగళావారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీగోశాలకు 10 జంబో ఎయిర్‌కూలర్లు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల సంరక్షణకు అవసరమైన జంబో ఎయిర్ కూలర్లను అందించారు. మంగళవారం ఉదయం టిటిడి బోర్డుసభ్యుడు రంగశ్రీ ,జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్,హేమకుమార్, మనోజ్‌తో కలసి ఈ ఎయిర్‌కూలర్లను అందించారు. అక్కడే ఉన్న అగరబత్తీల తయారీ కేంద్రాన్ని గోశాలను పరిశీలించారు. గోవులకు చల్లదనం కోసం వీటిని అందించడం జరిగిందన్నారు.

## వైఖానస ఆగమ సలహా కమిటీ నియామకం

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆలయంలో నిత్యకైంకర్యాలు,సేవలు నిర్వహించేందుకు వీలుగా నూతన వైఖానస ఆగమ సలహాకమిటీని మంగళవారం టిటిడి బోర్డు నియమించింది. ఐదుగురు సభ్యులతో కూడిన కొత్త వైఖానస సలహా కమిటీలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు ఏఎస్ కృష్ణ శేషాచలందీక్షితులు, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం వైఖానసం ఆగమవిభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పరాశరం భవనారాయణాచార్యులు, చెన్నైకి చెందిన పికె వరదన్‌భట్టాచార్యార్, గోవిందరాజస్వామి ఆలయంలోని సంభావన అర్చకుడు ఏ.అనంతశయనదీక్షితులు, మాజీ అర్చకుడు ఏ.ఖద్రీనరసింహాచార్యులు నూతన ఆగమ సలహాకమిటీలో సభ్యులు.

## పిడుగుపాటుకు ఆవులు మృతి



**శ్రీరంగరాజపురం, మే 20 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లి పంచాయతీ 49 కొత్తపల్లిమిట్ట గ్రామ పరిసరాల్లో మంగళవారం పిడుగు పడటంతో రెండు ఆవులు మృతి చెందాయి. కృష్ణమూర్తి అనే రైతుకు చెందిన ఆవులపై పిడుగు పడటంతో రెండు ఆవులు ఒకేసారి మృతి చెందాయి. శ్రీరంగరాజ పురం మండలంలో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. పొలంకు సమీపంలోని చింతచెట్టుకు ఆవును కట్టి రైతు కృష్ణమూర్తి ప్రక్కనే వున్న షెడ్డులోకి వెళ్ళాడు. కొంత సేపటికి పెద్ద శబ్దంతో ఆ స్థలంలో పిడుగు పడటంతో రెండు ఆవులు ఒకేసారి మృత్యువాత పడ్డాయి. కృష్ణమూర్తి సైతం అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయాడు. కొద్దిసేపు అనంతరం పరిసరాల్లో వున్న ప్రజల అరుపులతో మెలకువలోకి వచ్చిన కృష్ణమూర్తి తన పాడి ఆవులు మృతి చెందడం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఆవులతో పాలు పోసి జీవనాధారం చేస్తున్న తమకు అన్యాయం జరిగిందని రైతు భార్య తులసీ ఆవేదన వ్యక్తం చేసింది. కృష్ణమూర్తిని చికిత్స నిమిత్తం ఆరిమాకులపల్లి పిహెచ్‌సికి తీసుకెళ్ళి చికిత్స అందించారు.

వార్త

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

-రస్కిన్

# అ 'మర్యాద'కు అంతేది?


ఏలినవారు ఎలా ఉన్నా అధికార దర్పం అనుభవిస్తూ ప్రభుత్వ మర్యాదలు పాటించాల్సిన వారు ప్రోటోకాల్స్ పాటించడానికి కూడా ఇష్టపడుట లేదు. సాధారణ జనజీవనంలో పెద్దల్ని గౌరవించని వారిని పెద్దంతర చిన్నంతరం తెలియకుండా పిల్లచేష్టలు చేస్తున్నారని తట్టిపడేస్తాం. మరి కానీ సాక్షాత్తూ ఈ దేశ అత్యున్నత సర్వోన్నత న్యాయస్థానాధిపతి ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్‌కి ప్రోటోకాల్ పాటించడానికి మహారాష్ట్ర డిజిపి కానీ, సిఎస్‌గానీ ముంబై పోలీసు కమిషనర్ కానీ హాజరుకాలేదు. దాంతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారిగా శ్రీ బి.ఆర్ గవాయ్ సొంత రాష్ట్రం మహారాష్ట్రకు వెళ్లారు. మహారాష్ట్ర, గోవా బార్ కౌన్సిల్ నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఆ సందర్భంగా జరిగిన సభలో ఈ ప్రస్తావన తెచ్చారు. న్యాయమూర్తులకు ప్రోటోకాల్ విషయంలో 'అమర్యాద' కలిగితే సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న ఆర్టికల్ 142 కింద చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఈ అధికరణం కింద ఏ వ్యక్తినైనా తమ ముందు హాజరు కమ్మని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వచ్చు. ప్రజాస్వామ్యంలో మూడు ప్రధాన స్తంభాలుగా వ్యవహరించే న్యాయవ్యవస్థ, శాసనసభా, కార్యనిర్వాహక వ్యవస్థలు సమాన గౌరవాలు పొందుతున్నప్పుడు అందులో భాగస్వాములైన వారు ఒకరినొకరు పరస్పరంగౌరవించుకోవాలని అన్నారు. ప్రతి రాజ్యాంగ వ్యవస్థ, సమానమైన మరొక సంస్థకు ఇచ్చే గౌరవానికి సంబంధించిన విషయమే 'ప్రోటోకాల్' అని ఆయన వివరించారు. వారెవరైనా అలాంటి ప్రోటోకాల్ విషయంలో భిన్నమైన అభిప్రాయం ఉంటే సముచితం కాదని భావిస్తే పునరాలోచించుకోవాలని జస్టిస్ గవాయ్ కోరారు. చీఫ్ జస్టిస్‌ఆగ్రహం చవిచూశాక దాని తీవ్రత మరోదశకు చేరకుండా సిజెను ఆ ముగ్గురు ఉన్నతాధికారులు కలిసి వెళ్లారు. సాధారణంగా పాలకుల కనుసన్నల్లో నడుస్తూ తమకు వారి నుండి కావల్సినంత రాజ్యాంగ భద్రత ఉన్నదని భావించినపుడో, తమపై అధికారులను రక్షణ కల్పించే 'బాస్'లున్నారని భావించినప్పుడో పై అధికారులను వారి ఆధిపత్యాన్ని పక్కన బెట్టడం సహజంగా జరుగుతుంది.కొన్ని ప్రాంతాల్లో ఇలాంటివి గతంలో చూశాం. అధికారులు పాలకుల ఆధిపత్యాన్ని అంగీకరించలేనప్పుడు అలాంటివి జరుగుతుంటాయి. ఇవన్నీ ఆయా ప్రాంతాల్లో నడుస్తున్న రాజకీయాలు. రాజకీయ పార్టీల అనుబంధాల నేపథ్యంలో బేధాభిప్రాయాలు బయటపడ్తుంటాయి.రాజకీయవేత్తల ఆధిపత్యాన్ని సహించనప్పుడు కొందరు అధికారులువారికి తలొగ్గేందుకు ఇష్టపడరు. వ్యక్తిగతంగా ఎవరు ఎవరితోనైనా విభేదించవచ్చు. కాని రాజ్యాంగ సంస్థలకు చెందిన వారి మధ్య ఎలాంటి మర్యాదల లోపం జరుగకూడదు. అలా జరిగినప్పుడు ఆయా వ్యవస్థల మధ్య జరిగే సంఘర్షణలు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తాయి. రాజ్యాంగ వ్యవస్థలో ముఖ్యమైన మూడు వ్యవస్థలూ సమాన గౌరవాలు ఇచ్చిపుచ్చుకోవాలి. ఇలాంటివి తాను పెద్దగా పట్టించుకోనని అయినా చెప్పవలసిన చోట, చెప్పదగిన విషయాలు చెప్పాల్సివస్తుందని ప్రస్తావించారు. మహారాష్ట్రకు చెందిన తాను దేశంలోని న్యాయవ్యవస్థలో అత్యున్నత హోదా పొంది తొలిసారి స్వరాష్ట్రానికి వచ్చినప్పుడు సాటి రాజ్యాంగ సంస్థల అధికార్లు ప్రోటోకాల్ పాటించని విషయంలో పునరాలోచన చేసుకోవాలని కోరారంటే వారిని ప్రధాన న్యాయమూర్తి ఎంత సున్నితంగా మందలించారో అర్థమవుతుంది. ఇలా ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విషయంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. శాసనసభ్యులు, మండల ప్రజాపరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల విషయంలో విపక్ష శాసన సభ్యుల విషయంలో కూడా ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతుండడం తరువాత అవి సర్దుకుపోవడం మామూలే. అయితే గత కొంతకాలం తెలుగు రాష్ట్రాలలో రాజ్యాంగ వ్యవస్థ లోనే అంతర్గతంగా కొన్ని విభిన్న హోదాలున్న వారి మధ్య ఇలాంటి వివాదాలు చెలరేగి చాలాకాలం ముఖాముఖాలు చూసుకోలేని పరిస్థితి ఏర్పడింది. సాటి వ్యవస్థ అధినేతలు వారిని సమాన గౌరవంతో చూడలేకపోవడం అహంభావ ఛాయలు కూడా ఇలాంటి చేదు అనుభవాలకు దారితీస్తాయి. తెలంగాణ గవర్నర్ తమిళిసై వచ్చాక తెలంగాణ ప్రభుత్వం ఆమె పట్ల ఎంతో విభిన్న వైఖరితో ప్రవర్తించింది. పలుసార్లు ఆమె అవమానానికి గురయ్యారు. కాగా ఎంతో సంయమనంతో వ్యవహరించేవారు. చివరికి తెలంగాణ గవర్నర్ తమిళిసై సుందరరాజన్ పట్ల అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి సరైన గౌరవం చూపలేదనే చేదు అనుభవాల గురించి అందరికీ తెలిసిందే. 2024 జనవరిలో మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా కాంగ్రెస్ నేతలను వేదిక మీద కూర్చోనివ్వకపోవడం వివాదాస్పదమైంది. రాజ్యాంగ సంస్థల మధ్య ఇటువంటి పరువు ప్రతిష్టల సమస్య ఏర్పడడం మంచిది కాదు.తెలుగునాట చీటికిమాటికి వచ్చే ప్రోటోకాల్ స్పర్థలన్నీ స్థానిక రాజకీయ విభేదాలకు సంబంధించినవే కనుక కాలక్రమంలో వీరు వారైనా, వారువీరైనా ఒకటైపోతారు.కాగా మొన్న ప్రధానన్యాయమూర్తి విషయంలో జరిగిన ఉల్లంఘన అసలుసిసలు సమస్య. అధికారులు ప్రోటోకాల్ విషయంలో విశాలదృక్పథంతో ఆలోచిస్తే అసలు సమస్యే ఉండదు.అందుకే రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు తాము ఇతరుల పట్ల ఎంత మర్యాదగా ప్రవర్తించాల్సి ఉంటుందో తెలుసుకోవాలి. దీనివలన ప్రజల్లో చులకనవడం తప్ప వేరే ఏ విధమైన గౌరవ ప్రతిష్టలు కలుగవని గుర్తుంచుకోవాలి.

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది. అదృష్టం ఏ వ్యక్తినీ తెలివిమంతుడ్ని చేయలేదు.



సెనెకా

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడినా, లేక పనిచేసినా, ఎప్పటికీ అతనిని విడువని నీడలాగా ఆనందం అతని వెన్నంటే ఉంటుంది.



గౌతమబుద్ధుడు

# ప్రజావాక్కు



## ఆన్‌లైన్ గేమ్స్‌పై నిషేధం విధించాలి

రాష్ట్రంలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్,బెట్టింగ్‌లపై నిషేధం ఉన్నప్పటికీ చాలా మంది విరివిగా ఆడుతున్నారు. రాష్ట్రంలో నిషేధించిన యాప్‌లను విపిఎన్ సాయంతో లొకేషన్ మారుస్తూ వినియోగిస్తున్నారు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువత డబ్బును కోల్పోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలి.

- ఎం.ముత్యం రెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

## అందాల పోటీలు రాష్ట్రఖ్యాతిని పెంచాయి

పన్నెండురాసులలో నూటఎనిమిది పాదాలున్నట్లుగా అందాల పోటీకి నూట ఎనిమిది దేశాల అందగత్తెలలో అందగత్తెగా ఎన్నిక చేయడానికి వారందరని మన తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్‌కుఆహ్వానించి, గౌరవించడం రాష్ట్ర ఖ్యాతి మిక్కిలి ఇనుమడించింది.వారికి సకల సదుపాయాలను కలిగించి, ముఖ్యమైన చారిత్రాత్మక ప్రదేశాలకు, మన రామోజి ఫిల్మ్ సిటికి తీసుకెళ్ళడం వంటివి చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానితులు ఎన్నటికి మరచిపోలేరు. వీరి కట్టూ బొట్టు మన హిందూ సంప్రదాయాన్ని ప్రతిఫలించింది.వీరిలో ఎవరో ఒకరు ప్రపంచ సుందరిగా ఎన్నికవుతారు. కానివారు కూడా చాలామందికి బాగా నచ్చుతారు. అందానికి సరియైన నిర్వచనం లేదు. నాకు ఏది అందంగా కనిపిస్తోందో అదే నాకు ఎప్పటికీ ఆనందమనిపిస్తుందని ఆంగ్ల రోమాంటిక్ కవి జాన్‌కీట్స్ అన్నాడు. మన తెలుగు కవులు ఇంకా అద్భుతంగా స్త్రీ సౌందర్యాన్ని ఊహకు అందనంతగా అనేక శోభలతో వర్ణించారు.

-డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## సౌకర్యాలు కల్పించాలి

పొట్టకూటికోసం వలసకార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. రెక్కాడితేకానీ డొక్కాడని ఈ భవన కార్మికులకు ఉపాధికరువయిందంటే అతిశయోక్తికాదు. ఏపూటకాపూట శ్రమించి, ఉదరం నింపుకునే వీళ్లకు సౌకర్యాలు చాలా దూరం. అంతేకాకుండా చేసే పనుల్లో దుమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యపాలవుతుంటారు. ఎక్కువ పనిదినాలు, సొంతిళ్లతోపాటు రేషన్ హెల్త్, లేబర్ కార్డులు, షూ, చేతిగ్లౌస్‌లు, మాస్కులు అందించి ఆదుకొని వీరి జీవితాల్లో వెలుగు నింపాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## అగ్నిప్రమాదాలను నివారించలేరా?

వేసవి పొడి గాలులు, పెరిగిన ఉష్ణోగ్రతలు, గరిష్ఠ విద్యుత్ లోడ్లుకలిస్తే అగ్నిప్రమాదాలుసంభవించే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. ముఖ్యంగా వాణిజ్య ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల ప్రమాదం శారీరకంగానే కాక ఆర్థికంగా కూడా వినాశకరంగా మారుతోంది. ఒక్క చిన్న స్పార్క్‌తో వేల కోట్లు విలువైన ఆస్తి కలిపి, ఎన్నో ప్రాణాలు మంటల్లో పోయే అవకాశముంది. ప్రభుత్వం తక్షణం మూడు దిశల్లో చర్యలు చేపట్టాలి. మొదట, అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయాలి.ప్రతి మండలానికి ఒక మొబైల్ ఫైర్ స్టేషన్, వేగవంతమైన రగడ నీటి ట్యాంకర్లు, ఆధునిక ఫోమ్ సిస్టమ్‌లు అందుబాటులో ఉంచాలి. రెండవది, నిరంతర తనిఖీలు, శీతల పానీయ చేటిగల్లు, గాజు ప్యానెల్లు, ఎయిర్‌కండిషనర్ లైను లాంటి అధిక లోడ్ ప్రాంతాల్లో ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్లు నెలసారి నిర్వహించి, తప్పులైతే వెంటనే సరిపెట్టాలి. మూడవది, ప్రజలకు అవగాహన ప్రతి రెవెన్యూ గ్రామంలో వేసవి ప్రారంభానికి ముందే 'ఫైర్ సేఫ్టీ వారాలు' జరిపి, గృహాల్లో ప్రత్యేక భద్రతాచర్యలు, గ్యాస్ సిలిండర్ నిర్వహణ, పొదుపు చర్యలు నిర్వహించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## క్లీన్ సిటీగా నగరం

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే భావనతో ఇటీవల తెలంగాణాప్రభుత్వం గోడల మీద రాతలను వాల్‌పోస్టర్స్‌ను నిషేధించింది. దీన్ని ఉల్లంఘిస్తే ఫైన్ వేస్తామని తెలిపింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అలాగే బ్యానర్ ఫ్లెక్సీలపై కూడా చర్యలు తీసుకోవాలి. గతప్రభుత్వం బ్యానర్ ఫ్లెక్సీలపై నిషేధం విధించింది. కానీ నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి.రోడ్లపై చెత్తను వేయకూడదు.

-ఎస్. శేషగిరి, సికింద్రాబాద్

## అవినీతిని అరికట్టాలి

ఇటీవల ఉభయరాష్ట్రాల్లో కొన్ని లక్షల ప్రజలకు ఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యంత ఉన్నత అధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులా అవినీతి, అధికార దుర్వినియోగం చేస్తూ బయట పడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు. ఆ హోదాకి విలువ, ప్రజలకు రక్షణ అప్పుడే సాధ్యం. ఏ ప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. వాటిని సరిదిద్దేందుకు ఏదైనా సహేతుక చర్య తీసుకోవచ్చు.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అవగాహనే అగ్నిప్రమాదాల సమస్యకు పరిష్కారం

**ప్రభుత్వం తక్షణమే కఠినమైన భవన నిర్మాణ నిబంధనలను ప్రవేశపెట్టి, వాటిని నిక్కచ్చిగా అమలు చేయాలి. నగరంలోని అధిక జనాభా కలిగిన ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి.సురక్షితమైన, ధృవీకరించబడిన విద్యుత్ పరికరాల వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పనులు అర్హత కలిగిన, శిక్షణ పొందిన నిపుణులచే మాత్రమే నిర్వహించబడేలా చూడాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా, అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు, సిబ్బందిని సమకూర్చాలి. ప్రజల్లో అగ్నిమాపక భద్రతపై ఒక బలమైన అవగాహన సంస్కృతిని పెంపొం దించడం అత్యంత కీలకం. దీని కోసం విస్తృతమైన విద్యా ప్రచారాలు, అవగాహన సదస్సు లు నిర్వహించాలి.**

**డి. జయరాం**

హైదరాబాద్ నగరంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం ఒక హెచ్చరిక. ఇది కేవలం ఒక దుర్ఘటనగా కొట్టిపారేయడానికి వీల్లేని ఒక భయానక వాస్తవం. పట్టణీకరణ శరవేగంగా జరుగుతున్న మన దేశంలో, ఇలాంటి విషాదాలు మళ్లీ మళ్లీ తలెత్తుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ, ఇలాంటి ప్రమాదాలకు దారితీసే అంతర్లీన కారణాలను, వ్యవస్థాగత లోపాలను, మానవ తప్పిదాలను లోతుగా పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది. దట్టమైన జనాభాతో నిండిన మన నగరాలలో విద్యుత్ మౌలిక సదుపాయాల పరిస్థితి ఎప్పుడూ ఒక ప్రధాన సమస్యగా నిలుస్తోంది. పాతబడిపోయిన వైర్లు, ప్రమాదకర స్థాయికి చేరిన విద్యుత్ లోడ్, నాసిరకం విద్యుత్ పరికరాల వినియోగం నిత్యం పెను ప్రమాదానికి కారణమవుతున్నాయి. నగరాలు విస్తరిస్తున్న తీరుకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థలను ఆధునీకరించడంలో మనం తీవ్రంగా వెనుకబడిపోతున్నాం. దీనిఫలితంగా ఎప్పుడు ఏ విపత్తుజరుగుతుందో అనే భయం ప్రతి నగరవాసి గుండెల్లోనూ దాగి ఉంది. ఇక అనధికారికంగా వెలసిన మురికివాడలు, అనుమతి లేని కట్టడాలలో విద్యుత్ కనెక్షన్ల పరిస్థితి మరింత దయనీయంగా, ప్రమాదకరంగా ఉంటుంది. అక్కడ నివసించే వారి జీవితాలు నిత్యం అగ్నిగుండంపైనే ఉన్నట్లుగా అనిపిస్తుంది. విద్యుత్ వైఫల్యాలే కాకుండా, అగ్నిమాపక భద్రతా నిబంధనల పట్ల మనం చూపుతున్న నిర్లక్ష్యం, వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో ఉన్న అలసత్వం కూడా ఇలాంటి విషాదాలకు ముఖ్య కారణాలలో ఒకటి. వాణిజ్య సముదాయాలైనా, బహుళ అంతస్తుల నివాస భవనాలైనా, విద్యా సంస్థలైనా, ఆసుపత్రులైనా చాలా వరకు సరైన అగ్నిమాపక భద్రతా వ్యవస్థలు లేకుండానే కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఉన్నా అవి చాలా కాలంగా పనిచేయని స్థితిలో మూలకు పడివుంటాయి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు సరుకులతో నిండిపోయి ఉండటం, వాటిని తాళం వేసి ఉంచడం వంటి బాధ్యతారహితమైన చర్యలు మనకు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి. అగ్నిమాపక పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, వాటి నిర్వహణపై శ్రద్ధ చూపడం అనేది చాలా చోట్ల మర్చిపోయిన విషయం. కేవలం స్వల్ప మొత్తంలో డబ్బు ఆదా చేయాలనే దురాలోచనతో భద్రతా ప్రమాణాలను గాలికొదిలేస్తున్నారు. ఇది ఎంతటి ఘోరమైన పరిణామాలకు దారితీస్తుందో మనం ఊహించలేం. మానవ ప్రవర్తన కూడా ఈ విషయంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. వంట చేసేటప్పుడు ఏమరుపాటుగా ఉండటం, మండే గుణం కలిగిన వ్యర్థ పదార్థాలను అజాగ్రత్తగా పారవేయడం, ప్రాథమిక అగ్నిమాపక భద్రతా నియమాల గురించి కనీస అవగాహన కూడా లేకపోవడం వంటివి భయంకరమైన ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇరుకుగా ఉండే ప్రాంతాలలో ఒక చిన్న నిప్పురవ్వ కూడా క్షణాల్లో పెద్ద అగ్ని జ్వాలగా మారి ఎన్నో ప్రాణాలను బలిగొనగలదు. అగ్నిమాపక భద్రతపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించకపోవడం, పాఠశాలల్లో, కార్యాలయాల్లో తగినంత శిక్షణ లేకపోవడం కూడా ఈ దుర్భర పరిస్థితికి ప్రధాన కారణమవుతోంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతగా ప్రవర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ప్రాణాల కంటే ముఖ్యమైనది ఏదీ కాదని గుర్తెరగాలి. ఈ విషమ పరిస్థితిని చక్కదిద్దాలంటే మనం ఒక సమగ్రమైన, బహుముఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. ప్రభుత్వం తక్షణమే కఠినమైన భవన నిర్మాణ నిబంధనలను ప్రవేశపెట్టి, వాటిని నిక్కచ్చిగా అమలు చేయాలి. నగరంలోని అధిక జనాభా కలిగిన ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి.సురక్షితమైన, ధృవీకరించబడిన విద్యుత్ పరికరాల వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పనులు అర్హత కలిగిన, శిక్షణ పొందిన నిపుణులచే మాత్రమే నిర్వహించబడేలా చూడాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా, అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు, సిబ్బందిని సమకూర్చాలి. ప్రజల్లో అగ్నిమాపక భద్రతపై ఒక బలమైన అవగాహన సంస్కృతిని పెంపొందించడం అత్యంత కీలకం. దీని కోసం విస్తృతమైన విద్యా ప్రచారాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలి. నివారణ చర్యలు తీసుకోవడం ప్రాముఖ్యతను, బాధ్యతాయుతంగా ప్రవర్తించవలసిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా తెలియజేయాలి. భవన యజమానులు, నివాసితులు కూడా తమ వంతు బాధ్యతగా ప్రతి అంతస్తులో నాణ్యమైన పొగ గుర్తింపు యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, అందుబాటులో అగ్ని చల్లార్చే పరికరాలు ఉంచుకోవడం, స్పష్టమైనతరలింపు ప్రణాళికలు రూపొందించుకోవడం వంటి చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి. అంతేకాకుండా, క్రమం తప్పకుండా అగ్నిమాపక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం కూడా చాలా అవసరం. ఈ విషయంలో ఏమాత్రం అలసత్వం వహించినా దాని మూల్యం ప్రాణాలతో చెల్లించుకోవలసి వస్తుంది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మండే పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయడం వంటి సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో జరిగిన ఈ విషాదకరమైన సంఘటన మనందరికీ ఒక కనువిప్పు లాంటిది. అధికారులు, పాలకులు, భవన యజమానులు, సామాన్య పౌరులు ఇలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి, అగ్ని భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి. ఈ దిశగా మనం తీసుకునే ప్రతి చిన్న చర్య కూడా భవిష్యత్తులో ఎన్నో అమూల్యమైన ప్రాణాలను కాపాడుతుంది. సమిష్టిగా కృషి చేస్తేనే సురక్షితమైన, మరింత నిరోధక శక్తి కలిగిన నగరాలను మనం నిర్మించగలం. ఇది కేవలం మన బాధ్యత మాత్రమే కాదు, మన భవిష్యత్తు తరాలకు మనం అందించే అత్యంత విలువైన భద్రతా వారసత్వం కూడా. ఈ విషయంలో ఇంకెంత మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న నగర భద్రతపై మనమందరం కలిసి పోరాడకపోతే, భవిష్యత్తులో మరిన్ని విషాదాలను చూడక తప్పదు. ఇకనైనా మేల్కొని, తగిన జాగ్రత్తలు తీసుకుందాం. మన ప్రాణాలను, మన ఆస్తులను కాపాడుకుందాం. సురక్షితమైన నగర జీవనానికి బాటలు వేద్దాం. ●



# ఉగ్రవాదం మూలాలు పెకలించాలి

**సంపతి రమేష్**

రాజకీయ, మతపరమైన లేదా సైద్ధాంతిక లక్ష్యాల కోసం జనాభాను లేదా ప్రభుత్వాన్ని బెదిరించడానికి హింసను సృష్టించడం ఉగ్రవాదంగా పేర్కొంటారు. ఉగ్రవాదం దేశ భద్రతకు సవాల్ విసురుతోంది. ప్రజల ఆర్థిక, సామాజిక జీవనాన్ని దెబ్బతీస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా నష్టం. దేశాభివృద్ధికి విఘాతంగా మారుతుంది. మే 21, 1991లో తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్‌లో జాతీయ ఎన్నికలకు పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలో ప్రసంగిస్తున్నప్పుడు ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైయ్యారు. ఆ తర్వాత భారత ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు జరగకూడదనే ఉద్దేశ్యంతో ఈ రోజును జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించింది. ఇది భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజు అని చెప్పవచ్చు. మానవత్వం, కోసం పాటుపడేలా ప్రజలలో ఐక్యతను పెంపొందించడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ శాంతి కోసం అహింస సందేశాన్ని ప్రజలకు అవగతమయ్యేలా చేయడం, యువత పెడదోవ పట్టకుండా చేయడం వంటివి ఈ దినోత్సవం ముఖ్యోద్దేశాలు. ఈ రోజున ఉగ్రవాద వ్యతిరేకంగా పోరాడిన వేలాదిమంది సైనికులు చేసినత్యాగాలను గుర్తు చేసుకోవడమే కాక వారికి నివాళుల అర్పిస్తారు. మానవత్వం శాంతి సందేశాన్ని ప్రచారం చేయడం జరుగుతుంది. ఉగ్రవాద మూలాలను వెతకాలి. భారత దేశంలో ఉగ్రవాదం ప్రధానంగా బోర్డర్ నుంచి పొంచి ఉంది. ఇది దేశవ్యాప్తంగా కూడా విస్తరించే ప్రమాదం ఉంది. మన దేశసరిహద్దు దేశాలకు మధ్య ఉన్న రాష్ట్రాలకు నిరంతరం వలసలు రావడం వలన ఉగ్రవాద ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగాచైనా, పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రాలతో మనకు ప్రమాదం ఉంది. ఇటీవల జమ్ముకాశ్మీర్ లోని పహల్గామి ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో 28 అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాద ముప్పు తొలగిపోయిందన్న నేపథ్యంలో ఈ దాడి జరగడం మరొకసారి భారతదేశాన్ని భయోందోళనలకు గురిచేసింది. దీనికి భారతదేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతిదాడి చేసింది. ఇప్పటికే భారతదేశంపై పలుమార్లు ఉగ్రదాడి జరిగింది. చాలా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. కానీ గత కొంతకాలం నుంచి భారత్ వివిధ దేశాలతో కొనసాగిస్తున్న దౌత్య సంబంధాల నేపథ్యంలో ఉగ్రదాడి తగ్గిన సంగతి తెలిసింది. మరోవైపు భారతదేశంలో వేల సంవత్సరాల నుంచి చాప కింద నీరులా కొనసాగుతున్న సామాజిక వివక్షత వలన అంతర్గత సంఘర్షణలు పెరుగుతున్నాయి. కులం పేరుతో విభజించి అవకాశాలు అందకుండా చేయడం కూడా ఉగ్రవాదమే. ముఖ్యంగా రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు కొన్ని వర్గాల వారికే అందడం వలన సమాజంలో అంతర్గత కలహాలు పెరిగిపోతాయి. దీంతో గతంలో వామపక్ష తీవ్రవాదం తీవ్రంగా పెరిగిపోయింది. ఇప్పటికీ అక్కడక్కడ కొనసాగుతుంది. దీనికి ప్రధాన కారణాన్ని అన్వేషించి పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఉన్నాయి. కానీ ఇటీవల చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కర్రెగుట్టల వద్ద ఆపరేషన్ పేరుతో అణచివేయడం వలన వామపక్ష తీవ్రవాదం అంతం కాదు. అనేక ప్రజా సంఘాల సైతం దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. అతిపెద్ద జనాభా గల భారతదేశంలో అంతర్గత బహిర్గత ఉగ్రవాదం అత్యంత ప్రమాదకరం. దీన్ని నిలువరించాలంటే ప్రపంచ దేశాలతో స్నేహపూరిక దౌత్యసంబంధాలను పెంపొందించుకోవాలి. సరిహద్దు దేశాలతో ఉన్న బార్డర్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలి. ఉగ్రవాదం అంతం చేయడానికి ఆధునిక సాంకేతికతను వాడాలి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై నిఘాపెట్టాలి. ముఖ్యంగా మతోన్మాదాన్ని నివారించాలి. కులం పేరుతో కొనసాగుతున్న అణచివేతను తగ్గించాలి. అన్ని రంగాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించాలి.ఉగ్రవాదం అంటే తుపాకిలతో కాల్చాడం.బాంబులను పేల్చడం ఉగ్రవాదం కాదు, ప్రజలను కులాలుగా, మతాలుగా విభజించడం కూడా అతి భయంకరమైన ఉగ్రవాదమే అని గుర్తెరిగి నడుచుకోవాలి. ●



# మానవహక్కుల కార్యవర్గాన్ని నియమించాలి

**టేకి.సురేష్ కుమార్**

ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల సంఘంలో దాదాపు14 నెలల నుంచి చైర్మన్, సభ్యుల నియామకం జరగని కారణంగా..వేలాది హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులు అపరిష్కృతంగా గత ప్రభుత్వ కాలం నుంచే ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో 2024లో సదరు నియమకానికి దరఖాస్తులు ఆహ్వానించగా జూన్ 2024లో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం సదరు నియమకాలు పారదర్శకంగా, నిబద్ధతగా జరపాలని మరల నూతనంగా దరఖాస్తులని ఆహ్వానించి దాదాపు 6నెలలు కావస్తున్నా ఎంపిక, నియామక ప్రక్రియ జరగపోవడానికి కారణమేమిటో సామాన్య ప్రజలకు, విజ్ఞానవంతులకు,మానవ హక్కుల సంఘాల కార్యకర్తలకు అర్థం కావడం లేదు.! ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే సమర్థుల్ని,సేవాభావం గల వారిని మానవహక్కుల సంఘం చైర్మన్, సభ్యులుగా నియమిస్తే బాగుంటుందని ప్రజలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్.హెచ్.ఆర్.సి) మానవ హక్కుల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన ఒక చట్టబద్ధమైన సంస్థ. మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993,ద్వారా ఏర్పడ్డ కేంద్ర(ఎన్.హెచ్. ఆర్. సి), రాష్ట్ర (ఎస్.హెచ్.ఆర్.సి) మానవ హక్కుల సంఘాలకు..సివిల్ న్యాయ స్థానాలకున్న అధికారాలు ఉంటాయి. ఈ కమిషన్ మానవ హక్కుల ఉల్లంఘనలను, వినతులు,విజ్ఞప్తులు, పరిశీలిస్తుంది. పరిశోధించి సంబంధిత చర్యలు తీసుకోవడానికి బాధ్యత వహిస్తుంది. ప్రజల హక్కులను రక్షించే బాధ్యత వహిస్తుంది. ఉల్లంఘనల ఫిర్యాదులను, వినతులు, విజ్ఞప్తులు స్వీకరించి వాటిని పరిశీలిస్తుంది. ఉల్లంఘనలు కన్ఫర్మ్ అయితే కమిషన్ సంబంధిత చర్యలు తీసుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌ను,ఇద్దరు సభ్యులని(ఎస్.హెచ్.ఆర్.సి).. ముఖ్యమంత్రి చైర్మన్గా, శాసనసభ స్పీకర్,శాసనమండలి చైర్మన్, హోం మంత్రి,ప్రతిపక్ష నాయకుడు (లేదా అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచిన మరో పార్టీ నాయకుడు) సభ్య లుగా గల ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు గవర్నర్ నియమిస్తారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19 నుంచి 35వ ఆర్టికల్ వరకు ప్రాథమిక హక్కుల గురించి సవివరంగా తెలియజేయబడింది. వాటినే మానవ హక్కులుగా పేర్కొనడం జరుగుతుంది. మానవ హక్కుల సంఘ పరిధి లో..బాలల హక్కులు, వయోవృద్ధుల హక్కులు,మహిళల హక్కులు, బాల కార్మికుల హక్కులు.,హెచ్ఐవి/ఎయిడ్స్ (పరిరక్షణనిరోధ చట్టం)2017, ప్రజారోగ్య పరిరక్షణ చట్టం తదితర చట్టాల పరిధిలో అంశాలు కూడా పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చే అవకాశం కూడా ఈచట్ట పరిధిలో ఉంది. మానవ హక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులను నేరుగా స్వీకరిస్తుంది, ఫిర్యాదులు పోస్టు, కొరియర్, ఫ్యాక్స్, ఈమెయిల్ ద్వారా పంపవచ్చు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆన్లైన్ల ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర కమిషన్లో ఆన్లైన్లో సమర్పించే సదుపాయాలు అందుబాటులోకిరాలేదు. ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత కమిషన్ వాటిని పరిశోధిస్తుంది. ఉల్లంఘనలపై సిఫారసులను చేస్తుంది. అవసరమైన చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్న సందర్భంగా మన తెలుగు రాష్ట్రాలకు నీరు అందక, రైతులు,ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుని ఆలోచించి నాడు బాబ్లీ ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళగా మహారాష్ట్ర ప్రభుత్వాధికారుల నిరంకుశ చర్యల వల్ల దాదాపు మూడు రోజుల పాటు చాలా ఇబ్బందులకు గురి కాగా అప్పుడు రాజమండ్రికి చెందిన విశ్వశామలం సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి టి.సురేష్ కుమార్,అధ్యక్షులు కోటిలింగేశ్వరరావులు ఓ ఫిర్యాదును జాతీయ మానవ హక్కుల కమిషన్‌కి ఫ్యాక్స్ ద్వారా.. సమర్పించి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి హోదా పార్లమెంట్ సభ్యులు పై మహారాష్ట్ర ప్రభుత్వ అప్పటి పోలీసుల ప్రవర్తన పై చర్యలు తీసుకుని, రిలీఫ్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. దానిపై స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ మహా రాష్ట్ర డీజీపీకి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసి వెంటనే హైదరాబాదు చేరుకునే ఏర్పాట్లు చేయించింది.! అదే సందర్భంలో ఆ తదుపరి టిడిపి రాజ్యసభ సభ్యులు మైసూరారెడ్డి కూడా ఓ ఫిర్యాదును జాతీయ మానవ హక్కుల కమిషన్‌కి నేరుగా అందించారు.! జూన్ 2014లో హిమాచల్ ప్రదేశ్‌లో ఒక విషాద సంఘటన జరిగింది. హైదరాబాద్‌కు చెందిన 24 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు థలోట్ సమీపంలోని బియాస్ నదిలో కొట్టుకుపోయారు. ముందస్తు హెచ్చరిక లేకుండా లార్జీ ఆనకట్ట నుండి అకస్మాత్తుగా నీరు విడుదల కావడంతో విద్యార్థులు కొట్టుకుపోయారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా విచారణకు స్వీకరించి ప్రమాదంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు నష్ట పరిహారం వచ్చేలా చేసింది. సమైక్యాంధ్ర ఉద్యమంలో భాగంగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థులు 8 రోజులుగా నిద్ర ఆహారాలు మాని నిరాహార దీక్షలో పాల్గొన్న సందర్భంగా వారి ఆరోగ్యం బాగా క్షీణిస్తుందనే వార్తల నేపథ్యంలో రాజమండ్రికు చెందిన సామాజిక కార్యకర్త టి.సురేష్ కుమార్.. ఫ్యాక్స్ ద్వారా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ సుభాషన్ రెడ్డి గారికి ఫిర్యాదు చేయగా.. వెంటనే స్పందించిన కమిషన్ దీక్షలో ఉన్నవిద్యార్థులకి వైద్య సదుపాయాలు కల్పించి, వారిని కాపాడేలా చేసింది. ఈ మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా నియామకంలో రాజకీయ పార్టీ చరిత్ర(రాజకీయపార్టీ సభ్యులుగా) ఉన్న వారిని నియమించకూడదని, అలాగే లాభదాయక పదవుల్లో ఉన్న వారు నియమింపబడకూడదని చట్టం నిర్దేశిస్తుంది.! సమ ర్థులు, సరైన వారు, సేవాభావం గలవారు, చైర్మన్గా, సభ్యులుగా నియామకం జరిపితే., అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణలో వారికి వెన్నుదన్నుగా ఉంటారనిప్రజల ఆశాభావం.కర్నూల్లో గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో నేటికే వేలాదిగా వినతులు, ఫిర్యా దులు గత 14 నెలలుగా చైర్మన్, సభ్యులనియామకం జరగనికారణంగా అపరిష్కృతంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్‌లు సమర్థవంతంగా ప్రజారంజక పాలన అందిస్తున్న సందర్భంగా వెంటనే మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యులు నియమించి మరింత ప్రోత్సాహం అందించాలి. ●



## నేడే ఒంగోలు మినీమహానాడు

### - కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: ఎమ్మెల్యే దామచర్ల



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలు నియోజకవర్గ మినీ మహానాడు ఈ రోజు సాయంత్రం 5 గంటలకు గుంటూరు రోడ్డులోని ఎన్టీఆర్ భవన్ నందు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమంకు మండల/నగర పార్టీ అధ్యక్షులు, డివిజన్/గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్/యూనిట్/బూత్ కన్వినర్లు, కో కన్వినర్లు, పార్టీ అనుభంద సంఘాల నాయకులు, కుటుంబ సాధికార సభ్యులు,పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు తప్పక పాల్గొన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల ఒక ప్రకటనలో తెలిపారు.

## "మెగా సమ్మర్ సెలబ్రేషన్" ప్రకటించిన టికేఎం

**ఒంగోలు టౌన్, మే 20, ప్రభాతవార్త**




ఈ సీజన్ కోసం తమ "మెగా సమ్మర్ సెలబ్రేషన్" ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం , ఆకర్షణీయమైన డీల్‌ను పొందటం దీనితో సాధ్యమవుతుంది. చ'మెగా సమ్మర్ సెలబ్రేషన్" లో భాగంగా తమ "కస్టమర్‌ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు తెలంగాణలలో టయోటా యొక్క అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది. ఈ ప్రచారం గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ సర్వీస్‌యూజ్డ్ కార్ సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ వైస్ ప్రెసిడెంట్ వైస్‌లైన్ సిగామణి మాట్లాడుతూ టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో, మా లక్ష్యం అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్‌ను సౌలభ్యం, సంరక్షణ, సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటం. "మెగా సమ్మర్ సెలబ్రేషన్"తో, టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ వేడుకలో భాగంగా, మేము ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తున్నాము, తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా, మనశ్శాంతితో వేసవిలోకి డ్రైవ్ చేయవచ్చు" అని అన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప ధైర్యశాలి

### - ద్రావిడ దేశం కృష్ణారావు



**ఒంగోలు,ప్రభాతవార్త**

ఒంగోలులో ఉన్న ప్రకాశం జిల్లా కలెక్టరు కార్యాలయం ఆవరణములో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి 68వ వర్ధంతి వేడుకలను ద్రావిడ దేశం కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు ప్రసంగిస్తూ మన దేశ స్వాతంత్రం కొరకు పోరాడిన స్వాతంత్ర్య సమరవీరుల్లో టంగుటూరు ప్రకాశం పంతులు కొనియాడదగ్గ గొప్ప నాయకుడని అన్నారు. బ్రిటిష్ వారి తుపాకులకు బెదరక తన ఛాతీని చూపించిన ధైర్యశాలి అని కొనియాడారు. వారు ప్రకాశం జిల్లాలో పుట్టటం ఈ జిల్లా వారు చేసుకున్న అదృష్టమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా చిరంజీవి, పెద్దన్న, మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 102 కెప్టెన్‌ల సమస్యలు పరిష్కరించాల్సిందే

### - సిఐటియు డిమాండ్



**ఒంగోలు టౌన్, మే 20, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలంటూ తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్(102) ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వాహనాల కెప్టెన్‌లు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేవలం రూ.7870 వేతనంతో పనిచేయించుకోవడం దారుణమని, కనీస వేతనం అమలు చేయాల్సిందేనన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానం పేరుతో వెట్టి చాకిరి విధానం అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి గంగయ్య అధ్యక్షత వహించగా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ప్రదర్శన

**ఒంగోలు టౌన్, మే 20, ప్రభాతవార్త**




లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక, కర్షక, కూలీలు, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ నుండి ప్రకాశం భవనం దాకా ప్రదర్శన, అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కార్మిక, కర్షక వ్యతిరేక కేంద్రం చర్యలతో దేశం అట్టుడికి పోతోందని, లేబర్ కోడ్‌లు రద్దు, పంటలకు గిట్టుబాటు ధరలు, ఉపాధి హామీ కూలీలకు 200 పనిదినాలు, రోజుకు రూ.600 వేతనంకై వెనక్కి తగ్గేది లేదని, ప్రజా మద్దతుతో కేంద్రం మెడలు వంచి డిమాండ్‌లు సాధించుకుంటామన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరం

**ఒంగోలు టౌన్, మే 20, ప్రభాతవార్త**




జిల్లా కేంద్ర గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులను జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పరిశీలించారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకుని కొన్ని సూచనలు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులలో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగేలా, విజ్ఞాన దాయకంగా వివిధ అంశాలపై బోధన జరిగిందని, పఠనాసక్తి మేధస్సును పెంచును కావున పాఠశాలల్లో పున:ప్రారంభం అయ్యాక గ్రంధాలయాలకు వెళ్లేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. అంకిత భావంతో శిక్షణ ఇస్తున్న యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, వ్యక్తిత్వ వికాస నిపుణులను, తరగతులను పర్యవేక్షిస్తున్న గ్రంధాలయ సిబ్బందిని ఆమె అభినందించారు.

## ఇ-క్రాప్‌తో సంబంధం లేకుండా రైతులను గుర్తించాలి

### - ఎపి రైతు సంఘం డిమాండ్

**ఒంగోలు టౌన్, మే 20, ప్రభాతవార్త**

ఇ-క్రాప్ చేసిన బర్లీ పొగాకు రైతులను గుర్తించి నమోదు చేయాలని వ్యవసాయ కమీషనర్ ఆదేశాలు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జయంతి బాబు, పమిడి వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు కౌలు రైతులని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, ఇ-క్రాప్‌పై అవగాహన లేకపోవడం శాపం కాకూడదన్నారు. ఇ-క్రాప్‌తో సంబంధం లేకుండా రైతులను గుర్తించాలని, అట్లా కానిచో ప్రభుత్వం నుండి ఎటువంటి సాయం అందక రైతులు ఇబ్బందులు పడతారన్నారు.

# ప్రకాశం వార్త



తెలుగు జాతీయ దినపత్రిక

## ఘనంగా ముక్తేశ్వర గోదావరి పుష్కరాలు ప్రారంభం

**ఒంగోలు టౌన్, మే 20, ప్రభాతవార్త**



కాళేశ్వర ముక్తేశ్వర గోదావరి పుష్కరాలు ముకుందానంద స్వామీజీ పుష్కర స్నానంతో ప్రారంభమైనట్లు సాధుసంత్ పరివార్ నేత త్రిపుర భైరవేశ్వరానంద స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుండి సాధువులు, మాతాజీలు, పీఠాధిపతులు తరలివచ్చారని, పుష్కర ఏర్పాట్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరించిందని తెలిపారు. నిత్యాన్నదానంలో సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజలంతా పుష్కర స్నానం ఆచరించి సర్వేశ్వరుని కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

### ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్ష

## పదవి పశ్చిమానికి దక్కేనా..




**- ఎమ్మెల్యే కందులకు బాధ్యతలు అప్పగించి పశ్చిమానికి న్యాయం చేయాలి..**

**- జిల్లాలోని పలు నియోజకవర్గాలపై అవగాహన కలిగి ఉన్న కందులే సమర్థుడు అంటున్న కార్యకర్తలు**

**మార్కాపురం మే 26 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్ష పదవికి మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి నీ ఎంపిక చేసి పశ్చిమ ప్రకాశ ప్రాంతానికి న్యాయం చేయాలని కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారు.. ఇప్పటివరకు పశ్చిమ ప్రకాశానికి ఎలాంటి పదవి బాధ్యతలు దక్కలేదని ప్రస్తుతం ఎంపిక జరుగుతున్న తరుణంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలపై అవగాహన కలిగి ఉన్న స్థానిక శాసనసభ్యులు కందులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆశిస్తున్నారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు, పార్టీని అంట పెట్టుకుని ఉండి, నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ కార్యకర్తలకు అభిమానులకు అండగా ఉంటూ పూర్వ వైభవం కోసం అహర్నిశలు కృషి చేసిన కందుల నారాయణరెడ్డి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్ష పదవికి అర్హుడ ని కార్యకర్తలు అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. సుమారు మూడు దశాబ్దాల కాలం నుండి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ప్రజల ఆధారాభిమానాలు చురగొంటూ, పశ్చిమ ప్రకాశ ప్రాంతంతో పాటు జిల్లాలోని పలు నియోజకవర్గాలలో కందుల అంటే ఒక బ్రాండ్ గా గుర్తింపు పొంది ఉన్నారు. కందుల నారాయణరెడ్డి బంధుగణం కూడా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో అధికంగా ఉండడం కందుల నారాయణరెడ్డి రాజకీయ భవిష్యత్తుకు బలంగా మారింది. నియోజకవర్గంలోని సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన ఎమ్మెల్యే కందుల వెలుగొండ ప్రాజెక్ట్ టన్నెల్ నిర్మాణం కోసం రైతులను కూడగట్టుకుని పాదయాత్రతో ప్రజల ఆదరాభిమానాలు పొందారు. అలాగే ఎర్రగొండపాలెం దర్శి గిద్దలూరు కనిగిరి, పర్చూరు నియోజకవర్గాలలో తరచు పర్యటిస్తూ, ఆ ప్రాంత నాయకులతో కార్యకర్తలతోమంచి సంబంధాలు కలిగి ఉన్నారు. స్థానిక ఎన్నికల సమయంలో సంబంధిత ప్రాంతాలలో క్యాంపియన్ నిర్వహించి పార్టీ గెలుపు కోసం శక్తి కొద్ది పని చేశారు. పలుమార్లు ప్రమాదాలకు గురిఅయి, వైద్యశాలలో ఉండి కూడా ప్రజల కోసం ఆలోచిస్తూ వీల్ చైర్ పై పర్యటిస్తూ ప్రభుత్వ



కార్యక్రమాలను పర్యవేక్షించారు విజయవంతం చేసిన నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలలో అభిమానులలో నిరంతరం ఉత్సాహాన్ని నింపుతుంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటించిన పలు సందర్భాలలో కార్యక్రమాల విజయవంతం కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయడం, ఎలాంటి అవరోధాలు లేకుండా జయప్రదం చేయడం నారాయణరెడ్డికి వెన్నతో పెట్టిన విద్యలా మారింది. అవసరమైన చోట సామాన్య కార్యకర్తల ఒదిగిపోయి పార్టీ ఎదుగుదలకు నారాయణరెడ్డి కృషి చేస్తుండడం ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఆభరణం గానే మారింది. జిల్లాలోని పలు నియోజకవర్గాల శాసనసభ్యులతో సఖ్యతగా ఉండడం సోదర భావంతో మేలగడం జిల్లాలో కందుల నారాయణ రెడ్డి కి మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. గత రెండు దశాబ్దాలుగా ఏ పదవులు అయినా తూర్పు ప్రకాశానికి దక్కుతుండడం పశ్చిమ ప్రకాశానికి ఎలాంటి అవకాశం లేకుండా పోవడం ఈ ప్రాంత పార్టీ కార్యకర్తలు అభిమానులలో నిరుత్సాహాన్ని నింపుతుంది. ఇటువంటి తరుణంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అన్ని రకాలుగా అర్హుడైయున్న మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డికి అప్పగిస్తే వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం పార్టీకి కంచుకోటగా మారుతుంది అనేది నాయకుల కార్యకర్తల అభిప్రాయం. వలసనేతగా కాకుండా స్థానికుడిగా ఉండి జిల్లాను అంటిపెట్టుకొని ఉన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్ష పదవి బాధ్యతలు ఇవ్వడం న్యాయమైనదని ఈ విషయంలో అధిష్టానం ఆలోచించి పశ్చిమ ప్రకాశానికి న్యాయం చేసేలా, కార్యకర్తల ఆశలు ఫలించేలా, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నారు.

## ఆంధ్రకేసరి జీవితం ఆదర్శంగా ముందుకు సాగాలి







**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ టంగుటూరు ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ కుమార్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరు ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరు సంతోష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకర్లతో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశాభివృద్ధిలో టంగుటూరి ప్రకాశం పంతులు పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ధైర్యసాహసాలకు ప్రతీక టంగుటూరి ప్రకాశం పంతులు అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసి పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. రాజకీయాలలో వారు నెలకొల్పిన విలువలు మనకు ఆదర్శమన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నప్పటికి త్యాగం చేసి దేశ స్వాతంత్ర్యంలో పోరాటం చేసిన మహోన్నతి వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాగ సుజాత మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం మనకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేషు, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, ప్రకాశం భవనంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## జీతం బెత్తెడు.. బాధ్యతలు బారెడు..!

***- బోధన కంటే ఇతర వేదింపులే ఎక్కువ***

***- ప్రైవేటు పాఠశాలల్లో నలిగి పోతున్న ఉపాధ్యాయులు***

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తి అడకత్తెరలో పోకచెక్కల తయారైంది. అత్తెసరు వేతనాలు, అధిక పని భారం వారిని తీవ్రంగా కుంగతీస్తుంది. ఏటా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూళ్ల చేసే యాజమాన్యాలు ఉపాధ్యాయుల వేతనాల విషయంలో మాత్రం సీతకన్ను వేస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వేసవిలో యాజమాన్యాల ఒత్తిడి, ప్రవేశాల లక్ష్యం వారిని మరింత కలవరపెడుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సుమారు 1100ల వరకు ప్రైవేటు పాఠశాలల్లో 10 వేల మందికి ఉపాధ్యాయులు ఉన్నారు. మండల కేంద్రాల్లో ప్రారంభ వేతనం రూ.6 వేలు ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో రూ.8 వేల నుంచి రూ.10వేలు చెల్లిస్తున్నారు. ప్రతి నెల వేతనాలు చెల్లించే పాఠశాలలు తక్కువగానే ఉన్నట్లు వాపోతున్నారు. అత్యవసర సెలవు పెట్టిన జీతంలో కోత విధిస్తున్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటివి పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థల్లో 14 సంవత్సరాలుగా పని చేస్తున్న ప్రారంభ దశలో రూ.6వేలతో విధుల్లో చేరారు. ప్రతి రోజు దాదాపు 10గంటలకు పైగా పని చేయాల్సి వస్తుంది. ఫలితాలు సాధించడంలో విద్యార్థుల కంటే ఉపాధ్యాయులు ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. డిగ్రీ పూర్తి చేసిన ప్రైవేటు పాఠశాలలో నెలకు రూ.8వేలు ఇస్తున్నారు. అది ప్రతి నెల ఇవ్వరు. రెండు మూడు మాసాలకు ఒక పర్యాయం చెల్లిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఒంగోలులోని ఒక కార్పొరేట్ సంస్థలో ఎనిమిది సంవత్సరాలుగా పని చేస్తున్న వారు ఉన్నారు. రికార్డుల్లో మాత్రం ఎక్కువగా చూపించి వారికి జీతం మాత్రం తక్కువగా ఇస్తున్నారు. వారి చేత రెవెన్యూ స్టాంపులు వేయించుకుని మరి సంతకాలు తీసుకుంటున్నారు. ఎంఎస్సీ, బీఈడీ పూర్తి సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి సమయమంతా పాఠశాలలో సరిపోతుంది. జీతం సరిపోగా పార్ట్‌టైంగా రాత్రి వేళల్లో



ట్యూషన్ చెప్తున్నా స్కూల్‌లో చెప్పాలి గాని, ఇళ్ల దగ్గర మరలాచెప్పడం ఎంటని ప్రశ్నిస్తున్నారని పలువురు వాపోతున్నారు. తనిఖీల విషయంలో విద్యాశాఖ నిస్తేజంగా మారింది. నెలవారి వసూళ్లకు అలవాటు పడ్డారే తప్ప ప్రైవేటు పాఠశాలల పాపాలు పట్టించుకోవడం లేదని, కార్మిక శాఖ అధికారులు సైతం చర్యలు ఉపక్రమించడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

## రేషన్ బండ్లు ఇక ఇంటి వద్దకు రావు..ఒకేనా..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

వైసీపీ హయాంలో ఇంటింటికి రేషన్ అని ఒక విధానం తీసుకువచ్చింది. దాని ప్రకారం చూస్తే ప్రతి మూడు రేషన్ షాపులకు ఒక వాహనం ఉండేది. ఆ వాహనం ఆ రేషన్ కార్డు దారుల ఇళ్ల వద్దకు వెళ్లేది. ఇలా మూడు నాలుగు రోజుల పాటు ఒక రేషన్ ఇళ్ల పరిధిలో తిరిగి 15 రోజుల్లోపు వాళ్లకిచ్చిన రేషన్ షాపు పరిధిలో పూర్తి చేసుకునే వారు. దాంతో ఐదు వీధిలో కాకపోయిన పక్క వీధిలో అయిన రేషన్ తీసుకునే వీలు ఉండేది. పైగా తమకు నచ్చిన టైంలో తీసుకునే వారు. రద్దీగా ఉంటే మరోసారి వెళ్లేవారు. ఒక విధంగా ఈ విధానం గత నాలుగేళ్లుగా అమల్లో ఉంది. దీని కోసం అప్పటి ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేసి పౌరసరఫరాల కోసం వాహనాలు కొనుగోలు చేసింది. అయితే వీటి ద్వారా ప్రజలకు ఇంటింటికి రేషన్ సరుకు



అందుతుంది. అయితే ఈ వాహనాలకు ఖర్చు పెట్టడం ఆర్థిక భారంగా ప్రభుత్వానికి ఉందని కూటమి ప్రభుత్వం అంటుంది. దాని కోసం బడ్జెట్ భాగా ఖర్చవుతుందని పౌరసరఫరాల శాఖ ఆలోచనగా ఉంది. దాంతో కొంత కాలంగా ఈ విషయం మీద పౌరసరఫరా శాఖ మంత్రి ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. తమ వాహనాలను ఆపేస్తే ఉపాధి పోతుందని ఒక వైపు వాహనదారులు అంటున్నారు. అయితే ప్రభుత్వానికి ఖర్చుతో పాటు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని మొత్తానికి ఇంటింటికి రేషన్ వాహనాలను నిలుపుదల చేస్తూ ఒక ఖచ్చితమైన నిర్ణయానికి తీసుకుంది. 2027 దాక ఉంచాలని ఎండీయూ ఆపరేటర్లు మంత్రికి విన్నవించగా అందుకు విముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే జూన్ 1 నుంచి వాహనాలను నిలుపుదల చేస్తున్నట్లు సమాచారం. గతంలో తెలుగుదేశం హయాంలో మాదిరిగా రేషన్ దుకాణాల వద్దకే లబ్దిదారులు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడే వారికి రేషన్ ఇస్తారు. అయితే మరి క్యూలు ఉంటాయని దుకాణాలు ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడూ మూస్తారో తమకు సమాచారం ఉండదని ప్రజలు గతంలో ఫిర్యాదులు చేసేవారు. మరి ప్రస్తుతం అలాంటివి జరగకుండా ప్రభుత్వం చూసుకోవాల్సి ఉంది. అంతే కాదు నెలలో 15 రోజులు పాటు ఉదయం నుంచి రాత్రి వరకు దుకాణాలను రేషన్ డీలర్లు తెరిచి ఉంచేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని కూడా కోరుతున్నారు. ఇవ్వన్నీ సరేగాని ఇంటింటికి రేషన్ వాహనాల ద్వారా వచ్చి తాము అందించామని వైసీపీ చెప్పుకోవడానికి ఒక అస్త్రం కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు అవుతుందా అనే చర్చ కూడా సాగుతుంది. మరో వైపు చూస్తే ప్రజలు దీనిని ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారో అన్నది కూడా వేచి చూడాల్సిందే.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి - సి.ఐ.టి.యు

**అద్దంకి , మే 20, ప్రభాతవార్త**



అద్దంకి మున్సిపాలిటీలో ఒకే పనిచేస్తున్న వేరు వేరు కార్మికులకు జీతాల చెల్లింపులో వ్యత్యాసాలు వుండటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సి.ఐ.టి.యు. నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం అద్దంకి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అద్దంకి పట్టణం రోజురోజుకి విస్తరిస్తున్న నేపద్యంలో జనాభ పెరుగుదల అనుగునంగా సేవలు అందించేందుకు పారిశుద్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీదేవి, బలరామిరెడ్డిలకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## గ్రంధాలయానికి స్థల నిర్ధారణ

**అద్దంకి ,మే 20, ప్రభాతవార్త**



అద్దంకిలోని గ్రంధాలయ స్వంత భవనం కొరకు తహశీల్దార్ జి.చరణ్ స్థలాన్ని కేటాయించారు. ఆమేరకు మంగళవారం ఎన్ఎస్‌పి కార్యాలయ అవరణ పరిధిలో 10సెట్ల స్థలాన్ని నిర్ధారిస్తూ సంబంధిత భూమిని కొలిచి, హద్దురాళ్ళను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మన్నం త్రిమూర్తులు, గ్రంధాలయ రికార్డు అసిస్టెంట్ సిహెచ్.విల్.వసుందరాదేవి, రిటైర్డు గ్రంధపాలకుడు సుగుణరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, రిటైర్డు డిప్యూటీ కలెక్టర్ పల్లెపాటి పేరయ్య తదితరులు వున్నారు.

## టంగుటూరు ప్రకాశం పంతులకు ఘనంగా నివాళి

**అద్దంకి , మే 20, ప్రభాతవార్త**



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం బంగ్లారోడ్డులోని ఆయన కాంస్య విగ్రహానికి ఉదయం పట్టణ ప్రముఖులతోపాటు పలు సాంస్కృతికసంఘాల సభ్యులు,ప్రకాశం మిత్రమండలిసభ్యులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మునిమనుమరాలు శ్రీమతి సుభాషిణి పాల్గొన్ని ప్రకాశం పంతులు యొక్క ధైర్యసాహసాలు, దేశభక్తి, త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి కార్యదర్శి, కోశాధికారి షేక్ మహమ్మద్ రఫీ, ఊటుకూరు రామకోటేశ్వరరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, రుద్రయ్య, చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, మలాది శ్రీనివాసరావు, పిసిహెచ్ కోటయ్య, బాలు, దేవపాలన, పుట ్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మస్తాన్, ఎం.నాగేశ్వరరావు, పి.జ్యోతిష్మతి, డి.శ్రవణ్‌కుమార్, అంజయ్య, హరిబాబు, సాంస్కృతిక కళారంగాల సభ్యులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి బోల్తాపడిన కారు - ఒకరు మృతి

**కొరిశపాడు ,మే 20,ప్రభాతవార్త**





ఏలూరు జిల్లా దెందులూరు మండలం, కొవ్వలి గ్రామం చెందిన ఏడుగురు వ్యక్తులు ఎపి 39బిఎన్ 5355 నెంబరు గల కారులో తిరుపతి నుండి వాళ్ళ స్వగ్రామం వెళుతుండగా మార్గ మధ్యలో కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామం బాలాజీ బాయిల్డ్ రైస్‌మిల్ ఎదురులో నేషనల్ హైవేపై ఒంగోలు టు గుంటూరు రోడ్ సమీపంలోకి వచ్చేసరికి కారు నడుపుతున్న పూజారి లక్ష్మణరావు అనే అతను తాను నడుపుతున్న కారుని అతివేగంగా నడుపుతూ వేగం అదుపు చేయలేక కారు మార్జిన్ లోకి వచ్చి తిరగబడినది. ఈ ప్రమాదంలో సుంకర నాగరాజు తండ్రి సోమరాజు (21) అను అతను అక్కడికక్కడే చనిపోయాడు. మిగతా వారిలో ఇద్దరికి చిన్ని చిన్న రక్తగాయలైనవి. ఈ ప్రమాదంపై మేదరమెట్ల ఎస్. మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రంధాలయంలో కొనసాగుతన్న వేసవి విజ్ఞాన శిబిరం

**సంతమాగులూరు ,మే 20, ప్రభాతవార్త**



సంతమాగులూరు శాఖా గ్రంధాలయంలో కొనసాగుతన్న వేసవి వజ్ఞాన శిబిరం కొనసాగుతుంది . నిరతం కొనసాగుతన్న ఈ విజ్ఞాన శిబిరం మంగళవారానికి 19వ రోజుకు చేరినట్లు గ్రంధాలయపాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరంలో నిరంతరం విద్యార్థులు పెద్దలు పాల్గొని అందుబాటులో ఉన్న పుస్తక పఠనం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సూర్యఘర్‌పై ప్రత్యేక సమావేశం

**బల్లికురవ, మే 20, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన పథకానికి సంబంధించి మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుసుమకుమారి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సూర్యఘర్ పట్ల ప్రజలలో మరింత అంగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమ లక్ష్యాలను నూరుశాతం నెరవేర్చే విధంగా ముందుకు సాగాలన్నారు.

## మాజీ రేషన్ డీలర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని కలిసిన ఇన్‌ఛార్జీ దద్దాల

**హనుమంతునిపాడు, మే 20, ప్రభాతవార్త**




హనుమంతునిపాడు మండలం తురకపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు, మాజీ రేషన్ డీలర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆయనను రేషన్ డీలర్ తొలగించిన విషయం గురించి ఆరా తీసి ఆయన ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం అండగా ఉంటాము, మన ప్రభుత్వం రాగానే మీకు న్యాయం చేస్తామని ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, యక్కంటి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ రవీంద్రారెడ్డి, కందుల రమణారెడ్డి, కల్వకుర్తి చంద్ర, కందుల యోగిరెడ్డి, ఉమామహేశ్వరరావు, దేవిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిట్యాల నాగార్జునరెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, సాల్మన్ రాజు, సాంబిరెడ్డి, గాలం రామకృష్ణ, కేతినబోయిన వెంకట కాశయ్య, దేవిరెడ్డి వెంకట స్వామి రెడ్డి, మోహన్‌రెడ్డి, కోటపాటి రవీంద్రారెడ్డి, రాయ తిరుపతిరెడ్డి, పెరుగు మునలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ప్రాంగణం ఆహ్లాదకర వాతావరణం

**- కలుష్య నియంత్రణ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య**

**మద్దిపాడు, మే20, ప్రభాతవార్త**



గుండ్లపల్లి పారిశ్రామికవాడలో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక ఆలయం మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మాణం చేపట్టారని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్లపల్లి పారిశ్రామిక వాడలో నిర్మించిన వరసిద్ధి వినాయక దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాను ఏపీఐఐసీ చైర్మన్‌గా ఉన్న కాలంలో భూమి పూజ చేశానని అన్నారు. ఇంత మంచి విశిష్ఠతగా నిర్మించిన ఆర్కిటెక్ట్ ప్రసాద్‌ను, నిర్మాణం కోసం ఆహర్నిశలు కష్టపడిన ఎలా ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావును దుశ్శాలువాతో సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో వచ్చిన చెట్లతో ఆహ్లాదకరంగా ఉండే విధంగా చూడాలని ఏపీఐఐసీ కమిషనర్ సత్యనారాయణను జోనల్ మేనేజర్ మధుసూదన్‌కు సూచించారు. వీరి వెంట ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నీటి కాలువలో పడి వ్యక్తి మృతి

**పొన్నలూరు, మే 20, ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడివ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పొన్నలూరు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొడవలూరు శేషయ్య(47) మధ్యాహ్నం 1గంటల సమయంలో ఒకటో నెంబరు తూముల వద్ద చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపల గాలంతో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు కాలు జారీ నీటి కాలువలో పడి ఊపిరి ఆడక చనిపోయినట్లు, అంతట సదరు విషయం మృతుడి భార్య వరమ్మ పొన్నలూరు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించడం జరిగింది.

## పని ఒత్తిడితోపాటు మానసిక ఒత్తిడికి గురవుతున్నాం

**- జివోను పున:పరిశీలించి తమకు న్యాయం చేయండి**

**రాచర్ల, మే 20 ,ప్రభాతవార్త**



పని ఒత్తిడితోపాటు మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో ఎంఎస్-4ను పున:పరిశీలించి సవరణలు చేసి తమకు న్యాయం చేయాలని రాచర్ల మండల విఆర్వోలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీవో ఎంఎస్-4 ద్వారా జరుగుతున్న నష్టాలను, కలుగుతున్న ఇబ్బందులను లిఖితపూర్వకంగా ప్రభుత్వానికి తెలియజేస్తూ అందుకు సంబంధించిన వినతిపత్రాన్ని రాచర్ల డిప్యూటీ తహశిల్దార్ జి భారతి భాయ్‌కు స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో బుధవారం అందజేశారు. తమ విన్నపాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని జివో-4 ద్వారా విఆర్వోలకు జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వారు ఆమెను కోరారు. ఈ సందర్భంగా విఆర్వోల సంఘం మండల అధ్యక్షులు ఎస్ రంగయ్య మాట్లాడుతూ సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం జీవో ఎంఎస్-4ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ జీవో ద్వారా తమ యొక్క క్యాడర్‌కు, ప్రమోషన్ ఛానల్‌కు మరియు మిగులు సిబ్బందిగా విఆర్వోలను నియమించుట, మిగులు సిబ్బందిగా కాకుండా ఉన్న విఆర్వోలకు అదనపు పనిభారం కల్పించుట దీంతో విపరీతమైన పని ఒత్తిడి పెంచే పరిస్థితి కలిగించడం ఇలాంటి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాబట్టి ఆ జీవోపై ప్రభుత్వం పున:పరిశీలించాలని వారు కోరారు. సిబ్బందిని తగ్గించేందుకు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని ఇప్పటికే పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విఆర్వోలకు ఈ విధానం ద్వారా మరింత ఇబ్బందులు కలిగించడమేనని అన్నారు. సిబ్బందిని తగ్గించాలని రేషనలైజేషన్ క్లస్టర్ విధానంతో రెండు పంచాయితీలకు కలిపి ఒక విఆర్వోను నియమిస్తున్నారని మరి మిగులు విఆర్వోల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. విఆర్వోల స్థానంలో సర్వేయర్లను ఏర్పాటు చేసి విఆర్వోల సంఖ్యను తగ్గించి రెండు పంచాయితీలకు ఒక విఆర్వో నియమించి దీని ద్వారా ప్రభుత్వం లబ్ది పొందాలని విఆర్వోలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆవేదనను గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవోపై ఆలోచించాలని అవసరమైతే సవరణలు చేసి తమకు న్యాయం చేయాలని లేనిపక్షంలో తమ విఆర్వోల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకుల ఆదేశాలతో తాము న్యాయపరంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ జీవో ద్వారా విఆర్వోలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే వారి ఆందోళనలను తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు కె లక్ష్మీ, బి కిశోర్ కుమార్, వీర్ల వెంకటేశ్వర్లు, డి యోనా, ఏ శివారెడ్డి, ఎస్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో నీళ్లు రాక బయటకు వెళ్ళి తెచ్చుకుంటున్నాం

**- స్పందించి సమస్య పరిష్కరించండి**

**- అధికారులకు జేపిచెరువు కాలనీ ప్రజల వినతి**

**రాచర్ల, మే 20, ప్రభాతవార్త**






తమ దళిత కాలనీలో నీళ్లు రాక కాలినడకన మరియు వాహనాలపై బయటకు వెళ్ళి నీళ్లు తెచ్చుకుంటున్నామని మా సమస్యపై స్పందించి తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని మండలంలోని జేపిచెరువు గ్రామ దళిత కాలనీ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ కాలనీలో రెండు సింగిల్ ఫేస్ మోటార్లు ఉన్నాయని రెండు పనిచేయడం లేదని వారు తెలిపారు. మోటార్లు పనిచేయడం లేదు, నీటి సమస్య ఏర్పడిందని పంచాయితీ అధికారులకు పాలకులకు పలుపర్యాయాలు విన్నవించినా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని వారన్నారు. నీటి సమస్య గురించి తాము అడిగితే తాత్కాళిక మరమ్మతులు చేసి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నారని, చేసిన మరమ్మతులు తాత్కాళికం అయినందున అవి రెండు రోజులకే మరలా మరమ్మతులకు గురవుతున్నాయని దీంతో మరలా నీటి సమస్య ఉత్పన్నమవుతుందని అన్నారు. చేసిన పని చిత్తశుద్ధితో శాశ్వత పరిష్కారం కొరకు చేస్తే ఆ సమస్య అంతటితో తీరిపోతుందని, కానీ అధికారులు ఆ విధంగా చేయడం లేదని, ఎందుకు చేయడం లేదో అర్ధం కావడం లేదని వారు అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు రాజకీయాలు చేస్తున్నారని చివరకు తమకు త్రాగునీరు అందించే విషయంలో కూడా రాజకీయాలే కనిపిసునతన్నాయి తప్పా తాము అధికారులము, ప్రజల సమస్యలు పరిష్కరించాలి అనే ఆలోచన కూడా వారిలో కనిపించడం లేదని వారన్నారు. నీటి సమస్య గురించి పలుమార్లు చెప్పినా దానిని ఇంతవరకు (శాశ్వితంగా) పరిష్కరించకపోవడమే ఇందుకు నిదర్శనమని వారు తెలిపారు. రెండు రోజులుగా నీళ్ల లేక తాము పిల్లల నుండి పెద్దల వరకు గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయం వద్దకు వెళ్ళి నీళ్ళు తెచ్చుకుంటున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని వారు కోరారు.

## కార్యకర్తల కృషి ఫలితమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ విజయం

**- కడపలో మహానాడు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దాం**

**- గిద్దలూరు మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు, మే 20 ,ప్రభాతవార్త**



కార్యకర్తే టిడిపి అధినేత అని కార్యకర్తల కృషి ఫలితం వలనే రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం విజయం సాధించ గలిగిందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బ రత్నం కళ్యాణ మండపం లో మంగళవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తెలుగుదేశంపార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అండతో పుట్టిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని, గతంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా ద్వారా రూ.2లక్షలు అందిస్తే ప్రస్తుతం రూ.5లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇటీవల నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా ఒకొక్కరికి రూ.5లక్షల నష్టపరిహారం అందించడం జరిగిందన్నారు. బిసి,ఎస్సీ,ఎస్టి, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రానికి పెద్ద దిక్కులా సిఎం చంద్రబాబు 2014లో నిలబడ్డారని, రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రస్తుత మాజీ సిఎం జగన్ మోసపూరితమైన హామీలు ఇచ్చి 2019లో అధికారంలోకి వచ్చారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించారని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాలా తీసేలా చేశారన్నారు. తిరిగి రాష్ట్రాన్ని చంద్రబాబు బాగు చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ ఇచ్చిన హామీలన్నింటిని నిలబెట్టుకుంటూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈనెల 27, 28, 29తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు జడ్‌పిటిసి సభ్యులు, మార్కెట్ యార్డ్, నగర పంచాయితీ, సొసైటీ బ్యాంకు ఛైర్మన్లు, మాజీ జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చిల్లకంపను తొలగించండి

**రాచర్ల, మే 20 ,ప్రభాతవార్త**



మండలంలోని పాలకవీడు పంచాయితీ పరిధిలోని శీలం వెంకటరెడ్డిపల్లె గ్రామానికి వెళ్ళే రోడ్డుకు అడ్డంగా ఉన్న చిల్లకంప తొలగించాలని ఆ గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. పాలకవీడు-సోమిదేవిపల్లె ప్రధాన రహదారి నుండి శీలం వెంకటరెడ్డిపల్లె వరకు రోడ్డు వెంట చిల్లకంప విపరీతంగా పెరిగి రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉందని దీంతో పాదచారులకు, వాహనదారులకు రాకపోకలకు తీవ్రఇబ్బంది కలుగుతుందని వారు తెలిపారు. పొలాలకు వెళ్లేవారు, కూలిపనులకు వెళ్లేవారు ఆ దారిలో వెళ్లాలంటే వంగివంగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత కొద్దిరోజుల క్రితం ఓ వాహనదారుడు ఆ రోడ్డుపై వెళ్తూ రోడ్డుకు అడ్డంగా ఉన్న చిల్లకంప ముఖానికి తలగడంతో స్వల్పగాయాలయ్యాయని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్లకంపను తొలగించాలని వారు కోరారు.

## "విజ్ఞానాభివృద్ధి ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగాలి"

**- జేవివి రాష్ట్ర నాయకులు పి. స్వరూపరెడ్డి**

**రాచర్ల, మే 20 ,ప్రభాతవార్త**





విజ్ఞానాభివృద్ధి ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపారెడ్డి అన్నారు. ప్రకాశం బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా రాచర్ల స్పందన ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మరియు యుటిఎఫ్ శాఖల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన వినోదం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా సామాజిక జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సహపాఠ్య కార్యక్రమాల్లోనూ రాణించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు గణితం పట్ల భయం వీడాలని గణితాన్ని సరదాగా నేర్చుకోవచ్చని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విజ్ఞానాభివృద్ధికి ఇంటి వాతావరణం, పాఠశాల వాతావరణం స్నేహితులు సమాజంలోని అంశాలు ప్రభావితం చేసేవిగా ఉంటాయన్నారు. పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించినప్పుడే విద్యార్థులకు విజ్ఞానార్జున సక్రమంగా కొనసాగుతుందన్నారు. జేవివి నాయకులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజ్ఞానం ద్వారా విద్యార్థులకు అలరించే కార్యక్రమాలు చేసి చూపించారు. స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విజ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవివి మరియు యుటిఎఫ్ సభ్యులు పేర్ల పరమేశ్వరరెడ్డి, ఎస్ మధుసూధన్ రెడ్డి,కోరె కృష్ణ, డి ఖాశిం, కె బాబు, ఎస్‌కె ఏ రజాక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

**- సిఐటియు నాయకులు డి తామస్**

**గిద్దలూరు, మే 20, ప్రభాతవార్త**




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే విధంగా 20కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకురావడంతో కార్మికులను బానిసలుగా మారుస్తుందని లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని సిఐటియు నాయకులు డి తామస్ డిమాండ్ చేశారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక నగర పంచాయితీ కార్యాలయం నందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు డి తామస్ మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9వ తేదీన జరుగు జాతీయ కార్మిక సంఘాల సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం మురళి, కె బాలయ్య, ఏసురత్నం, చంటి, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావం తెలుపుతూ

**ఎమ్మెల్యే ముత్తుముల అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

**గిద్దలూరు, మే 20, ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలో మంగళవారం ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై సంఘీభావం తెలుపుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు .ముందుగా పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఈ బైక్‌ర్యాలీని కొనసాగించారు.ర్యాలీలో మాజీ సైనికోద్యోగులతోపాటు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ పహల్గామ్‌లో 26అమయాక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని మన దేశంతోపాటు కాశ్మీర్ అభివృద్ధి చెందుంతుందని ఓర్వలేక పాకిస్తాన్ ప్రభుత్వం,ఉగ్రవాదులతో చేతులు కలిపి దాడులు చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులకు భారతదేశం భయపడదని ఆపరేషన్ సింధూర్ పేరిట కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను ఏరివేసి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడానికి కృషిచేసిన త్రివిధ దళాలకు నా సెల్యూట్ అని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. జై సింధూర్, జై భారత్ అనే నినాదాలతో గిద్దలూరు పట్టణం మారుమ్రోగింది. కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛంధంగా భారీగా పాల్గొన్నారు.

## ఖాజా అర్షఫ్ ఖత్నా ముబారక్‌లో పాల్గొన్న ఇన్‌ఛార్జీ దద్దాల

**హనుమంతునిపాడు, మే 20, ప్రభాతవార్త**



హనుమంతునిపాడు మండలం తురకపల్లి పంచాయతీలో షేక్ సంధాని - షర్మిల కుమారుడు ఖాజా అర్షఫ్ ఖత్నా ముబారక్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని ఖాజా అర్షఫ్‌ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైస్ సర్పంచ్ ఖాదర్ భాష, కందుల రమణారెడ్డి, కల్వకుర్తి చంద్ర, కందుల యోగిరెడ్డి, ఉమామహేశ్వరరావు, దేవిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, చిట్యాల నాగార్జునరెడ్డి, ఏరువా వెంకటరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, సాల్మన్ రాజు, శ్యామల సాంబిరెడ్డి, గాలం రామకృష్ణ, కేతినబోయిన వెంకట కాశయ్య, షేక్ రహీం భాష, దేవిరెడ్డి వెంకట స్వామిరెడ్డి, మన పార్టీ మోహన్‌రెడ్డి,కోటపాటి రవీంద్రారెడ్డి, రాయ తిరుపతిరెడ్డి, పెరుగు మునలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి బయటకు వెళ్లి తప్పిపోయిన వ్యక్తి

**- భార్య ఫిర్యాదు**

**మద్దిపాడు, మే 20, ప్రభాతవార్త**



ఇంటి నుండి బయటకు వెళ్లి తప్పిపోయిన తన భర్తను వెతికించాలంటూ మండలంలోని లింగంగుంట గ్రామానికి చెందిన షేక్ మొగల్ జాన్ బి మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన భర్త షేక్ కరిముల్లా బాబు గత 16 సంవత్సరాల నుండి మతిస్థిమితం లేక అప్పుడప్పుడు ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయి మూడు నాలుగు నెలల పాటు తిరిగి వస్తూ ఉంటాడని అదే క్రమంలో అతను గత సంవత్సరం ఆగష్టు నెలలో ఇంటి నుండి వెళ్లిపోయాడని ఇప్పటి వరకు తిరిగి రాలేదని దాంతో కరిముల్లా భార్య మద్దిపాడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. పై ఫోటోలోని వ్యక్తి ఆచూకీ తెలిపిన వారు మద్దిపాడు పోలీసు స్టేషన్లో సమాచారం అందించగలరని ఎస్సై శివరామయ్య ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

# పొగాకు బోర్డు చైర్మన్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

- మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేయండి
- పొగాకు వాణిజ్యం వివరాలపై సుదీర్ఘ చర్చ
- నల్లబర్లీపై ప్రభుత్వానికి నివేదిక అందించిన ఎమ్మెల్యే ఏలూరి
- రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలవాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**మార్టూరు, మే 20, ప్రభాతవార్త**
టొబాకో బోర్డు చైర్మన్ సీహెచ్ యశ్వంత్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంపై ఎమ్మెల్యే ఏలూరి ఇటీవల కాలంలో ప్రభుత్వానికి రైతాంగ సమస్యలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడుతో భేటీ నిర్వహించి పొగాకు కంపెనీలు పంట కొనుగోలు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి పట్టువదలని విక్రమార్కుడిలా పొగాకు కంపెనీలపై ప్రభుత్వంతో వివిధ మార్గాల ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నారు. పొగాకు సమస్యపై ఎమ్మెల్యే ఏలూరి రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇదే అంశంపై మంత్రుల క్యాబినెట్ సమావేశంలో పంటలు కొనుగోలుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు చైర్మన్‌తో భేటీ నిర్వహించారు. పంట ఉత్పత్తులకు సంబంధించి కీలక నివేదికను అందజేయడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు, వాటి కెపాసిటి, గతంలో మార్కెట్ ఎక్స్ ఫోర్ట్ ఆయా కంపెనీలు, వాణిజ్యానికి సంబంధించిన ఏదో విషయాలపై నిశితంగా చర్చించారు. పొగాకు బోర్డు ఎన్నో ఏళ్లుగా ఉన్న డేటాను ఎమ్మెల్యే ఏలూరి తీసుకున్నారు. దీంతో పాటు ఎమ్మెల్యే ఏలూరి వద్ద ఉన్న నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలిః ఎమ్మెల్యే ఏలూరి మార్క్‌ఫెడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. క్యాబినెట్ కమిటీ సమావేశంలో పొగాకు కొనుగోలుకు సంబంధించి కంపెనీలకు కొంత సమయం ఇచ్చి చూద్దామని, తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయు ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా




**మార్కాపురం, మే 20, ప్రభాతవార్త**
కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ స్థానిక పారిశ్రామికవాడలోని హైవే రోడ్డుపై కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా క్యాదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింపచేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు లభించేందుకు కార్మిక వర్గం బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్స్‌గా తీసుకురావడానికి వారు వ్యతిరేకించారు. కనీస వేతన చట్టాన్ని, సమ్మె చేసే హక్కును, హరించే విధంగా, కార్మికులను యజమానులకు బానిసలుగా తయారు చేసే చర్యలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జాతి సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలు బీఎస్ఎన్ఎల్, ఇన్సూరెన్స్,పోస్టల్, రైల్వే, స్టీల్ ప్లాంట్ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి కార్మికులకు ఉపాధి దూరం చేసే చర్యలకు మోడీ ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వంగా సంస్థలను ప్రైవేటీకరణ మానుకోవాలని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కాంట్రాక్టర్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల చేత వెట్టి చాకిరి మానుకొని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ స్కీముల్లో పని చేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డి.సోమయ్య,సీఐటీయు పట్టణ కార్యదర్శి పి.రూబెన్, మండల నాయకులు జె.నాగరాజు,బాల శేషయ్య, వెంకటేశ్వర్లరెడ్డి, రాములు, ప్రకాశం, శార తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి



**వెలిగండ్ల, మే20, ప్రభాతవార్త**
మండలంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా అన్నారు. మంగళవారం మండలంలోని పి.రాళ్లపల్లి సచివాలయాన్ని ఆయన సందర్శించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల కోసం ప్రతి రోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయని ఎన్ని అర్జీలు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని

## తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన



**సంతనూతలపాడు, మే20, ప్రభాతవార్త**
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఈ మేరకు చట్టం చేయాలని కోరుతూ సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద గ్రామీణ హర్తాల్‌లో భాగంగా గురువారం నాడు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిపై ప్రభుత్వం చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని దివాళా తీసేందుకు గాను కార్పొరేట్లకు దీనిని కట్టబెట్టేందుకు నడుం బిగిస్తుందని ఈ సందర్భంగా అబ్బూరి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆయా విధానాలను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక గత్యంతరం లేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వెంకటేశ్వర్లు ఆరోపించారు. ముఖ్యంగా పొగాకు రైతులు పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల అప్పులను రద్దు చేయాలన్నారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం 2000 కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పంటలను కొనుగోలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 200 పనిదినాలు, రోజుకు 600 రూపాయలు కూలీని పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు కోరారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బకాయిలను చెల్లించాలని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెట్రోలు, డీజిల్, గ్యాస్, కరెంటు ఛార్జీలను తగ్గించాలని సుబ్బారావు డిమాండ్ చేశారు. కార్మికులందరికి కనీస వేతనంరూ.26వేలు ఇవ్వాలన్నారు. అనంతరం ఆయాసమస్యలపై సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కరిచేటి హనుమంతరావు, సీపీఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, సంఘ నాయకులు అన్నె వెంకట సుబ్బారావు, ఎం.సుబ్రహ్మణ్యం, టి.ప్రభుదాసు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగు చూసిన దొంగతనం

**మద్దిపాడు, మే 20, ప్రభాతవార్త**
మండల కేంద్రం మద్దిపాడు బీసీ కాలనీ సమీపంలో దొంగతనం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. అందిన వివరాల ప్రకారం బీసీ కాలనీకి చెందిన అన్నదమ్ములు గోరంట్ల వెంకటేశ్వర్లు, తమ్ముడు శివలు వ్యాపారం నిమిత్తం నాయుడుపేట సమీపంలోని కోట వద్ద ఉంటున్నారు. ఈ క్రమంలో గత ఆదివారం వారి ఇద్దరి ఇళ్లల్లో చోరీ జరిగింది. సోమవారం మధ్యాహ్నం విషయం గమనించిన పక్క వారు వారికి సమాచారం అందించడంతో వారు సోమవారం రాత్రికి ఇంటికి చేరుకున్నారు. వెంకటేశ్వర్లు ఇంట్లో మూడున్నర సవర్ల బంగారం 30 వేల రూపాయలు నగదు, శివ ఇంటిలో ఒక సవర బంగారం, ఎనిమిది గ్రాముల వెండి పది వేల రూపాయల నగదు పోయిందని గుర్తించి మంగళవారం ఉదయం మద్దిపాడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మద్దిపాడు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# హనుమాన్ శోభయాత్రను జయప్రదం చేయండి




**మార్కాపురం, మే 20, ప్రభాతవార్త**
హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శోభాయాత్ర కమిటీ సభ్యులు స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. తర్లుపాడు రోడ్డులోని ఆంజనేయస్వామి గుడి ప్రాంగణం నుండి 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందని, హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు దర్పణం పట్టేలా శోభాయాత్ర కొనసాగుతుందని సనాతన ధర్మాన్ని గౌరవించే విధంగా కొనసాగే ఈ శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో గుంటక వనజాక్షి, గోపాలుని హరిహరరావు, పీవీ కృష్ణారావు, వీరారావు తదితరులు పాల్గొన్నారు.

## 22న ఒంగోలులో నియోజకవర్గ మినీ మహానాడును జయప్రదం చేయండి

- ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, మే20, ప్రభాతవార్త**
ఈనెల 22న గురువారం ఉదయం 10గంటలకు ఒంగోలు సమీపంలోని త్రోవగుంట వద్ద గల విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ నందు జరిగే మినీ మహానాడును జయప్రదం చేయాల్సిందిగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కోరారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తేనేటి కృష్ణ ప్రసాద్ తదితరులు ఈ మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో ఈ మినీ మహానాడులో పాల్గొని దీనిని జయప్రదం చేయాల్సిందిగా సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ కోరారు.

## గృహ నిర్మాణాలు వేగవంతంపై ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష



**సంతనూతలపాడు, మే 20, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలో లబ్దిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయటంపై ఎంపీడీఓ డి.సురేష్‌బాబు అధ్యక్షతన సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ పి.చెన్న రాయుడు, మండల హౌసింగ్ ఏఈ వి.కిరణ్ రాజులతో మంగళవారం నాడు సమీక్ష నిర్వహించారు. లబ్దిదారులకు గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల అదనపు నిధులను విడుదల చేసింది. లబ్దిదారులు ఆయా గృహాలను మరింతగా వేగవంతంగా నిర్మించేందుకు వారిని మరింతగా చైతన్య పరచాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. అంతక మునుపు హౌసింగ్ శాఖ అధికారులు సంతనూతలపాడు, చంద్రపాలెం లేఅవుట్‌లను పరిశీలించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతంపై అధికారులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగలక్ష్మీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 26వ తేదీ మండల సర్వసభ్య సమావేశం



**వెలిగండ్ల, మే 20, ప్రభాతవార్త**
ఈనెల 26వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్ నందు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భారతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా మంగళవారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు హాజరవుతారన్నారు. సమావేశానికి వచ్చే సిబ్బంది మండల స్థాయి అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. గైర్హాజరైన అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# త్యాగధనుడు ప్రకాశం పంతులు



**తాళ్లూరు, మే 20, ప్రభాతవార్త**
దేశస్వాతంత్రం కోసం తన యావదాస్తిని ఖర్చు చేసిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు మన జిల్లాలో పుట్టడం మనందరికి గర్వకారణమని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆంధ్రకేసరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధునిగా, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పరిపాలనలో ప్రకాశం పంతులు తనదైన ముద్ర వేశారని కీర్తించారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దారా హనుమంతరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు శాగం కొండారెడ్డి, మానం రమేష్‌బాబు, ఇడమకంటి శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకట్రావు, మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదురావు, ఎంపీడీఓ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎస్.సత్యం, పంచాయతీ కార్యదర్శులు అజయ్ కీర్తి, అల్లం వెంకటేశ్వర్లు, వి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికూలీలు గ్రామీణ హర్తాల్



**హనుమంతునిపాడు, మే 20, ప్రభాతవార్త**
ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండలం నందనవనం, పాపిరెడ్డిపల్లి, మంగంపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలు గ్రామీణ హర్తాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 7 వారాల నుంచి ఉపాధి బిల్లులు చెల్లించలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు నాగూర్, నాసర్‌వలి, రంజాన్, బి.సుబ్బరాయుడు, కోటయ్య, శివ, లక్ష్మీ నారాయణ, కొట్టూరు సుబ్బరాయుడు, ఆకుపాటి వెంకట్రావు, కావేటి రాధారెడ్డి, నారాయణరెడ్డి, గిద్దా వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**కనిగిరి, మే20, ప్రభాతవార్త**
కనిగిరిలో మంగళవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(ఏపీడబ్ల్యూజేఎఫ్) కనిగిరి నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించబడింది. జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి ఎస్‌వి బ్రహ్మం సమక్షంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో షేక్ మస్తాన్‌భాష అధ్యక్షుడిగా సీహెచ్ నరసింహారావు(బుజ్జి), ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వై.కొండలరావు, గురవయ్యలు ఉపాధ్యక్షులుగా, కటికల బాదుల్లా, అంజిరెడ్డి, నజీర్ భాష సహాయ కార్యదర్శులుగా బాధ్యతలు స్వీకరించారు. బత్తుల నాగేశ్వరరావు కోశాధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో భక్తవత్సలం, లక్ష్మణ చారి సహా కనిగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు




**కురిచేడు, మే20, ప్రభాతవార్త**
మండలంలోని నమశివాయపురం ఎస్సీ కాలనీలో మంగళవారం నాడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యకర్త కేసనపల్లి సువయ్య, మహేష్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేక్ కట్ చేసి తమ అభిమాన నటుడికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనోక్, ఎఫ్రాయిమ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పరిశీలన





**సింగరాయకొండ, మే 20,ప్రభాతవార్త**
మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూన్ 6 నుండి 16 వరకు జరుగు బ్రహ్మోత్సవాల సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను మంగళవారం మండల రెవిన్యూ, పోలీస్, పంచాయితీ, వైద్యశాఖ అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ బ్రహ్మోత్సవాలులో స్వామి వారు 13 రోజులపాటు వివిధ వాహనాలపై గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండడంతో భక్తులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రత , వైద్య సదుపాయాలు వంటి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ చెప్పారు. భక్తులు రద్దీ దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు ఏ విధంగా చేయాలో చర్చించారు. ఈ బ్రహ్మోత్సవాలలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత సంబంధిత అధికారులు కు సూచించారు. గత అనుభవాలు దృష్ట్యా రథం తిరుగు పుర వీధులతో పాటు రథం పరిస్థితిని దేవస్థానం అధికారి, గ్రామస్థులును తహసీల్దార్, మండల అధికారులుతో స్వయంగా వెళ్లి అడిగి తెలుసుకున్నారు. తొలుత రథన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టీ. రవి, ఎంపీడీవో డి. జయమణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యఅధికారి చైతన్య కృష్ణ, ఈఓ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి ఏ. శ్రీనివాసరావు, వి ఆర్ ఓ సింహాద్రి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మే 26 నుండి ఇమ్యూనైజెషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

**సింగరాయకొండ, మే 20,ప్రభాతవార్త**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మే 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు, జూన్ 23వ తేదీ నుండి 26వ తేదీ వరకు, జూలై 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు మూడు విడతలుగా యూనివర్సల్ ఇమ్యునైజేషన్ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య కృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9 నెలల పైబడి ఐదు సంవత్సరముల వరకు పిల్లలకు మీ జిల్స్ రుబెల్లా వాక్సిన్ స్పెషల్ డ్రైవ్ కింద ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ దీరేందర్, కమిటీ హెల్త్ ఆఫీసర్ పీరయ్య, రాజమ్మ, విజయమ్మ, సంపూర్ణమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ ఆలీ పాల్గొన్నారు. అనంతరం వైద్య సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి డ్రాప్స్ లెఫ్ట్ అవుట్ లిస్టును కూడా తయారు చేయడం జరిగినదని తెలియజేశారు.

## కమనీయం.. శ్రీ వైకుంఠ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం



**కొనకనమిట్ల, మే 20, ప్రభాతవార్త**
కొనకనమిట్ల, పుట్లూరివారిపాలెం అడ్డరోడ్డు కూడలిలో వెలసిన శ్రీరామదూత క్షేత్రంలో శ్రీవైకుంఠ సీతారామ చంద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగగా మంగళవారం జరిగింది. శ్రీరామనామ సప్తాహ మహోత్సవాల్లోభాగంగా రామదూత క్షేత్ర వ్యవస్థాపకులు, వేదపండితులు అకలంకం వెంకట రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మంత్రోచ్చరణతో ఈ కళ్యాణోత్సవం నిర్వహించారు. తొలుత హోమాలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఉభయదాతలుగా చిన్నారికట్లకు చేశారు. ఉభయదాతలుగా చిన్నారికట్లకు చెందిన రాచినేని వేణుగోపాల్, సుజాత, నూకల వెంకటరెడ్డి, అంజనీదేవిలు కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నసంతర్పణ నిర్వహించారు. ఆరేళ్లపాడు భజన బృందంచే రామనామ సంకీర్తనలతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీని నిర్వాహకులు యక్కంటి తిరుపతిరెడ్డి, ఉభయ దాతలు పాల్గొన్నారు.

## వయోవృద్దులకు ఎంతగానో ఉపయోగకరమైన పీఎంజేఏవై స్కీం



**చిన్నగంజాం, మే20, ప్రభాతవార్త**
మంగళవారం సంతరావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంతరావూరు ఎంపీపీ స్కూల్‌లో ప్రధానమంత్రి జనఆరోగ్య యోజన పథకంకు సంబంధించి కార్డులు అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ సీహెచ్ ప్రవీణ్‌కుమార్, వారి టీమ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సంతరావూరు మెడికల్ ఆఫీసర్ కే.కీర్తి సరోజ్ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైతే 70 సంవత్సరాలు ఉంటాయోవారు తప్పనిసరిగా పీఎంజేఏవై కార్డు తీసుకుని దేశంలో ఎక్కడైనా 5 లక్షలు వరకు ఆరోగ్య సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో 500 మందికి కార్డులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కే.కృపారావు, వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్ యు.వెంకట రమణ, శ్రీధర్, మాధవి, వరదనం, హెల్త్ అసిస్టెంట్ జి.విజయ ప్రసన్న, ఏఎన్ఎంలు, శారద, సునీత, యశోద, శిరీష, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు పాల్గొన్నారు.

## పలుకుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బూచేపల్లి



**కురిచేడు, మే20, ప్రభాతవార్త**
ఇటీవల మృతి చెందిన వైకాపా కార్యకర్తల కుటుంబాలను మంగళవారం నాడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. బోధనంపాడు గ్రామంలో చిన్న సుబ్బయ్య అనే సీనియర్ నాయకుడు ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే ఆ కుటుంబానిన పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని ఆవులమంద గ్రామానికి చెందిన పల్లె డేవిడ్ అనే వైకాపా కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుడు కుటుంబాన్ని మంగళవారం వారు పరామర్శించారు. మండలంలోని వెంగాయపాలెం తదితర గ్రామాల్లో పరామర్శలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ నాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుబ్బయ్య, మాజీ ఎంపీపీ మేరువ సుబ్బారెడ్డి, వీరగంధం కోటయ్య, ఊట్ల వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉప కేంద్రం ఆకస్మిక తనిఖీ



**తాళ్లూరు, మే20, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం విద్యుత్ ఉప కేంద్రాన్ని దర్శి డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఈఈ) పాలగిరి శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ పరివర్తకాల పనితీరును పరిశీలించారు. ఉప కేంద్రం వద్ద అపరిశుభ్రంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. వర్షాలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలకు విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే జాగ్రత్తగా తనిఖీ చేయాలని సూచించారు. విద్యుత్ బకాయిలు వసూళ్లపై నిర్లక్ష్యం చేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దర్శి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రవికుమార్, సబ్ ఇంజనీర్ ఇమ్మానియేలు బాబు, ఎల్ఐ వీవీఎస్ కాంతారావు, లైన్‌మెన్ సీహెచ్ నారాయణ, ఎనర్జీ అసిస్టెంట్ భాషా, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు మెరుగైన సూచనలు - వ్యవసాయాధికారి



**వేటపాలెం, మే20, ప్రభాతవార్త**
వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో పంట ధృవీకరణ పత్రం, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తదితర అంశాలు గురించి మండల వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్ రైతులతో చర్చించారు. అదేవిధంగా సాయిల్ హెల్త్ కార్డు మీద రైతులకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు వేటపాలెం మండలం నందు సీసీఆర్సీ కార్డులు 55 మంది రైతులకు, అన్నదాత సుఖీభవ 1755 మంది రైతులను డేటా వెర్ఫికేషన్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మట్టి పరీక్ష కోసం 600 మట్టి శాంపిల్స్ కలెక్షన్ చేయడం జరిగింది. ప్రతి కౌలుదారుడు విధిగా పంట వార్ ధృవీకరణ పత్రం పొందాలని, అన్నదాత సుఖీభవ ఆధార్ వెర్ఫికేషన్, మట్టి పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు రైతు సేవ కేంద్రం అసిస్టెంట్లు, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

# బాలిక మెడలో చైన్ లాగిన దొంగ

- వెంటాడిన బాలిక
- కుక్క దాడి చేయడంతో పడిపోయిన ఆగంతుకుడు
- బాలిక కేకలు వేయడంతో దొంగను పట్టుకున్న వైనం

**అద్దంకి ,మే 20 ,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని వాసవీ నగర్లో మంగళవారం ఉదయం 9గంటల ప్రాంతంలో ద్విచక్రవాహనంపై వచ్చిన దొంగ బాలిక మెడలో చైన్ లాగిన సంఘటన చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం విశ్వభారతి సమీపంలోని వాసవీ నగర్లో గుసుపూడి నరేంద్ర కుమార్తె ఇంటి ముందు చెట్టుకు వున్న పూలు కోసే సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన దొంగ బాలిక మెడలోని చైన్ లాక్కొని బండిపైనే పరారు అయ్యే ప్రయత్నం చేశాడు. అయితే బాలిక వెంటబడటం, ఆ ఇంటిలోని పెంపుడు కుక్క దొంగపై దాడి చేసి, కాలును నోటికి కరుచుకొని అరవడంతో వాహనంపై వెళుతున్న దొంగ సైడ్ డ్రైన్లో పడిపోయారు. అప్పటికే బాలిక కేకలు వేయడంతో అది గమనించిన ఇరుగు పొరుగు వారు పరుగున వచ్చి దొంగను పట్టుకున్నారు. ఈ సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయగా, దొంగను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

# ముఖమండప దాతలకు సత్కారం



**అద్దంకి , మే 20, ప్రభాతవార్త**
సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ముఖమండప నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను మంగళవారం ఆలయ ఎసి తిమ్మా నాయుడు ప్రత్యేకంగా ఆహ్వానించారు. దాతలు సతీసమేతంగా రాగ,వారిచే ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి, స్వామివారికి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.అదే విధంగా ప్రత్యేకంగా దాతలను సత్కరించి,వారికి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు.

## వెంకటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త పెండ్యాలను అభినందించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి, మే 20, ప్రభాతవార్త**
నెల్లూరు జిల్లాలో ప్రసిద్ది చెందిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్దలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుటారు. అటువంటి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని భక్తులందరికి నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణరావును దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డిలు అభినందించారు. వెంకటేశ్వరస్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేనిలకు స్వామివారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

# రేషన్ డీలర్లకు ఊరట

- వ్యవస్థ బలోపేతానికి కృతజ్ఞతలు తెలిపిన డీలర్ల అసోసియేషన్

**కనిగిరి, మే 20, ప్రభాతవార్త**
రాష్ట్ర క్యాబినెట్ మంగళవారం తీసుకున్న కీలక నిర్ణయం నేపథ్యంలో రేషన్ డీలర్ల వ్యవస్థను బలోపేతం చేయడాన్ని ప్రకాశం జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ స్వాగతించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు క్యాబినెట్ మీటింగ్లో తీసుకున్న ఈ నిర్ణయం డీలర్ల జీవన ప్రమాణాల్లో మైలురాయిగా నిలుస్తుందని అసోసియేషన్ జిల్లా సెక్రటరీ షేక్ ఖాజా పేర్కొన్నారు. ఎండీయూ వాహనాల వల్ల గతంలో డీలర్ల జీవితాల్లో నెలకొన్న సంక్షోభాన్ని మిచేలా ఈ నిర్ణయం ఉపశమనం కలిగించనుంది. ఇకపై డీలర్లకు స్వేచ్ఛతో కూడిన సేవల అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం తక్షణ స్పందనతో డీలర్ల సమస్యలను గుర్తించి వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం అభినందనీయం అని షేక్ కాజా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి పురందేశ్వరి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి డీలర్ల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునుపటి పాలనలో రేషన్ డీలర్లు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. ఈ రోజు వారి జీవితాల్లో వెలుగు చూసేలా నిర్ణయం తీసుకోవడం ప్రస్తుత ప్రభుత్వ దృక్పధాన్ని చూపుతోందని ఆయన పేర్కొన్నారు.

# కనిగిరి మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యం

- చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, మే20, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీలో రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పామూరు బస్టాండ్ నుండి ఆర్టీసీ డిపో వరకు ఇరువైపులా రోడ్లపై ఉన్న సైడు కాలువలపై వేసిన స్లాబులను జేసీబీ సహాయంతో తొలగించి, విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన రహదారులను విస్తరించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ఇది ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే కాక, పట్టణ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. పుర ప్రజలందరూ ఈ అభివృద్ధి కార్యక్రమానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మాధవరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్లో ఏపీ ఈఏపీ సెట్ పరీక్షలు



**వేటపాలెం, మే20, ప్రభాతవార్త**
సెయింట్ ఆన్స కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో ఏపీ ఈఏపీ సెట్పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జెన్టీయు కాకినాడ వారి పర్యవేక్షణ లో నిర్వహిస్తున్న ఫార్మసీ, అగ్రికల్చర్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్టు 2025 ను కళాశాలలోని అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్స్లో నిర్వహించడం జరిగిందన్నారు. మంగళవారం జరిగిన ఆన్లైన్ పరీక్షలకు ఉదయం 176 మంది విద్యార్థులకు 159 మంది, సాయంత్రం 175 మంది విద్యార్థులకు 167 హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జెన్టీయు కాకినాడ వారిచే నియమించబడిన అబ్జర్వర్ పరీక్షలు సజావుగా జరిగేటట్లు చేర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా పరీక్షలకు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, సంరక్షకులకు మంచినీటి సౌకర్యం ఇతర సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నేతలకు ధన్యవాదాలు తెలిపిన టీడీపీ నూతన అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు సత్యనారాయణ



**దర్శి, మే20, ప్రభాతవార్త**
ఇటీవల జరిగిన దర్శి మండల పార్టీ దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన మారెళ్ళ వెంకటేశ్వర్లు, పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న) మొదటిగా దర్శి టీడీపీ ఇన్ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని అదే విధంగా యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ని, కడియాల రమేష్ని, దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నాపుశెట్టి పాపారావుని, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యని, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావుని అదే విధంగా మరికొంత మంది ప్రముఖులను కలిసి మండల పార్టీ అధ్యక్షులుగా, టౌన్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలిపి స్వీట్స్ అందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, ఊరిబిండి మధు, నక్క రంగా, బత్తుల శ్రీనాథ్, రూపినేని రామారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానవులందరు ధర్మ మార్గమును ఆచరించాలి

- శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర భారతీతీర్ధ మహాస్వామి
- కొప్పరంలో మహకవి చింతలపాటి వీర నీలమణికంఠ కుటుంబరామ సిద్దాంతి శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న శృంగేరి మఠ పీఠాదిపతి - కీ శే వీర నీలమణికంఠ కుటుంబరామ సిద్దాంతి వ్రాసిన 7 గ్రంధాలు ఆవిష్కరణ



**సంతమాగులూరు ,మే 20 ,ప్రభాతవార్త**
మానవులందరు ధర్మ మార్గమును ఆచరించాలి అని శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర భారతీతీర్ధ మహస్వామి హిత బోధ చేశారు. రాజుల కాలం నుండి కవీస్వరులకు పేరుగాంచిన నేటి బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం కొప్పరం గ్రామంలో ప్రముఖ కవీశ్వరునిగా సిద్దాంతిగా గ్రామానికే వన్నెతెచ్చిన మహ కవి కీర్తిశేషులు చింతలపాటి వీర నీలమణి కంఠ కుటుంబరామ సిద్దాంతి శత జయంతి వేడుకలు కొప్పరం గ్రామంలో దివంగత సిద్దాంతి కుమారుడు చితలపాటి వీర హరినారాయణ కృష్ణ సిద్దాంతి గారి ఆధ్వర్యంలో సోమవారం నుండి మంగళవారం వరకు రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర భారతి తీర్ధమహా స్వామి పాల్గొన్నారు.కొప్పరం గ్రామానికి సోమవారం రాత్రికి విచ్చేసిన విందు శేఖర మహ భారతి తీర్ద మహాస్వామి మంగళవారం వరకు గ్రామంలో ఉండి కీ.శే వీరనీల మణికంఠ కుటుంబరామ సిద్దాంతి రాసిన 7 గ్రంధాలు ఆవిష్కరణ చేశారు. కొప్పరం గ్రామంలో ఆరు దశాబ్దాలకు పైగా వివిధ గ్రంధాలు రచించడంతో పాటు ప్రముఖ సిద్దాంతిగా వీరనీల మణికంఠ కుటుంబ రామ సిద్దాంతి ఒక వెలుగు వెలిగారు. అప్పట్లో ఆయన రచించిన గ్రంధాలను ఆయన కుమారుడు ప్రస్తుత ప్రముఖ సిద్దాంతి అయిన చితలపాటి వీర హరినారాయణ కృష్ణ సిద్దాంతి తన తండ్రిగారు రచించిన గ్రంధాలలో ప్రముఖమైన 7 గ్రంధాలను ముద్రింప జేశారు. ముద్రించిన గ్రంధాలను దివంగత కవీశ్వరులు సిద్దాంతి అయిన చింతలపాటి వీర నీలమణి కంఠ కుటుంభరామ సిద్దాంతి శత జయంతి పురస్కరించుకుని మంగళవారం నాడు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర భారతి తీర్ధమహాస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులందరూ ధర్మ మార్గంను ఆచరించి ఖర్మల నుండి విముక్తి పొందాలని సూచించారు. ఈ సందర్భంగా కొప్పరం పరిసర గ్రామాల నుండి విచ్చేసిన భక్తులకు స్వామి ఆశీర్వచనాలు ఇచ్చి తీర్ధ ప్రసాదాలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా 3వేల మందికి అన్న సంతర్పణ చేశారు.

### కొప్పరం గ్రామంలో శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర భారతి తీర్ద మహస్వామికి ఘన స్వాగతం

మహ కవి చింతలపాటి వీర నీలమణికంఠ కుటుంబరామ సిద్దాంతి శత జయంతి వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసిన శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర మహ భారతి తీర్ద స్వామి వారికి దివంగత సిద్దాంతి కుమారుడు చితలపాటి వీర హరినారాయణ కృష్ణసిద్దాంతి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. స్వామివారికి గ్రామస్తులు వందలాదిగా ఎదురేగి స్వాగతం పలికారు. సంతమాగులూరు సీఐవెంకట్రావు,ఎస్సై పట్టాభిరామయ్యల ఆధ్వర్యంలో కొప్పరం గ్రామంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.





## శ్రీప్రసన్నాంజనేయస్వామి వారి విమాన శిఖరానికి 108 కలశాలతో అభిషేకం





**అద్దంకి , మే 20, ప్రభాతవార్త**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ కుంభాభిషేకం సోమవారం జరిగింది. అందులో భాగంగా మంగళవారం 108 కలశాలతో స్వామి వారి విమాన శిఖరానికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎసి తిమ్మానాయుడు, ఆయన ధర్మపత్ని రిషితలతోపాటు 108మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.

## శృంగేరి మఠ ఉత్తరాధికారి విదుశేఖర భారతీ తీర్ద మహాస్వామి ఆశీర్వచనం తీసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్



**సంతమాగులూరు,మే 20, ప్రభాతవార్త**
ప్రముఖ పుణ్య క్షేత్రం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ విమాన శిఖర మహ కుంబాబి షేకం కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన శృంగేరి మఠ ఉత్తరాధికారి విందు శేఖర మహ భారతి తీర్ద స్వామి కి ఘనస్వాగతం పలికిన మంత్రులు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వామి ఆవీర్వచనాలు పొందారు.

# మారెళ్ళ గ్రామాన్ని సందర్శించిన ఎస్సై కమలాకర్



**ముండ్లమూరు, మే20, ప్రభాతవార్త**
మండలంలోని మారెళ్ళ గ్రామాన్ని మంగళవారం ఎస్సై కమలాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో సమావేశమై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అలజడులు లేకుండా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

**కనిగిరి, మే20, ప్రభాతవార్త**
ఈనెల 22వ తేదీన కనిగిరి టౌన్ కొత్తూరులోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న హనుమాన్ జయంతి మహోత్సవానికి సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి ఇన్ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ ను స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వైసీపీ రాష్ట్ర అంగన్వాడీ విభాగం జనరల్ సెక్రటరీ తమ్మినేని సుజాతారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మడతల కస్తూరిరెడ్డి, వైసీపీ డాక్టర్స్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, అచ్చాల శ్రీనివాసులరెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి తదితులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణయాదవ్కు దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. హనుమాన్ జయంతి మహోత్సవం ఘనంగా జరగాలని ఆశిస్తూ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలంటూ వారు పిలుపునిచ్చారు.

# సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శిగా రమేష్‌బాబు ఎన్నిక



**దర్శి, మే 20, ప్రభాతవార్త**
భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శిగా మరోసారి మాడపాకుల రమేష్‌బాబు ఎన్నికయ్యారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రకటించారు. సోమవారం దర్శిలో జరిగిన సీపీఐ నియోజకవర్గ 6వ మహాసభ జరిగింది. ఈ మహాసభలో 25 మంది కౌన్సిల్ సభ్యులు 11 కార్యవర్గ సభ్యులతో కూడిన నియోజకవర్గ సమితి ఏర్పడిందని ప్రధాన కార్యదర్శిగా రమేష్‌బాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని వివరించారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శులుగా ఆర్.కరుణానిధి, కోరేటి బాలయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కే.హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, గురుమూర్తి, సుంకర అంజిరెడ్డి, ఎస్.రామాంజి యాదవ్, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి




**దర్శి, మే20, ప్రభాతవార్త**
దర్శి మండలంలోని బండివెలిగండ్ల గ్రామంలో పార్టీ కార్యకర్త కురంగి శ్రీకాంత్ కుమార్తె అనారోగ్యంతో మృతి చెందగా దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంగళవారం వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# రైతు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హర్తాళ్ వినతి



**నాగులుప్పలపాడు, మే20, ప్రభాతవార్త**
రైతులు, కార్మిక, కర్షక ఉపాధి కూలీలు భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేశ వ్యాప్త హర్తాళ్ లో భాగంగా మంగళవారం ఉప్పు గుండూరు,కండ్లగుంట, అమ్మన బ్రోలు తదితర గ్రామాల్లోని సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. ఈసందర్భం గా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జే.జయంతిబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల కారణంగా రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులపాలై ఆత్మహత్యలవైపు దారితీస్తుందన్నారు. ప్రస్తుతం పండించిన శనగ, మిర్చి, పొగాకు, మినుము, తదితర పంటలకు గిట్టుబాటు ధర లేక ఆదుకునే నాధుడు లేక రైతులు దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా బర్లీ పొగాకు కొనుగోలు లేక కౌలు రైతులు కూలీలకు డబ్బులు ఇవ్వలేని పరిస్థితిల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ నేపధ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయిస్తే పరిష్కారమవుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహారిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఉపాధి నిధులను కాంట్రాక్టర్లకు అనుకూలంగా దారిమళ్లీస్తున్నారని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించాలన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు కూలీ ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల్లో పూడిక తీయాలని, సాగు చేసే రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి యోనా, రావెళ్ల వెంకట్రావు, ఎస్.కృష్ణారావు, ఎన్.రామారావు, కే.చిరంజీవి, వివిధ రంగాల కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులుప్పలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మనోజ్ కుమార్



**నాగులుప్పలపాడు, మే20, ప్రభాతవార్త**
వైకాపా ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అండగా ఉండి వారి కష్టాలు తన కష్టాలుగా భావించి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్ రెండోసారి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియామకం కానున్నారు. స్థానిక శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వాన్ని సమర్ధించారు. ఒకటి రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది.

# రాయితీపై అందుబాటులోకి పచ్చిరొట్ట విత్తనాలు

**ముండ్లమూరు, మే20, ప్రభాతవార్త**
పచ్చిరొట్ట పైర్లను విత్తుకొనుటకు ప్రస్తుతం ఉన్న వాతావరణం సరైందని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్ తెలియజేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దుక్కులు చేసుకుని పచ్చిరొట్ట ఎరువు పంటలను సాగు చేయాలని వారు సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుములు, జీలుగలు 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలియజేశారు. పచ్చిరొట్ట పైర్లు సాగు చేయడం వలన నేల గుల్లగా మారి నీరుఇంకే గుణం పెంచుతుందన్నారు. నేలలో దీని వలన సూక్ష్మజీవులు పెరిగి జీవ రసాయనిక చర్యలు జరగడం వలన నేల సారం పెరిగి ఉత్పాదకత సామర్ధ్యం పెరుగుతుందన్నారు. జీలుగలు ఒక క్వింటా ధర రూ.6150 చెల్లించాలని తెలియజేశారు. వీటి సాగు వలన భూమిలోని సేంద్రియ కర్భన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సేంద్రియ కర్భనం ఉన్న భూములలో రైతులు వాడే ఎరువులలోని పోషకాలు మొక్కలకు త్వరగా అందుతాయని తెలియజేశారు. కావున రైతులందరూ ఈ సమయంలో పచ్చిరొట్ట పైర్లను(జనుములు- 16 కేజీలు ఒక ఎకరాకు, జీలుగలు- 12 కిలోలు ఒక ఎకరాకు, పిల్లిపెసర- 8 కిలోలు ఒక ఎకరాకు) విత్తుకొని పూత దశలో భూమిలో కలియదున్నుట వలన భూసారం పెరుగుతుందని తెలియజేశారు. విత్తనములు కొరకు రైతులు తమ ఆధార్, పొలం పాసు పుస్తకం, తమ సెల్‌ఫోన్‌ను రైతు సేవా కేంద్రం వద్దకు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు.

## డాక్యుమెంట్‌లు పోయినవి

దర్శి మండలం తూర్పుచౌటపాలెం గ్రామానికి చెందిన పేరం సుబ్బమ్మ భర్త విజయభాస్కర్‌రెడ్డి అను నేను విక్రయం పొందిన అగ్రిమెంట్ నెం: 1939/2014 రిజిస్ట్రేషన్ పొందిన ఒరిజినల్ డాక్యుమెంట్‌లు ఈ నెల 5వ తేదిన మా గ్రామం నుండి దర్శికి వెళుతుండగా మార్గమధ్యంలో పోయినవి.ఇవి దొరికిన వారు నా సెల్ నెం: 9949277649కు తెలియజేయగలరు. ఇట్లు పేరం సుబమ్మ భర్త విజయభాస్కర్‌రెడ్డి.

21-5Pg5.qxd:21-5Pg5.qxd 01/01/01 6:27 AM Page 1



# వక్ఫ్ సవరణచట్టంపై 3 అంశాలపైనే విచారణ!



## అభ్యంతరం తెలిపిన కపిల్‌సిబాల్, అభిషేక్ మనుసింఘ్వి

**న్యూఢిల్లీ, మే 20:** వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సిజెఐ బిఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సిజెఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారం విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధానం దాఖలు చేశామన్నారు.

అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఇందుకు పిటిషనర్ల తరఫునహాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి అభ్యంతరం తెలిపారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సిజెఐ (సంజీవ్ ఖాన్నా) చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్‌భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు. వక్ఫ్‌ను క్రియేట్ చేయాలంటూ ఒక వ్యక్తి కనీసం ఐదేళ్ల ఇస్లాంలో ఉండాలనే షరతును సిబాల్ ప్రస్తావించారు. నేను మరణశయ్యపై ఉండి వక్ఫ్ ఏర్పాటు చేయాలనుకుంటుంటే ముస్లింగా ఉన్నట్టు ప్రూవ్ చేసుకోవాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే చట్టమేనని వాదించారు. సీజేఐ ఇందుకు స్పందిస్తూ, పార్లమెంటులో ఆమోదించిన చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోలేవని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే తాము ఏమీ చెప్పాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బైయూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీనోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీఇచ్చింది.

అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీం కోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా మూడు అంశాల విషయానికి వస్తే వక్ఫ్ బై యూజర్ లేదంటే వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై ముస్లిం సంఘాల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.



# గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం

## తాజా దాడుల్లో 60మంది పైగా మృతి

**గాజాసిటీ, మే 20:** గాజాలో ఇజ్రాయెల్ మారణ హోమాన్నిసృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్‌కు వెళ్లకుండానే మధ్యప్రాచ్య పర్యటనను ముగించిన తర్వాత ఐడీఎఫ్ తమ దాడులకు మరింత తీవ్రతరం చేసింది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. సోమవారం రాత్రి కూడా ఉత్తర గాజా, డీర్ ఆల్ బలా, ఖాన్ యూనిస్ ఇజ్రాయెల్ దళాలు తమ దాడులను కొనసాగించాయి. ఈ దాడుల్లో దాదాపు 60 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర గాజాలో జరిపిన వైమానిక దాడుల్లో 22 మంది, డీర్‌ఆల్ బలాపై జరిపిన దాడిలో 13 మంది, సమీపంలోని నుసెయిరాత్ శరణార్థి శిబిరంపై జరిగిన మరో దాడిలో 15 మంది, దక్షిణ నగరమైన ఖాన్ యూనిస్‌లో జరిగిన రెండు దాడుల్లో 10 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలుతెలిపాయి.

మరోవైపు గాజాపోరు మొదలైనప్పటి నుంచి ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియుల సంఖ్య 55 వేలు దాటినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. మార్చి 18న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురైనప్పటి నుంచి గాజాలో 3వేల మందికిపైగా మరణించారు. ఇజ్రాయెల్ ప్రధాని గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ప్రకటించారు.



మాలూరు రామస్వామి శ్రీనివాసన్ (ఫైల్)

# అణుఇంధన కమిషన్ మాజీ చైర్మన్ కన్నుమూత

**ఉదగమండళం, మే, 20:** మాజీ అణు శాస్త్రవేత్త, అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ చైర్మన్ మాలూరు రామస్వామి శ్రీనివాసన్ మంగళవారం కన్నుమూశారు. ఆయన వయసు 95 ఏళ్లు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. స్వదేశీ అణ్వాయుధ కార్యక్రమ రూపకల్పనలో డాక్టర్ హోమీ బాబాతో కలిసి శ్రీనివాసన్ పనిచేశారు. ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల ప్రభుత్వం నివాళి అర్పించింది. శ్రీనివాసన్ బెంగుళూరులో జనవరి5, 1930లో జన్మించారు. సైన్స్ సబ్జెక్టుల్లో మైసూరు నుంచి ఇంటర్ చదివారు. 1950లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. 1952లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. కెనడాలోని మాంట్రియల్‌లో ఉన్న మెక్‌గిల్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పూర్తిచేశారు. 1955లో ఆయనడిఎఇలో చేరాడు. తొలి అటామిక్ పవర్ స్టేషన్ నిర్మాణానికి 1959 ఆగస్టులో డాక్టర్ శ్రీనివాస్‌ను ప్రిన్సిపల్ ప్రాజెక్టు ఇంజినీర్‌గా నియమించారు. దేశ అణ్వాయుధ కార్యక్రమాల రూపకల్పన అతని నాయకత్వంలో సాగింది. దేశవ్యాప్తంగా నెలకొల్పిన న్యూక్లియర్ పవంట్ ప్రాజెక్టుల ప్లానింగ్, ఆపరేషన్స్ అన్నీ చూసుకున్నారు. 1987లో అటామిక్ ఎనర్జీకమిషన్‌చైర్మెన్‌గా, అణు ఇంధన శాఖకార్యదర్శిగానియమితుడయ్యారు. ఆయనకు 1984లో పద్మశ్రీ, 1990లో పద్మ భూషణ్, 2015లో పద్మవిభూషణ్ అందుకున్నారు.

## వివాహేతరబంధంతో విడాకులు తీసుకున్న మహిళ

# భరణం పొందేందుకు అర్హతలేదు

## చత్తీస్‌గఢ్ హైకోర్టు సంచలన తీర్పు

**రాయ్‌పూర్, మే 20:** విడాకులు తీసుకున్న మహిళకు భరణానికి సంబంధించిన కేసులో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఓ సంచలన తీర్పును ఇచ్చింది. వివాహేతర సంబంధం కారణంగా తన మాజీ భర్త నుంచి విడాకులు తీసుకున్న మహిళ భరణం పొందటానికి అనర్హురాలని తీర్పునిచ్చింది. ఆమెకు నెలకు రూ.4,000 ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది. 2021లో తన భర్త ఇంటిని విడిచిపెట్టి 2019లో రాయ్‌పుర్‌లో హిందూ ఆచారాలతో వారిద్దరికీ వివాహం జరిగింది. అయితే భర్త తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారంటూ మార్చి 2021లో ఇంటిని విడిచిపెట్టి ఆమె వెళ్లిపోయారు. అనంతరం ఆమె భర్త తనతో క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ రాయ్‌పుర్ ఫ్యామిలీ కోర్టులో భరణం కేసు దాఖలు చేశారు. అయితే, దీనిపై స్పందించిన భర్త, తన తమ్ముడితో వివాహేతర సంబంధం పెట్టుకుందని ఆరోపిస్తూ భార్యతో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రశ్నించగా, తనను తప్పుడు కేసులో ఇరికిస్తానంటూ ఆమె బెదిరించిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దీనిపై విచారించిన ఫ్యామిలీ కోర్టు 2023 సెప్టెంబర్ 8న భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని పేర్కొంటూ విడాకులు ఇవ్వాలని ఆదేశించింది. అనంతరం నవంబర్ 6న భార్యకు నెలవారీ భరణం రూ.4,000 చెల్లించాలని కోర్టు తీర్పునుచ్చింది. అయితే దీనిపై ఆమె సంతృప్తి చెందకుండా దానిని రూ.20,000కి పెంచాలని డిమాండ్ చేశారు. చివరికి ఫ్యామిలీ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఛత్తీస్‌గఢ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, భర్త తరఫున వాదించిన న్యాయవాదులు, ఆమెకు భరణం లభించదని హైకోర్టుకు తెలిపారు. తన క్లయింట్ భార్య, తన భర్త తమ్ముడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నందున భరణానికి అనర్హురాలని కోర్టు ముందు చట్టబద్ధంగా నిరూపించారు. ఈక్రమంలోనే తీర్పునిచ్చిన కోర్టు, భర్తకు అనుకూలంగా విడాకులూ మంజూరు చేసింది. సెక్షన్ 125(4)లోని నిబంధనను పరిగణనలోకి తీసుకోకుండా భరణం ఉత్తర్వు జారీ చేశారంటూ భర్త తరఫున న్యాయవాది తెలిపారు. భర్త తరఫు న్యాయవాది వాదనతో హైకోర్టు అంగీకరించింది. భార్య వివాహేతర సంబంధం కారణంగా ఫ్యామిలీ కోర్టు విడాకులిచ్చిన నేపథ్యంలో ఆమె భరణం పొందడానికి అనర్హురాలు అనడానికి తగిన సాక్ష్యమవుతుందని హైకోర్టు పేర్కొంది. సివిల్ కోర్టు జారీ చేసిన ఆదేశానికి విరుద్ధంగా హైకోర్టు వేరే అభిప్రాయాన్ని తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొంది. కాబట్టి ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు భార్య వివాహేతర సంబంధంలో జీవిస్తున్నట్లు స్పష్టంగా నిరూపిస్తుందని చెప్పింది. అందువల్ల ఆమె భర్త నుంచి భరణం పొందేందుకు అనర్హురాలని హైకోర్టు అభిప్రాయపడింది.



# గోల్డ్ స్మగ్లింగ్‌కేసులో నటి రన్యారావుకు బెయిల్

**బెంగళూరు, మే 20:** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతో పాటు తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరుచేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేకకోర్టు ఇద్దరికి షరతులతోకూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని, ఇదేతరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది.

# బైడెన్‌కు కేన్సర్ సోకితే ఎందుకు రహస్యం?: ట్రంప్

**వాషింగ్టన్, మే 20:** అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు కేన్సర్ నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు కేన్సర్ సోకిందనే విషయాన్ని ఆలస్యంగా బయటపెట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. విలేకరులతోమాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. బైడెన్‌కు ప్రోస్టేట్ కేన్సర్ నిర్ధారణ అయినట్లు ఆయన కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఈ కేన్సర్‌ను గ్లీసన్ స్కోరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి అంచనా వేస్తారు. ఇందులో బైడెన్ స్కోరు 9 ఉన్నట్లు కార్యాలయం తెలిపింది.

దీనిపైనే తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'కేన్సర్ సోకిందన్న విషయం చాలా రోజుల తర్వాత తెలియడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. స్కోరు 9కు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. బైడెన్ మానసికంగా ఆరోగ్యంగానే ఉన్నారని గతంలో అదే వైద్యుడు చెప్పారు. ఇది రాజకీయమైన అంశం కాదు.. ఇది మన దేశానికి ప్రమాదం. కేన్సర్ విషయం ఇప్పటివరకు ఎందుకు బయటకు చెప్పలేదు. ప్రజలకు దీని గురించి వాస్తవాలు తెలియాలి. కొందరు వాస్తవాలు చెప్పడంలేదు. ఇది మరో పెద్ద సమస్య' అని ట్రంప్ పేర్కొన్నారు.

# సాయం అందకపోతే గాజాలో 14వేల మంది చిన్నారులు మృత్యువాత

## ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం హెచ్చరిక

**గాజాసిటీ, మే 20:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పరిస్థితులు పూర్తి అధ్వాన్నస్థితికి చేరుకున్నాయి. ప్రజలజీవనంఅస్తవ్యస్థంగా మారింది. ఇప్పటికే గాజాను అన్నివైపులా నిర్బంధించిన ఇజ్రాయెల్‌పరిమిత స్థాయిలో మాత్రమే మానవతా సాయానికిఅనుమతిస్తోంది. ఆ ప్రాంతంలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. ఈపరిస్థితిపై స్పందించిన ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.సాయం ఇలాగే కొనసాగితే మరో రెండురోజుల్లో 14 వేల మంది చిన్నారులు మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 11 వారాలక్రితం పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్‌నిర్బంధించింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యుకె ఒత్తిడిచేయడంతో పరిమితస్థాయిలో గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తోంది. చిన్నారులతో సహా గాజావాసులకు ఇటీవల ఐదు ట్రక్కుల మానవతా సాయం మాత్రమే అందింది. వారికి మరింత సాయం అవసరమని లేదంటే 48 గంటల్లో 14 వేలమంది చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉందని తెలిపింది. అక్కడున్న చిన్నపిల్లలు, తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని సమితిప్రతినిది టామ్ ఫ్లెచర్ హెచ్చరించారు.

మానవతాసాయం విషయంలో ఇజ్రాయెల్ తీరును బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు తీవ్రంగా ఖండించాయి. గాజాకు మానవతా సాయంపై ఆంక్షలు వెనక్కితీసుకోకపోతే తామంతా ఉమ్మడి కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించాయి. తాజాగా ఇజ్రాయెల్ తీరుపై ఐక్యరాజ్య సమితికూడా స్పందించింది. పోషకాహారంతో కూడిన 100 ట్రక్కులసాయాన్ని గాజాలోకి అనుమతించాలని, చిన్నారుల ప్రాణాలు రక్షించాలని సూచించింది.

# ఇంటెలిజెన్స్ డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 20:** ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్‌కుమార్ డేకా పదవీకాలం మరో ఏడాది పాటు పొడిగించారు. జూన్ 2026 వరకూ ఆయన డైరెక్టర్‌గా కొనసాగుతారని వ్యక్తిత్వ వికాసం, నియామకాల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. 1988 బ్యాచ్ హిమాచల్ ప్రదేశ్‌కేడర్ ఐపిఎస్ అధికారి అయిన డేకా రెండేళ్ల కాలం పాటు పనిచేసేందుకు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2022 జూన్‌నుంచి ఆయన ఈ పదవిలో ఉన్నారు. అంతకుముందు కూడా ఆయన ఏడాది కాలం పాటు అంటే2024 జూన్‌వరకూ పదవీకాలం పొడిగించారు. కేబినెట్ నియామకాల కమిటీ తపన్‌కుమార్ పదవీకాలం పొడిగించేందుకు ఆమోదం తెలిపింది. 2025 జూన్ 30 నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన పదవీకాలం ఉంటుందని నియామకాలకమిటీ ఆమోదం తెలిపింది. ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రకార్యకలాపాలు తీవ్రస్తాయిలో కొనసాగిస్తున్న కాలంలోఆయన జాయింట్ డైరెక్టర్‌గా కొనసాగారు. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడి, 2019 పుల్వామా దాడిలపైనా ఆయన నిఘా కార్యకలాపాలు కొనసాగించి సమగ్ర నివేదికలు ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదం, లోయలో జరుపుతున్న హత్యలపైనా ఆయనసమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రాన్ని అప్రమత్తంచేసారు.

# అధికారులూ.. దుబారాకు చెక్ పెట్టండి..

## మద్యం, సిగరెట్ కట్ : చైనా ఆదేశం



**బీజింగ్, మే 20:** మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్‌ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వం ్లలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటుచర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

# ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త జయంత్ నార్లికర్ కన్నుమూత

**పూణె, మే 20:** ప్రముఖ ఖగోళ, శాస్త్ర సాంకేతిక శాస్త్రవేత్త, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ జయంత్ విష్ణు నార్లికర్ మంగళవారం పూణేలో కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. డాక్టర్ జయంత్ విష్ణు నార్లికర్ ప్రఖ్యాత ఖగోళ, సైన్స్ కమ్యూనికేషన్ శాస్త్రవేత్తగా ప్రసిద్ధి గాంచారు. ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారం కూడా లభించింది. కుటుంబ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ నార్లికర్ మంగళవారం ఉదయం నిద్రలోనే మరణించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. జూలై 19, 1938న జన్మించిన డాక్టర్ నార్లికర్ తన ప్రాథమిక విద్యను బనారస్ హిందూ విశ్వవిద్యాలయర్‌లో పూర్తి చేశారు. తర్వాత ఉన్నత విద్యను కేంబ్రిడ్జ్‌లో పూర్తి చేశారు. ఆ తర్వాత టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (1972-1989)లో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు. విష్ణు నార్లికర్ నాయకత్వంలో సైద్ధాంతిక ఖగోళ భౌతిక శాస్త్ర సమూహాన్ని విస్తరించారు. ఇది క్రమంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. 1988లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ డాక్టర్ నార్లికర్‌ను ప్రతిపాదిత ఇంటర్ యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్‌ని స్థాపించడానికి వ్యవస్థాపక డైరెక్టర్‌గా ఆహ్వానించింది.

2003లో పదవీవిరమణ చేసేవరకు ఆయన డైరెక్టర్ పదవిలో కొనసాగారు. డాక్టర్ నార్లికర్‌కు 1965లో 26 ఏళ్లకు చిన్న వయసులోనే పద్మభూషణ్ లభించడం విశేషం. 2004లో ఆయనకు పద్మవిభూషణ్ లభించింది. 2011లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారమైన మహారాష్ట్ర భూషణ్‌ను ప్రదానం చేసింది. 2014లో భారతదేశపు ప్రముఖ సాహిత్య సంస్థ సాహిత్య అకాడమీ, ప్రాంతీయ భాష (మరాఠీ) రచనలో అత్యున్నత పురస్కారానికి ఆయన ఆత్మకథను ఎంపిక చేసింది.

# పంజాబ్ మూడు చెక్‌పోస్టులవద్ద బిఎస్ఎఫ్ బీటింగ్ రిట్రీట్ వేడుకలు




**ఛండీఘర్, మే 20:** భారత్‌పాకిస్థాన్‌లమధ్య నెలకొన్న ఉద్రిక్తతలకారణంగా నిలిపివేసిన బీటింగ్ రిట్రీట్ వేడుకలు మళ్లీ ప్రారంభం అయ్యాయి. మూడు జాయింట్ చెక్‌పోస్టులవద్ద కూడా కొనసాగినట్లు భారత్ ఆర్మీ తెలిపింది. పంజాబ్ ఫ్రాంటియర్‌లోని అమృత్‌సర్‌వద్ద అట్టారి, ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలా, ఫజిల్లాలోని సాద్‌కీ వద్ద ఈబీటింగ్ రిట్రీట్ వేడుకలు కేవలం మీడియా సిబ్బందికోసం నిర్వహించారు. ఇక సాధారణ ప్రజానీకం కూడా సందర్శించేందుకు ఈనెల 21వతేదీనుంచి అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కారణంగా బిఎస్ఎఫ్ అట్టారి సరిహద్దువద్ద ఈ బీటింగ్ వేడుకను నిలిపివేసింది. పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత రెండుదేశాలమధ్య అత్యంత తీవ్రస్థాయి ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఈ వేడుకలో బిఎస్ఎఫ్‌దళాలు పాకిస్తాన్ రేంజర్స్‌తో కరచాలనంచేయడం కానీ, ఇరువైపులా గేట్లు తెరవడం కానీ, పతాకాలను అవనతం చేయడం కానీ ఉండవని బిఎస్ఎఫ్ తెలిపింది. ప్రజాబాహుళ్యం లేకుండానే జెండాలను అవనతంచేస్తారు. ఈనెల 8వ తేదీనుంచి బిఎస్ఎఫ్ ఈ మూడు జాయింట్ చెక్‌పోస్టులవద్ద ప్రజల సందర్శనను రద్దుచేసింది. పంజాబ్ కేబినెట్‌మంత్రి కులదీనప్‌సింగ్ ధలివాల్ షాపూర్ సరిహద్దుపోస్టును సందర్శించి అజ్నాలావద్ద బిఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందిని కలిసి చర్చలుజరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా వారిపొలాల్లో పనులుచేసుకునేందుకు అనుమతించాలని కోరారు.

# ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్షం

## టిఎంసి ఎంపి యూసఫ్ పఠాన్ స్థానంలో అభిషేక్ బెనర్జీ



**కోల్‌కతా, మే 20:** ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు ఉద్దేశించిన ఏడు బృందాలు విదేశాలకు వెళ్తున్న సంగతి తెలిసిందే. అందులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి బహంపూర్‌కు ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న యూసఫ్ పఠాన్‌ను కేంద్రం ఎంపిక చేయడాన్ని ఆ పార్టీ తప్పుబట్టడంతో ఆయన ఈ బృందం నుంచి తప్పుకొన్నారు. ఈ నేపథ్యంలో యూసఫ్ స్థానంలో పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ఆ పార్టీ ఎంపిక చేసింది. దీనిపై టిఎంసి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో తమ పార్టీ తరఫున అభిషేక్‌ను ఎంపిక చేయడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బెంగాల్ దృఢ వైఖరిని ఆయన ప్రతిబింబించడమే కాకుండా.. ప్రపంచ దేశాల్లో భారత ప్రజల సమష్టి స్వరాన్ని వినిపిస్తారని తెలిపింది.

ప్రతినిధి బృందంలో యూసఫ్ పేరును చేర్చడంపై అభిషేక్ బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, దేశాన్ని రక్షించడం వంటి జాతీయ భద్రత విషయాలపై తమ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తుందని.. కానీ, తమను సంప్రదించకుండా పఠాన్‌ను దౌత్యబృందంలో చేర్చడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఒక పార్టీ ఎంపిని ఎంపిక చేసేటప్పుడు ఆ పార్టీతో సంప్రదింపులు జరపాలని కేంద్రానికి సూచించారు. ఈ వ్యాఖ్యలు చేసిన మరునాడే ఆయన పేరును పార్టీ తరఫున బృందంలో చేర్చడం గమనార్హం. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించింది.

ఇందులో భాగంగా 51 మంది నేతలు 7 బృందాలుగా విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ బృందాల్లో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, మాజీ ఎంపిలు, మంత్రులు దౌత్యవేత్తలు ఉన్నారు. ఒక్కో బృందంలో ఒక ముస్లిం నేతగాని, అధికారిగానీ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 51 మందిలో 31 మంది ఎన్డీయే నేతలు, 20 మంది ఎన్డీయేతర పార్టీల నేతలున్నారు. 'ఒకే లక్ష్యం..ఒకే సందేశం.. ఒకే భారత్' పేరుతో ఈ పర్యటనలు సాగనున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు..

## ఆ మార్గంలో చిక్కుకుపోయిన యాత్రికులు!

**డెహ్రాడూన్, మే 20:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్-మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితోపాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు. అయిదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్ మానస సరోవర్ యాత్రను ఈ యేడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి 10 బృందాలు సిక్కిం నాథులాపాస్ నుంచి ఈయాత్రకు తరలి వెళ్తాయి అని వెల్లడించింది.

యాత్ర కోసం దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్‌విధానంఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. గతేడాది రష్యాలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈక్రమంలోనే కైలాస్ మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు.

21-5Pg6exHMNWJQE.qxd:21-5Pg6exHMNWJQE.qxd 01/01/01 7:39 AM Page 1



# తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలి

## - సమ్మెకు దిగిన ఉక్కు కాంట్రాక్టు కార్మికులు

**గాజువాక,మే 20,ప్రభాతవార్త:** ఉక్కులో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకోవాలని, ఉక్కు ప్రైవేటికరణ ను ఆపాలంటూ విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం 6 గంటల షిఫ్టు కార్మికులు హాజరు కాలేదు. తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ హెచ్ఓడి డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో అఖిల పక్ష కార్మిక సంఘాల పిలుపుమేరకు జరిగిన సమ్మెలో సమ్మెతో చావో రేవో తేల్చు కోవాలని తెగబడిన కార్మిక సంఘాల నేతలను అదుపు చేసేందుకు పోలీసులు భారీగా మోహరించారు. ఉక్కు లోకి అడ్డదారిలో హాజరవుతున్న కార్మికులను అడ్డు కుంటున్నారన్న సాకుతో నలుగురు కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నేతలను స్టీల్ ప్లాంట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జోరు వానలో సైతం కార్మికులు లెక్క చేయకుండా సమ్మెలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ ముఖద్వారం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 1559వ రోజుకు చేరాయి. సమ్మె కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గాజువాక సౌత్ సబ్ డివిజన్ పోలీసులు భారీగా మోహరించారు. స్టీల్ ప్లాంట్ బి.సి గేటు, మెయిన్ గేటుల వద్ద భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా అ ఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్య నిరంకుశ వైఖరి పై మండి పడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, షాకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా దుయ్యపట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీ కరణ నుంచి కాపాడుకోవడం కార్మికుల జీవన్మరణ సమస్యగా మారిం దన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ దేశానికి ఆదాయాన్నిస్తూ లాభాలు అందిస్తుందని అందుకే ఈ ప్లాంట్ ను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని కేంద్రం చూస్తుందని మండిపడ్డారు. దేశంలోని అన్నికార్మికసంఘాల ఐక్యతతో ఉద్యమాన్నిఉదృతం చేస్తామని, పాలకుల నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మిక పోరాటం సాగుతుందన్నారు. జీవనోపాధిని మింగేస్తూ ఆర్థిక ఇబ్బందులను సృష్టించి కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయన్నారు.



మినీనాడు సభలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన నెట్టెం రఘురామ్‌ను ఘనంగా సన్మానిస్తున్న ఎంపి కేశినేని చిన్ని, ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# జగ్గయ్యపేట-నందిగామ ఇండస్ట్రియల్ క్లస్టర్ కాబోతోంది -మినీ మహానాడులో నేతల జోష్

## - అభివృద్ధిపై ఎలుగెత్తిన ఎంపి చిన్ని, ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు నియోజకవర్గాలు జగ్గయ్యపేట-నందిగామ ఇండస్ట్రియల్ క్లస్టర్ కాబోతోందని, వైకుంఠాపురం-అమరవతి మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణంతో రాజధానికి రోడ్డుమార్గంలో నందిగామ, జగ్గయ్యపేట దగ్గరవుతాయని పలువురు అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల శుభమస్తు వేడుకల మందిర ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పార్టీ పరిశీలకులు దొంతు చిన్నా, స్థానిక నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కన్నెబోయిన రామలక్ష్మి, ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాజ్యలక్ష్మి, కళావతి, అన్వర్, రాణి, జి సుధీర్‌బాబు, జి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పుట్టిన రోజు సందర్భంగా మినీమహానాడు సభలో భారీ కేక్‌కట్‌చేసి నేతలు, కార్యకర్తలు పంచిపెట్టారు. రఘురామ్ సమర్ధత, నాయకత్వ పటిమ గురించి పలువురు నాయకులు శ్లాఘించారు. మినీమహానాడు, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశాల్లో పాల్గొన్న ఎంపి చిన్ని మాట్లాడుతూ పోలంపల్లి ఎత్తిపోతల పథకం, కంచల వేదాద్రి ఎత్తిపోతల పథకం అభివృద్ధికి అడ్డువున్న సమస్యలు తొలగి రెండు నెలల్లో బడ్జెట్ విడుదల అవుతుందని, త్వరలో జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు అవుతుం దని ఇందుకు సంబం ధించి డిపిఆర్ కూడా సిద్ధమైందని శుభ వార్త తెలిపారు. పలు పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి కల్పనలు చేసేందుకు నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో రెండు వేల ఎకరాలకు సర్వే చేయటం జరిగిందని త్వరలో పెద్ద ఇండస్ట్రియల్ పార్కు రాబోతోందని అన్నారు. కొత్తగా పార్టీ కమిటీలకు ఎన్నికైన కార్యవర్గ నాయకులను, ఆయా కమిటీలను ఎంపి అభినందించారు. కాగా రఘురామ్ జన్మదినం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం అన్నక్యాంటీన్‌లో పేదలు, కార్మికులకు వితరణగా భోజనాలు వడ్డించారు. నేతలు స్థానిక జెడ్పి హైస్కూలులోని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ విక్షణా శిబిరాన్ని సందర్శించి క్రీడాకారులకు అవసరమైన కనీస సదుపాయాలు, వసతులు లేవని గ్రహించి వాటిని త్వరలోనే కల్పిస్తామని ఎంపి చిన్ని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి పద్మావతి నగర్‌లోని చెత్తడంపింగ్ యార్డును ఎంపి, ఎమ్మెల్యే సందర్శించారు. సిఎస్ఆర్ నిధులతో రెండు నెలల్లో డంపింగ్ యార్డును ఆధునాతనంగాతీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని ఎంపి హామీ ఇచ్చారు. విజయవాడ రోడ్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటుకు జరుగుతన్న పనులను పరిశీలించారు.

# పిడుగుపాటుకు తండ్రి మృతి, కుమారుడికి తీవ్ర గాయాలు

**శ్రీకాకుళం, మే 20 (ప్రభాతవార్త ప్రతినిధి ) :** జిల్లా కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. బలగ బుచ్చిపేట గ్రామానికి చెందిన గేదెల రాజారావు, ఆయన కుమారుడు నాగావళి నది తీరాన ఉండగా పిడుగుపాటుకు గురయ్యారు. ఈ దుర్ఘటనలో తండ్రి రాజారావు అక్కడికక్కడే మృతి చెందగా, కుమారుడు నాగర్జునకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి నాగార్జునను మెరుగైన చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# కరెంటు స్తంభం కూలడంతో వ్యక్తి మృతి

**కావలి (నెల్లూరు), మే 20, ప్రభాతవార్త :** కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులో కరెంటుస్తంభం కూలడంతో మద్దెల వెంకటేష్(32) మంగళవారం మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయగిరి రోడ్డులో సుబ్బారావు చికెన్‌పకోడి బండికి నీడ కల్పించేందుకు ఆయన స్నేహితుడు మద్దెల వెంకటేష్ అక్కడికి వెళ్లాడు. అక్కడ ఉన్న కరెంటు స్తంభానికి పట్ట కడుతుండగా సపోర్ట్‌గా ఉన్న మరోస్తంభం వెంకటేష్‌పై కూలిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కావలి బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన బైక్ మెకానిక్ మద్దెల వెంకటేష్‌కు భార్య మౌనిక, కూతురు, కొడుకు ఉన్నారు. దీంతో ఈ పేద కుటుంబం



రోడ్డున పడింది. ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంఘటన ప్రదేశాన్ని టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు, పోలీసులు సందర్శించారు. టిడిపి నేతలు కూడా పాల్గొన్నారు.

# బేబీ కిట్ల పంపిణీ పునరుద్ధరణ - రూ.51 కోట్లు మంజూరు

**విజయవాడ,మే 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీ పథకాన్ని పునరుద్దరిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వంలో అర్థంతరంగా నిలిపివేసిన ఈ పథకం కోసం రూ.51.14 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు పేర్కొన్నారు. ఒక్కో కిట్‌కు రూ.1,410 వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ పథకం




పునరుద్దరణ ద్వారా సుమారు 4 లక్షల మంది తల్లులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కిట్‌లో 11 వస్తువులు...దోమతెర,బేబీ బెడ్,డ్రెస్,టవల్స్,వాషబుల్ న్యాప్‌కిన్స్,200 గ్రాముల పౌడర్(జాన్సన్),100 గ్రాముల షాంపు (జాన్సన్) ఉన్నాయి. ప్రభుత్వాసుపత్రిలో జన్మించే ప్రతి శిశువుకూ ఉపయోగపడే వస్తువులతో ఉండే ఈ కిట్లను తల్లులకు పంపిణీ చేయడాన్ని 2016 జులై 1న టిడిపి ప్రభుత్వం ప్రారంభించింది. దీనిని వైకాపా ప్రభుత్వం 2021లో నిలిపేసింది.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పురుడు పోసుకున్న గర్భిణులకు ఈ ఎన్టీఆర్ బేబీ కిట్లను అందించనున్నారు. ఈ బేబీ కిట్‌లో మొత్తం 11 రకాల వస్తువులు ఉంటాయి. దోమల నుంచి రక్షణకు ఒక దోమ తెరతో కూడిన బెడ్, దోమతెర, రెండేసి టవల్స్, డ్రెస్సులు, ఉతుక్కోవడానికి వీలుగా ఉండే న్యాప్‌కిన్లు, జాన్సన్ కంపెనీకి చెందిన 200 గ్రాముల బేబీ పౌడర్ ఒకటి, 100 ఎంఎల్ ఒక షాంపూ (జాన్సన్), 200 ఎంఎల్ నూనె, 2 సబ్బులు, సబ్బు బాక్సు, గిలకను ఈ కిట్‌తో పాటు ఇస్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి వచ్చి డిశ్చార్జి అయ్యే సమయంలో తల్లులకు ఫ్రీగా ఈ కిట్లను అందించనున్నారు. ఈ కిట్లను పంపిణీ చేయడాన్ని తొలుత 2016 జులై 1వ తేదీన నాటి టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. తరువాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2021లో నిలిపేసింది. ఆగిన పథకాన్ని తాజాగా కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధులు సైతం విడుదల చేశారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి

**బిట్రగుంట (నెల్లూరు), మే 20, ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కొడవలూరు పడుగుపాడు రైల్వే స్టేషన్ ల మధ్య దిగువ లైన్ లో కె ఎమ్.నెం 184/28-30 పోస్టుల మధ్య గుర్తు తెలియని సుమారు 40-45 సంవత్సరాల వయస్సు కలిగిన మగ వ్యక్తి రైలు కింద పడి మరణించడం జరిగిందని రైల్వే పోలీస్ లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి కాషాయం రంగు నిండు చేతుల చొక్కా, పసుపు, మెరూన్ రంగుల లుంగీ ధరించి ఉన్నాడని, సదరు వ్యక్తి పొట్టపై నిలువుగా గతంలో చేయబడిన ఆపరేషన్ మార్క్ ఉందన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తరలించి కేసును కావలి జిఆర్‌పి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కావలి జిఆర్‌పి పోలీసులను సంప్రదించాలని కోరారు..



మాడపాటి అతిథి గృహం రికార్డులు పరిశీలిస్తున్న ఇఓ

# శ్రీశైలం జలాశయంను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం



డ్యాం ప్లంజుపుల్‌ను పరిశీలిస్తున్న బృందం

**శ్రీశైలంప్రాజెక్టు,మే20,ప్రభాతవార్త** శ్రీశైలం జలాశయంను పరిశీలించేందుకు మంగళవారం నాడు పూణే నుండి సి.డబ్యూ.పి. ఆర్.ఎస్.కు చెందిన హనుమాన్‌రఫాయ్, సన్‌జయ్ అబురిల్,మహేశ్వర్‌సింగ్ బిస్తా,జి.డి.నాయుడు, సునిల్ జైపాల్ అను 6 మంది శాస్త్రవేత్తల బృందం డ్యాం వద్దకు చేరుకున్నారు.వీరికి శ్రీశైలం డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు.తదుపరి బృందం సభ్యులు డ్యాం వ్యూపాయింటు వద్ద పవర్ పాయింటు ప్రజేంటేషన్ ద్వారా వివరాలను అడిగి తెలుసున్నారు. తదుపరి డ్యాం ప్లంజుపూల్‌కు సమీపంలోకి చేరుకొని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసారు.శ్రీశైలం డ్యాంకు పడిన ప్లంజుపుల్ గుంతపై గత మాసంలో డ్యాం సేప్టి బృందం ఎన్.డి.ఎస్.ఏ చైర్మన్ అనిల్‌జైన్(న్యూడిల్లి)వారు శ్రీశైలం డ్యాం సిఈ కబిర్‌బాషా నేతృత్వంలో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.ఈ క్రమంలోనే శ్రీశైలం డ్యాంకు పొంచిఉన్నా ప్రమాదం,ఏర్పడిన ప్లంజుపుల్ గుంతపై అధ్యయనం చేస్తున్న అధికారులు పలు నివేదికలను ప్రభుత్వంకు అందజేయడం జరిగింది.డ్యాంకు నిపుణులు సూచించిన మేరకు మరమత్తు పనులను చేపట్టేందుకు ఇప్పటికే ఏపి ప్రభుత్వం జాతీయ డ్యాం సేప్టి అథారిటీ హెచ్చరికలతో శ్రీశైలం రక్షణ పనులకు టెండర్ల ఉత్తరు వ్రులు జారి చేస్తూ రూ.25.65 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారి చేయడం జరిగింది.

# ప్రముఖ పారిశ్రామికవేత్త పర్వతనేని రత్నకుమార్ హఠాన్మరణం



**జగ్గయ్యపేట, మే 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన పర్వతనేని రత్నకుమార్ (65) మంగళవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ బస్సుల నిర్వహణలో నాలుగు దశాబ్దాలకు పైగా వ్యాపారంలో పేరు పొందిన రత్నకుమార్ జిల్లాలోని పలు ప్రాంతాల వారికి సుపరిచితులు. ఆయన సోదరి హనుమంతు రత్నకుమారి జగ్గయ్యపేట నగర పంచాయితీ తొలి చైర్‌పర్సన్‌గా రెండు దశాబ్దాల క్రితం పట్టణాన్ని పరిపాలించారు. కాగా రత్నకుమార్ మరణం పట్ల జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పలువురు ప్రముఖులు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియపర్చారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెకు,మే20,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను మంగళవారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ వారు కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్ధం శ్రీశైలంకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం.శ్రీనివాసరావు,ఆలయ అధికారులు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండితులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ అధికారులు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.

# 22నహనుమజ్జయంతి ప్రత్యేక పూజలు

**ఇంద్రకీలాద్రి, మే 20, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 22న హనుమజ్జయంతి సందర్భంగా ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. మెట్లమార్గంలోని క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ ఆంజేయస్వామివారికి అభిషేకాదులు, నాగవల్లీ దళార్చన తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొన్నారన్నారు. దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే భక్తులు విడిది చేయడానికి వీలుగా మాడపాటి అతిథి గృహంలో సౌకర్యాలు పెంచాలని ఇఓ వికె శీనా నాయక్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. మంగళవారం ఆయన మాడపాటి అతిథి గృహం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్న పాటి రిపేర్లు వెంటనే చేయాలన్నారు. రిజర్వేషన్ విధానం పరిశీలించారు. అనంతరం గుణదలలోని దేవస్థానం స్టాఫ్ క్వార్టర్స్‌ను పరిశీలించారు. అక్కడ ఎన్ని నివాసాలున్నాయి, సిబ్బంది ఎంతమంది నివాసముంటున్నారని తెలుసుకున్నారు. ఖరీదైన ఈ ఆలయభూమి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# విజయవాడ - కర్నూలు నూతన విమాన సర్వీసులకు శ్రీకారం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం , మే 20 ( ప్రభాతవార్త ప్రతినిధి ) :** జూలై 2వ తేదీ నుంచి విజయవాడ కర్నూలు విజయవాడ మధ్య నూతన ఇండిగో విమాన సర్వీసులు ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు . ప్రతి సోమవారం, బుధవారం , శుక్రవారం ఈ విమానాలు నడుపబోతున్నట్టు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అమరావతిని రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలును అనుసంధానం చేస్తూ ఈ కొత్త మార్గం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతీయ ప్రయాణ అవసరాలను తీర్చడమే కాకుండా, అంతర్ రాష్ట్ర విమాన కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రూపొందించామని, రాష్ట్ర ప్రజలకు విమాన ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. విద్య, వ్యాపారం, ప్రభుత్వ అవసరాల నిమిత్తం ప్రాంతీయంగా ప్రయాణించే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందన్నారు.

# విశాఖ నగర డిప్యూటీ మేయరుగా దల్లి గోవిందరాజు

## - విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్‌అశోక్

**విశాఖపట్నం మే 20, ప్రభాతవార్త** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా కార్పొరేటర్ దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, అదనపు మెజిస్ట్రేట్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక మంగళవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ మే 19వ తేదీ డిప్యూటీ మేయర్ ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం జివిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో సభ్యులు సమావేశం అయినప్పటికీ క్వారమ్ లేకపోవడం వలన డిప్యూటీ మేయర్ ఎన్నిక మే 20వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు వాయిదా వేసామని తెలిపారు. 20వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశ మందిరం లో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిప్యూటీ మేయర్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జీవీఎంసీ మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బిఫారమ్ టికెట్ 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరాజు సమర్పించారని, దల్లి గోవిందరాజు ను డిప్యూటీ మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 59 మంది హాజరు కాగా డిప్యూటీ మేయర్ ఎన్నికకు సరిపోయిన క్వారమ్ ఉన్నందున మరో అభ్యర్థి పోటీలో లేనందున డిప్యూటీ మేయర్ గా దల్లి గోవిందరాజు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం డిప్యూటీ మేయరు గా దల్లి గోవిందరాజు చే ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామక్రిష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన డిప్యూటీ మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కళ్యాణదుర్గం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మే 20 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కార్యకర్తలు ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి కళ్యాణదుర్గం అభివృద్ధి కోరుతూ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరి రుణం తీర్చుకునేలా కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త తలెత్తుకొని తిరిగేలా పాటుపడతానని, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ప్రజా వేదికలో నిర్వహించిన మినీ మహానాడుకు కళ్యాణ్ దుర్గం రూరల్ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేశులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం నియోజకవర్గం అయిన కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకాన్ని హామీ ఇచ్చిన మేరకు రెండు వందల శాతం పూర్తి చేస్తానని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ప్రతిపక్షాల విమర్శలకు తాను వెనుకడుగు వేసేది లేదని ఇచ్చిన మాట నెలివేచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా తిమ్మసముద్రం వద్ద 1110 ఎకరాల ఏపీఐఐసీ ప్రభుత్వ భూమిలో పరిశ్రమల స్థాపనకు ఇటీవల శంకుస్థాపన చేశానని 35 కోట్లతో టమోటా మామిడి ప్రాసెసింగ్ యూనిట్లతో అభివృద్ధికి బాటలో వేయనున్నట్లు తెలిపారు. మిల్ట్రీ ఇండస్ట్రీ కూడా రాబోతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా చిన్నచిన్న కుటీర పరిశ్రమలతో మొదలుకొని మధ్యతరగతి పరిశ్రమల దాకా గ్రామీణ యువతరం విద్యావంతులు యువ పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించేందుకు కూడా ఆహ్వానిస్తున్నామని, ఇలాంటి వారికి అవసరమైన ప్రోత్సాహ సహాయం అందజేస్తామని తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని ఇప్పటికే గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పలు రోడ్లను జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేయించి పనులు పరమయ్యాయని మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రతి రోడ్డును అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. కంబదూరు పేరూరు రోడ్డు నిర్మాణంలో జాప్యం జరగడంతో టెండర్లు రద్దు అయ్యే సందర్భంలో కాంట్రాక్టర్ సుమారు ఐదు కోట్ల నష్టం వస్తుందని పనులు చేయడానికి ముందుకు రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఒప్పించి నష్టాల్లో తాను కూడా పాలు పంచుకుంటానని భరోసా ఇచ్చి రోడ్డు పనిని ప్రారంభించిన విషయాన్ని హర్షధ్వనాల మధ్య వివరించారు. కరువు జిల్లా అనంతపురంలో స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి పేదలకు వరమని ఆ సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎస్ సి ఆర్ ఏ నిధుల మంజూరును నిలిపివేసిన సంఘటనకు గత సంవత్సరమే స్పందించి కేంద్ర హోం మంత్రి అమిస్తా దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చేసిన కృషిని వివరించారు.

# బంగారం గొలుసు దొంగలను పట్టుకొన్న పోలీసులు

## - మత్తు పదార్థాల విక్రేతలపై ఉక్కుపాదం

**చౌడేపల్లి (చిత్తూరు జిల్లా), మే 20 ప్రభాతవార్త** మహిళల మెడలో బంగారం గొలుసులు అపహరించే గరుడుకట్టిన నేరస్తులను పోలీసులు పన్నాగం పన్ని మరీ పట్టుకొన్నారు. దీంతో పలమనేరు డీఎస్పీ డేగల ప్రభాకర్ వారికి రివార్డులందించారు. నిందితులను కోర్టుకు తరలించారు. డిఎస్పీ డేగల ప్రభాకర్ కథనం మేరకు...అంతర్ జిల్లాల్లోని బంగారం గొలుసులు ధరించిన మహిళలను లక్ష్యాలుగా చేసుకొన్న ఇద్దరు వ్యక్తులు వారి మెడలోంచి గొలుసులను అపహరిస్తూ వున్నారు. అన్నమయ్య జిల్లాలోని గాలీవీడు, పెద్దమండెం, చిన్నమండెం, నిమ్మనపల్లి, చిత్తూరు జిల్లాలోని సోమల, గంగవరం మండలాల్లో గత 3నెలలుగా మహిళల మెడల్లోంచి బంగారం గొలుసులు అపహరణకు గురవుతున్నాయి. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాలతో పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో పుంగనూరు రూరల్(చౌడేపల్లి) సిఐ రాంభూపాల్ పర్యవేక్షణలో సోమల ఎస్ఐ శివశంకర్, పలమనేరు ఐడి పార్టీ ఎఎస్ఐ శ్రీనివాసులు, యల్లప్ప, అల్లావుద్దీన్, శశిధర్‌లు రంగంలో దిగారు. అనతి కాలంలోనే కేసు చేధించారు.

# అనంతపురం అర్బన్ మినీ మహానాడులో గందరగోళం

## టిడిపి ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వెంకటేశులు ఆత్మహత్యాయత్నం

**అనంతపురం, మే 20, (ప్రభాత వార్త బ్యూరో)** అనంతపురం అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. స్థానిక ఎం వై ఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గం మినీ మహానాడు కార్యక్రమంలో అనంతపురం నగర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశులు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఇతర నాయకులు సమావేశానికి హాజరయ్యారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నోసార్లు ఎమ్మెల్యేలు కలిసినా ఎమ్మెల్యే తనను పట్టించుకోలేదని కారణంతో వెంకటేశులు సమావేశం మధ్యలోనే పురుగుమందు సేవించడం నాయకులు కార్యకర్తలు ఆందోళనకు గురయ్యారు. వెంకటేశులు ను వెంటనే టిడిపి కార్యకర్తలు ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స నిర్వహించారు.అనంతపురం నగరంలోని కమ్మ భవన్ లో జరిగిన అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో ఆత్మహత్యాయత్నం చేసిన టిడిపి కార్యకర్త వెంకటేష్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరామర్శించారు. ఎస్సీ సెల్ విభాగానికి చెందిన వెంకటేష్ క్షణికావేశంలో విష ద్రావకం తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్నట్లు,అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు టిడిపి వర్గాలు చెబుతున్నా యి .అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మినీ మహానాడు కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి, అలాగే సవేరా ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్ ను పరామర్శించారు. ఎందుకు ఈ సంఘటన జరిగిందన్న వివరాలు ఆరా తీశారు. అలాగే వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి కూడా వైద్యులునడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## - హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని హోం మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. దక్షిణ కోస్తా,సీమ మీదుగా నైరుతి,బంగాళాఖాతం, ఆగ్నేయ బంగాళాఖాతం లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్ర,రాయలసీమ మీదూ ఆవరించి ఉంది.

దీని ప్రభావంతో రెండు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది,. దక్షిణకోస్తా,రాయలసీమ జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు,కోస్తాంధ్ర జిల్లాల్లో గంటకు 50 నుండి 60 కి.మీల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. మరోవైపు కొన్ని ప్రాంతాలలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## 23న యువత శ్రేయస్సుపై ప్రత్యేక కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 20,ప్రభాతవార్త : వర్సిటీలో ఈనెల 23న సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వర్సిటీ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తి రావు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లోని యువత శ్రేయస్సు అనే అంశంపై నిర్వహిం_న్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఏఎస్ అధికారిణి ఏ.సూర్యకుమారి హాజరుకానున్నారు.గౌరవఅతిథిగా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,నేషనల్ హెల్త్ మిషన్,ఏపీడీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.గణపతిరావు,ఉన్నత విద్యామండలి వైస్ చైర్ పర్సన్ ఉమామహేశ్వరీదేవి సెస్ డైరెక్టర్ రేవతి తదితరులు కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## అవగాహన...లో జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం

గుంటూరు కల్చరల్,మే 20,ప్రభాతవార్త : నాగరికత వెల్లివిరిసిన నేటి ప్రపంచంలో మనుషుల రక్తం తాగే ఉగ్రవాద మూకలు ఆటవిక మానవులకంటే వికృతంగా,క్రూరంగా ప్రవర్తించడం మానవత్వానికే మాయని మచ్చ అని ఉగ్రవాదం అత్యంత క్రూరమైన ఆటవిక చర్య అని అవగాహన సంస్థ




ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భారతదేశానికి విషమ సమస్యగా మారిన ఉగ్రవాం అన్న అంశంపై పాల్గొన్నవారు మాట్లాడారు.కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసి అధికారి లూకాల మురళీకృష్ణ మాట్లాడుతూ ఉక్రెయిన్ రష్యాయుద్ధం ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తుంటే మరొక పక్క ఇజ్రాయేల్ హమాస్ దాడులు గాజాను రక్తసిక్తం చేస్తున్నాయని పాక్ ప్రేరణతో భారత్‌లో సీమాఉగ్రవాదం ప్రబలి అమాయకులు కాల్చిచంపబడుతున్నారన్నారు.చర్చలో రాజ్యాంగ చర్చా వేదిక కన్వీనర్ అవధానుల హరి, చంద్రయ్య,మల్లేశ్వరరావు,తదితరులు ప్రసంగించారు.

## నీటిపారుదల,డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మతుల పనులను వేగవంతం చేయాలి

బాపట్ల,మే20,ప్రభాతవార్త: నల్లమడ వాగు విస్తరణకు కావల్సిన భూమి కొరకు ప్రతిపాధనలు తయారుల చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.బాపట్ల జిల్లాలో నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మత్తుల పనులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మంగళవారం తనిఖీ చేశారు. తొలుత జిల్లెలమూడి గ్రామంలోని నల్లమడ వాగులో కోతకు గురైన కరకట్ట ప్రాంతాన్ని శాసన సభ్యులు



నరేంద్ర వర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్లమడ వాగులో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని,వాగు విస్తీర్ణం పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. నల్లమడ వాగు విస్తీర్ణతకు కావలసిన భూమి కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని బాపట్ల, రెవెన్యూ డివిజన్ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లాకు నీటి సరఫరా చేసే పి టి ఛానల్ ను వారు తనిఖీ చేసి ఛానల్ నుండి నీటి సరఫరా నిలువుదల చేయడం వలన ఛానల్లోని ఇసుక మెటలను తొలగించాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్ల కు చెందిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లోని పూడికలను తొలగించి, ట్యాంక్ యొక్క విస్తీర్ణాన్ని పెంచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలన్నారు.దానికి సంబంధించి ప్రతిపాదన తయారు చేయాలని నీటిపారుదల శాఖ ఎస్.ఈ కి జిల్లా కలెక్టర్ సూచించారు. బాపట్లకు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి నీటి సరఫరాను 35 రోజులు నుండి 60 రోజులకు పెంచాలన్నారు. తదుపరి నరసాయపాలెంలోని చెరుకూరు ట్యాంక్ చానల్లోని గుర్రపుటెక్క, తూటుకాడ తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు ప్రారంభించారు. నర్సాయపాలెం పంచాయితీ ప్రజలు వారి పంచాయితీలోని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీలో చెత్త సేకరణ విషయమై వారు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నర్సాయపాలెం పంచాయతీ సెక్రెటరీ రాజును జిల్లా కలెక్టర్ చెత్త సేకరణ విషయమై ప్రశ్నించారు. ప్రతి ఇంటిలో తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి చెత్తను సేకరించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లో పడేవేయాలని, ఎక్కడపడితే అక్కడ పడవేసినట్లయితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖలో మంజూరైన పనులన్నింటినీ ఏకకాలంలో యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన కాలంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటరత్నం, డ్రైనేజీ శాఖ ఈ. ఈ మురళీకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ సలీమా, నీటిపారుదల శాఖ మరియు డ్రైనేజీ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితిలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి


కర్లపాలెం,మే20,ప్రభాతవార్త: గ్రామాల్లో ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైన వాటిని ఎదుర్కోటానికి ప్రభుత్వ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలియజేశారు మంగళవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి పెద గొల్లపాలెం నర్రావారిపాలెం కట్టావాద గ్రామాల్లో ఆయన పర్యటించారు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తుఫాన్ షెల్టర్లను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు వెంటనే వాటికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని చుట్టూ ఉన్న పిచ్చి



మొక్కలను తొలగించాలని ఆయన ఆదేశించారు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదురుకోవడానికి సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు ఆయన వెంట ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు కార్యదర్శి షమీర్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా నల్లమోతువారిపాలె గ్రామ దేవత శ్రీ పెద్దింటమ్మ తల్లి కొలుపులు

కర్లపాలెం,మే20,ప్రభాతవార్త: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని గ్రామ దేవత శ్రీ పెద్దింటమ్మ తల్లి కొలుపులను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు, జనసేన పార్టీ బాపట్ల సమన్వయకర్త నామన శిమన్నారాయన లు పెద్దింటమ్మ తల్లి ని దర్శించుకొని పూజలు చేశారు.నరేంద్రవర్మరాజు ను గ్రామస్తులు పూలమాలలు,



సాలువతో ఘనంగా సన్మానించారు ఆలయం గ్రామసు_లు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుంటా రత్నబాబు,మాడా శ్రీనివాసరావు, సూరినేని మురళీకృష్ణ, మర్రి అశోక్,గరిగంటి శ్రీనివాసరావు, గుర్రాల అప్పారావు, తాండ్ర శ్రీనివాసరావు,తోట ఏసురాజు,ఏమినేని తిరుపతయ్య,సోమా శేషయ్య,దొడ్డా వెంకట రామారావు,డెంకేన రామారావు,బీసాబత్తుని వెంకటేశ్వర్లు,ఇక్కుర్తి నాగఅంజనేయులు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఇక సర్వ్ గా జెన్ జడ్ ఆన్లైన్‌స్టోర్

విజయవాడ, మే 20, ప్రభాతవార్త : తమ నెక్స్ట్ జెన్ స్టోర్ ను ఇప్పుడు సర్వ్, టివిడిషింగగ్ ఔట్‌స్టైల్ పేరిట మళ్ళీ ప్రారంభించినట్లు అమేజాన్ ఫ్యాషన్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. తమను తాము ఆత్మవిశ్వాసంతో, స్టైల్‌గా, ఆకట్టుకునేలా, ఆకర్షణీయంగా వుండేట్లు భావించేలా ప్రెజెంట్ చేసుకోడానికి సర్వ్ పదం ఆకట్టుకుంటుందన్నారు.

## సోని ఇండియా నుండి బ్రావియా కొత్త టివి సిరీస్

విజయవాడ, మే 20, ప్రభాతవార్త : సోనీ ఇండియా కొత్త టెలివిజన్ శకాన్ని ఆవిష్కరించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. 108, 126, 139, 164, 189 సెం.మీలతో లభ్యమయ్యే 4కె అల్ట్రా హెచ్‌డి ఎలీ ్యడీడిస్ప్లే సాంకేతికతతో కూడిన బ్రావియా 2 2 సిరీస్ గూగుల్ టివితో అనుసంధానించవచ్చని, విస్తృత శ్రేణి యాప్‌లతో, స్ట్రీమింగ్ సేవలతో, లైవ్‌టివి చానెళ్ళను సులభంగా యాక్సెస్ చేయొచ్చన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం

బాపట్ల,మే20,ప్రభాతవార్త: ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలు మరింత పెరగాలి, ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఇసుక రేవుల వద్ద అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేని వాహనాలు రేవు నుంచి బయటకు వెళ్లరాదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూన్ నెల నుంచి ఇసుక తవ్వకాల నిషేధం అమలులోకి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రేవు నుంచి వాహనాలు వెళ్లే రహదారులను తొలగించాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేయాలన్నారు. ఆ వాహనాలను వెంటనే విడిచిపెట్టకుండా భారీగా జరిమానాలు విధించాలన్నారు. మరోసారి అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 2021 నుంచి 2024 సంవత్సరం వరకు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఏపీసాక్ నివేదిక ఆధారంగా జెపి వెంచర్స్ ఏజెన్సీకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.ప్రజల అవసరాల మేరకు ఇసుక రేవును నూతనంగా గుర్తించామన్నారు.జువ్వలపాలెం2 ఇసుక రేవులో ఇసుక లభ్యత ఉందన్నారు. ఇక్కడ ఇసుక వినియోగం కొరకు జిల్లాస్థాయి కమిటీ తీర్మానించి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు ప్రకటించారు. జువ్వలపాలెం2 రేవులో 24.9 హెక్టార్లలో ఇసుక లభ్యత అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేవరకు ఇసుక అక్రమ తవ్వకాలు



జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం భట్టిప్రోలు ఇసుక రేవులో 12 వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందన్నారు. అలాగే గాజుల్లంక ఇసుక రేవులో 19వేల మెట్రిక్ టన్నుల లభ్యత ఉందన్నారు. ప్రజల అవసరాల కొరకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా మైన్స్ ఏడి రాజేష్, డిటిఓ పరంధామ రెడ్డి, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి రాఘవేంద్రరావు, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతికి ఏర్పాట్లు పూర్తి

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: పురపాలక సంఘ పరిధిలోని పాత పొన్నూరులో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవాలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిటి నిర్వాహకులు తెలిపారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి విశేషాభిషేకాలు, అర్చనలు, అలంకరణలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా లక్ష మల్లెలార్చన, లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటి నిర్వాహకులు కోరారు.



హనుమజ్జయంతిని పురస్కరించుకొని దేవాలయాన్ని వివిధ రకాల రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. విద్యుద్ధీకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

## ఉద్యోగుల సంక్షేమానికి సంగం పెద్ద పీట

### -సంగం డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ గోపాలకృష్ణన్

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: సంగం డెయిరీ పాడి రైతుల, పశువుల సంక్షేమంతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి కూడా పెద్ద పీట వేస్తుందని సంగం డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ గోపాలకృష్ణన్ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సంగం డెయిరీ అధ్వర్యంలో సంగం డెయిరీ ఉద్యోగుల పిల్లల భవిష్యత్తు, విద్య, ఉద్యోగావకాశాలకు సంబంధించి కెరీర్ గైడెన్స్




వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణన్ మాట్లాడుతూ సంగం డెయిరీ ఉద్యోగుల పిల్లలు సరైన కెరీర్, విద్యానిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడాలనే ఉద్దేశంతోనే ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు చెప్పారు. మెంటోరియా, ముంబై వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి కళాశాల విద్యార్థుల కోసం రూపొందించబడిందన్నారు.పిల్లల భవిష్యత్తుకు సంబంధించి కెరీర్ నిర్ణయాల ప్రాముఖ్యతలు, సంక్లిష్ట, వివిధ రంగాలలో అందుబాటులో ఉన్న కెరీర్ ఎంపిక గురించి, టెక్నాలజీ, ఎ1, పనిలో దాని ప్రభావము, కొత్త విద్యావిధానము, కెరీర్ ఎంపికలపై దాని ప్రభావం, ఇలా మరెన్నో రంగాల గురించి వివరించారు. 13-21వయస్సు కలిగి ఉన్న, 8వ తరగతి నుంచి పై చదువులు చదువుతున్న 200మంది విద్యార్థులు, 150మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిఈఓ అనిల్‌కుమార్, సంగం డెయిరీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు -అర్బన్ సిఐ లావూరి వీరానాయక్

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ హెచ్చరించారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మైనర్లు వాహనాలు నడపడాన్ని, అదీ



ట్రిపుల్ రైడింగ్ చేయడాన్ని గుర్తించి, వారిని ఆపారు. మైనర్ల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదం జరిగాక అందరం బాధపడాల్సి వస్తుందన్నారు. అందుకని తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలన్నారు. అందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వాహనాలను నడిపేవారు తప్పని సరిగా అందుకు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడిపిన మైనర్ల తల్లిదండ్రుల నుంచి జరిమానా వసూలు చేశారు. మళ్ళీ ఇలాంటి తప్పిదం చేస్తే ఈసారి కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

## 23న నాగపూర్ 'తాజ్' బాబా మహా దివ్య అన్న సమారాధన

ఎ కొండూరు, మే 20, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని నాగపూర్ షరీఫ్‌లో వేంచేసి వున్న హజర్ హజరత్ సయ్యద్ బాబా తాజుద్దీన్ తాజువ ఔలియ మహాత్ముల వారి చబ్బీస్ ధార్మిక కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె-ఎ-బాగ్దాద్‌లో ఈనెల 23న శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గా పీఠాధిపతి బాబా ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ ఫాతాజ్ ఖాదరీ బాబా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా దర్బార్ అండ్ దర్గాకు వచ్చే వేలాదిమంది అతావుల్లా బాబా భక్తులకు శుక్రవారం రాత్రి మమా దివ్య అన్న సమారాధన కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఖాజీబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో జాఫర్ సాదక్, బాగ్దాద్, తాజ్ ఖాదర్ బాబు దర్గా అండ్ దర్బార్ పాల్గొన్నారు.



## విశాఖ ఉక్కుపై ప్రభుత్వాలు దాగుడు మూతలు ఆపాలి

### -కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: ఆంధ్రుల ఆత్మగౌరవ సంపద అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాగుడుమూతలు ఆపాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. ఉక్కు కార్మాగారంపై నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, సంస్థలోని ఉద్యోగుల పట్ల యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ గత కొద్ది నెలలుగా అక్కడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక నిరసన దీక్షలను బట్టుదాఖలు చేస్తూ యాజమాన్యం



తప్పు చేస్తోందన్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు విశాఖ ఉక్కు పరిశ్రమ, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ప్రైవేటీకరణ, అందులోని కార్మికుల అక్రమ తొలగింపులో కేంద్ర, రాష్ట్రంలో ఉన్న కూటమి పార్టీలదేకాక గత ఐదేళ్ళు అనైతిక పొత్తు పెట్టుకొని మోదీ దత్తపుత్రుడిలా వ్యవహరించిన జగన్‌ది కూడా అని అన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన, వైసీపి పార్టీలలో చిత్తశుద్ధి లేకపోవడంతో విశాఖ ఉక్కుపై కేంద్రం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఉక్కు కర్మాగారంపై పోరాటం చేస్తుందన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పలు దఫాలుగా నిరసనలు, పోరాటాలు తెలియజేయడం జరిగిందన్నారు. ప్లాంట్ పరిరక్షణ, కార్మికులకు న్యాయ సాధనకై నినదించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న మూడువేలకుపైగా కార్మికులకు రాత్రికి రాత్రే తొలగించడం అనైతికమని, అప్రజాస్వామికమన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ ఆంధ్రుల హక్కు అయిన విశాఖ హక్కును కాపాడుకోనేందుకు ముందుకు రావాలని దిలీప్ కోరారు.

## సైనికులకు అండగా నిలవాలి-తహశీల్దార్ శ్రీనివాసశర్మ

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: మన దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న మన సైనికులకు ప్రతి ఒక్కరూ అండగా నివాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ శ్రీనివాసశర్మ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన సింధూర్ ఆపరేషన్ విజయవంతం అయిన నేపథ్యంలో కూటమి ఆధ్వర్యంలో



తిరంగా ర్యాలీ నిర్వహించారు. చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మూట్లూరు రోడ్డులోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసశర్మ మాట్లాడుతూ భారత్ చాలా శక్తివంతమైన దేశమన్నారు. పాకిస్థాన్ కవ్వింపు చర్యలను భారత్ ధీటుగా ఎదుర్కొందన్నారు. భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం చేతులు ముడుచుకోక తప్పలేదన్నారు. భారత్-పాక్ సరిహద్దులో కంటిమీద నిద్ర లేకుండా మన సైనికులు కాపాలా ఉండడం వల్లే మనమంతా ప్రశాంతంగా జీవిస్తున్నామన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సైనికుల త్యాగాలను మరవకూడదన్నారు. అనంతరం సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,జెఎస్పీ పార్టీల మండలాధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, శ్రీరామచంద్రమూర్తి, చందు శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## 31న కౌలు వేలం పాటలు

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: చుండూరు మండల పరిధిలోని చినపరిమి గ్రామంలో వేంచేసియున్న శ్రీరామలింగేశ్వరస్వామివారి దేవస్థానానికి సంబంధించిన మాగాని భూమికి కౌలు వేలం పాటలను ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఈమని అశోక్‌రెడ్డి తెలిపారు. 2025-26నుంచి 2027-28 వరకు మూడు సంవత్సరాలు కౌలు చేసుకొనేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చినపరిమి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం వద్ద నిర్వహించనున్నట్లు చెప్పారు. హెచ్చుపాటదారుడు పాట అయిన వెంటనే పాట మొత్తము చెల్లించాలన్నారు. పూర్తి వివరాల కోసం దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని అశోక్‌రెడ్డి కోరారు.



## నైపుణ్యాల మెరుగుకు చదరంగం ఆట దోహదం

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు

పొన్నూరు, మే 20,ప్రభాతవార్త: నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు చదరంగం ఆట ఎంతగానో దోహదపడుతుందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక జెఎంఆర్ కళ్యాణమండపంలో మంగళవారం జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను బాలాజీ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో అండర్-11 బాల, బాలికలు, ఓపెన్ రాపిడ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబు




మాట్లాడుతూ చదరంగం ఆట ఒక క్లాసిక్ వ్యూహాత్మక ఆట అని చెప్పారు. ఈ చదరంగం ఆడడం ద్వారా మనలో జ్ఞాపకశక్తి, ప్రణాళిక, సమస్య పరిష్కారంతోపాటు విమర్శనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇది పిల్లల అభిజ్ఞా నైపుణ్యాలను మెరుగుపరుస్తుందన్నారు. వివేకా ఫాస్టర్ స్కూల్ డైరెక్టర్ ఉప్పల సుకుమార్ మాట్లాడుతూ చదరంగం ఆట శ్రద్ధాశక్తి, దాని పరిధిని పెంచుతుందన్నారు. మరీ ముఖ్యంగా పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. వయసుతో వచ్చే జ్ఞాపకశక్తి క్షీణతను నివారించడానికి, అభిజ్ఞా క్షీణతను తగ్గించడానికి సహాయపడుతుందన్నారు. డాక్టర్ మారం శివకుమార్ మాట్లాడుతూ చదరంగం ఆట క్రీడాకారుల్లో సహనాన్ని పెంపొందిస్తుందన్నారు. సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరుస్తుందన్నారు. శ్రద్ధను పెంచడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సుమారు 75జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి, డాక్టర్ హిమబిందు, క్రీడాకారుడు సూర్యనారాయణ ప్రసంగించారు. ఆటల పోటీలకు గంగరాజు మురళీకృష్ణ, షేక్ బాజీబాషా న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## బాడవ టోల్‌ప్లాజా వద్ద 'గడ్డి' ప్లాన్‌కు రూటు మార్చిన దేవినేని అవినాష్

ఎ కొండూరు, మే 20, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై అధికార టిడిపి కూటమి, వైసిపిల మధ్య సోమవారం ఏర్పడిన తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల మధ్య సోమవారం చైర్మన్ ఎన్నిక కోరం లేక ఆర్‌డిఓ కె మాధురి వాయిదా వేసి తిరిగి మంగళవారం నిర్వహిస్తామని ప్రకటించడంతో టిడిపి, వైసిపి శ్రేణుల, నాయకుల, కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో మంగళవారం కూడా ఎన్నికల అధికారులు వాయిదా వేశారు. ఈ ఎన్నిక నేపథ్యంలో సోమవారం తిరువూరు చేరుకున్న ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్, అతని అనుచరులు రావడం మరింత ఘర్షణ వాతావరణం ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడడంతో అక్కడి పరిస్థితుల దృష్ట్యా, గడ్డి కృష్ణారెడ్డి, దేవినేని అవినాష్ తిరువూరు రాకుండా అడ్డుకుంటామని భీష్మ ప్రతిజ్ఞ చేయడం , అవినాష్ మంగళవారం తిరువూరు వస్తున్నాడనే సమాచారం తెలుసుకున్న మండల తె.దె.పా అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇబ్రహీంపట్నం, తిరువూరు జాతీయ రహదారి (30), మైలవరం మండలం బాడవ ఎన్‌హెచ్ (30) టోల్‌ప్లాజా వద్ద అడ్డుకోటానికి భారీసంఖ్యలో చేరుకోవడంతో పోలీసులకు కృష్ణారెడ్డికి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అవినాష్ శ్రేణులు, నాయకులు బాడవ రూటుమార్చి వేరే మార్గం ద్వారా ఎ కొండూరు మండలం రేపూడి మీదుగా వెళుతుండగా, మాధవరం, రేపూడి



గ్రామాల్లో టిడిపి శ్రేణులు భారీగా చేరుకుని అడ్డుకున్నారు. ఈ సమయంలో అక్కడే వున్న పోలీసులు అవినాష్‌ను తిరువూరు వెళ్ళకుండా అరెస్ట్ చేసి మైలవరం మండలం రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది. దీంతో ఇరువర్గాల శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.


## మహిళల టి20 వరల్డ్ కప్..
# క్వాలిఫయర్స్‌కు నేపాల్, థాయ్ అర్హత
### చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఎమిరేట్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 వరల్డ్ కప్-2026 గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు నేపాల్, థాయ్‌లాండ్ జట్లు ఆఖరి నిముషంలో అర్హత సాధించాయి. ఆసియా క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శన కనపర్చిన ఈ రెండు జట్లు వరల్డ్ కప్ బెర్త్ కోసం పోటీ పడేందుకు అర్హత సాధించాయి. తమ చివరి లీల్ మ్యాచ్‌ల్లో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌పై విజయాలు సాధించిన నేపాల్, థాయ్‌లాండ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించాయి. గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు ఇప్పటికే స్కాంట్లాండ్, బంగ్లాదేశ్ జట్లు అర్హత సాధించాయి. ఇక యూరప్, ఆఫ్రికా క్వాలిఫయర్స్ నుండి అర్హత సాధించే జట్లేవో తెలియాల్సి ఉంది. ఈరెండు టోర్నీల నుండి రెండు జట్లు వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధిస్తాయి. అనంతరం గ్లోబల్‌క్వాలిఫయర్స్‌లో ఆరు జట్లు పోటీ పడగా, అందులో నాలుగు జట్లు వరల్డ్ కప్‌కు అర్హత సాధిస్తాయి. కాగా2026 మహిళల టీ20 వరల్డ్ కప్ ఇంగ్లండ్ వేదికగా జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 12జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోయి పోటీ పడతాయి. ఆతిథ్య దేశ హోదాలో ఇంగ్లండ్‌తొలుత ఈ వరల్డ్‌కప్‌కు అర్హత సాధించగా, ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక దేశాల జట్లు ఈ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించాయి. మిగిలిన నాలుగు బెర్త్‌లు గ్లోబల్ క్వాలిఫయర్స్ ద్వారా నిర్ణయం అవుతాయి. ఈ టోర్నీలో న్యూజిలాండ్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది.

# లాటిన్ అమెరికాతో ఛెత్రి శాశ్వత అగ్రిమెంట్
### తొలి భారత్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రికార్డు



**న్యూఢిల్లీ:** లాటిన్ అమెరికన్ జట్టుతో భారత్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు బిజయ్ ఛెత్రి శాశ్వత ఒప్పందం చేసుకున్నాడు. ఉరుగ్వే క్లబ్ కోలన్ ఎఫ్‌సితో పూర్తి సమయం ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా బిజయ్ ఛెత్రి దక్షిణ అమెరికా జట్టులో శాశ్వతంగా చేరిన మొదటి భారతీయ ఆటగాడిగా నిలిచాడు. మణిపూర్‌కు చెందిన ఛెత్రి, 2016లో షిల్లాంగ్ లాజోంగ్‌తో తన ఫుట్‌బాల్ కెరీర్‌ను ప్రారంభించాడు. 2018లో ఇండియన్ ఆరోస్‌తో సీనియర్‌గా అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి అతను తనతొలి ఐఎస్ఎల్‌క్లబ్ అయిన చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్‌లో చేరడానికి ముందు చెన్నై సిటీ, రియల్ కాశ్మీర్ మరియు శ్రీనిధి డెక్కన్ వంటి క్లబ్‌లకు ఆడాడు. అయితే, కోలన్‌లో ఛెత్రి గత సీజన్‌లో కేవలం 25 నిమిషాలు మాత్రమే ఆడాడు. ఉరుగ్వేలోని సెగుండా డివిజన్ ప్రొఫెషనల్ (రెండవ డివిజన్)లో పోటీ పడుతున్నాడు. 23 ఏళ్ల సెంటర్‌బ్యాక్ గతసీజన్‌లో చెన్నైయిన్ ఫుట్‌బాల్‌క్లబ్ తరపున పాల్గొంటున్నాడు. ఈసారి దాన్ని మరింతగా మెరుగుపరచుకోవాలనే ప్రయత్నంలో ఉన్నాడు.




## ఉమెన్ టెన్నిస్ అసోసియేషన్ ర్యాంకింగ్స్‌లో..
# అగ్రస్థానంలో సబలెంకా
### 2 నుండి 5వ ర్యాంక్‌కు పడిపోయిన స్వియాటెక్
### శ్రీవల్లికి 287, సహజకు 316 ర్యాంక్

**న్యూఢిల్లీ:** ఉమెన్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యూటిఏ) ర్యాంకింగ్స్‌లో అరినా సబలెంకా అగ్రస్థానాన్ని ఆక్రమించింది. రోమ్‌లో రన్నరప్‌గా నిలిచిన తర్వాత అమెరికాకు చెందిన కోకో గౌఫ్ తన కెరీర్‌లో 2వ ర్యాంకుకు తిరిగి చేరుకుంది. డబ్ల్యూటిఏ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకునే ముందు ఇగా స్వియాటెక్ 5వ స్థానానికి పడిపోయింది. 23 ఏళ్ల స్వియాటెక్ ఈ నెల 25 నుండి జూన్ 8 వరకూ పారిస్‌లో జరగనునన రోలాండ్ గారోస్‌లో వరుసగా ఐదవ టైటిల్‌ను గెలుచుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే మాజీ ప్రపంచ నంబర్ వన్ అయిన పోలిష్ క్రీడాకారిణి, 2024 ఎడిషన్ క్లే మేజర్‌లో విజయం సాధించినప్పటి నుండి స్వియాటెక్ ఇబ్బంది పడుతోంది. ఇటీవల ఆమె ఇటాలియన్ ఓపెన్‌లో 32వ రౌండ్‌లో అమెరికన్ డేనియల్ కాలిన్స్ చేతిలో ఓడిపోయింది. దీని ఫలితంగానే స్వియాటెక్ ర్యాంకింగ్స్‌లో 2 నుండి 5వ స్థానానికి పడిపోయింది. ఇక ఇటాలియన్ ఓపెన్‌ను సొంతం చేసుకున్న జాస్మిన్ పావోలిని 5వ స్థానం నుండి నాల్గవ స్థానానికి చేరుకోగా, గౌఫ్ స్వదేశీయురాలుజెస్సికా పెగులా 4వ స్థానం నుండి 3వ స్థానానికి చేరుకుంది. అలాగే రోమ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో గౌఫ్ చేతిలో ఓడిపోయిన రష్యన్ టీనేజర్ మిర్రా ఆండ్రీవా, ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ మాడిసన్ కీస్‌ను అధిగమించి ఆరో స్థానంలో నిలిచింది. ఇక భారత్ ప్లేయర్లకు సంబంధించి టాప్ 100లో ఎవరికీ స్థానం దొరకలేదు. ప్రార్థన తోంబరే నాలుగు స్థానాలు ఎగబాకి 148వ ర్యాంక్‌కు, అంకితా రైనా ఒక స్థానం ఎగబాకి 208వ ర్యాంక్, రుతుజా భోసలే 20 పాయింట్లు పడిపోయి 242వ స్థానానికి, ఆరు స్థానాలు పైకి ఎగబాకిన రియా భాటియా 258వ ర్యాంక్, భమిడిపాటి శ్రీవల్లి 282వ ర్యాంకుకు, ఏడు స్థానాలు ఎగబాకి 316వ ర్యాంక్‌తో యమలపల్లి సహజ, ఆరు స్థానాలు ఎగబాకిన వైదేహీ 355వ ర్యాంక్ లభించింది.

# హైదరాబాద్ విక్టరీతో ప్లే ఆఫ్స్ నుండి లక్నో ఔట్
### గుజరాత్,బెంగళూరు, పంజాబ్ కన్ఫర్మ్.. నాలుగో ప్లేస్‌కు ముంబయి, ఢిల్లీ మధ్య నేడు కీలక పోరు





**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, సీజన్ 18 ప్లేఆఫ్‌లకు సంబంధించిన లెక్కలు ముగింపు దశకు వస్తున్నాయి. ప్రస్తుతానికి గుజరాత్, బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇక నాలుగో జట్టు గురించి మాత్రం మరో రోజు ఆగాల్సిందే. ఇందు కోసం రెండు జట్లు పోటీపడనున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోవడం ద్వారా, లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ రేస్‌కు చేరుకునే ఆశలకు కూడా తెరపడింది. ఇక ఇప్పుడు ప్లేఆఫ్స్‌లో మిగిలిన స్థానం కోసం రెండు జట్లు ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ రేసులో మిగిలి ఉన్నాయి. ముంబై, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్ సమీకరణాన్ని చూస్తే పాయింట్ల పట్టికలో రెండు జట్ల స్థానాలు కీలకం కానున్నాయి. ముంబై ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. 12 మ్యాచ్‌ల తర్వాత ముంబై ఖాతాలో 14 పాయింట్లు ఉన్నాయి. ఢిల్లీ 12 మ్యాచ్‌లలో 13 పాయింట్లు సాధించి పట్టికలో 5వ స్థానంలో ఉంది. అంటే, గ్రూప్ దశలో రెండు జట్లకు చెరొక మ్యాచ్ మిగిలి ఉంది. దీంతో ఈ ఇరుజట్లలో ఒకరు ప్లేఆఫ్స్‌కు చేరుకోనున్నారు. ఇందుకు ఈ నెల 21 కీలకమైంది. ఈ రోజున ముంబై వర్సెస్ ఢిల్లీ ముఖాముఖిగా తలపడ్డాయి. అంటే, ఒకరి జట్టు గెలిస్తే, వారిలో ఒకరి ఓటమి ఖాయం. రెండు జట్లకు ఓడిపోవడం అంటే, ప్లే ఆఫ్స్ నుంచి బయటపడడమే అని తెలుసు. ఈసారి రెండు జట్లు వాంఖడేలో ఒకదానికొకటి తలపడుతున్నాయి. కాబట్టి, ఇది ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రతీకార మ్యాచ్ అవుతుంది. ఎందుకంటే గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ తమ సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. ఢిల్లీ ప్రతీకారం తీర్చుకుంటే, ముంబై ఇండియన్స్ పురోగతి కథ ఇక్కడ ఆగిపోతుంది. ప్లేఆఫ్ సమీకరణం ప్రకారం ఢిల్లీ అయినా ముంబై అయినా, రెండూ తమ మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవాలి. ఇటువంటి పరిస్థితిలో, ఈ నె 21న ఈ ఇద్దరి మధ్య ఘర్షణ మరింత ముఖ్యమైనది అవుతుంది. ఒకరితో ఒకరు తలపడిన తర్వాత, రెండు జట్లు చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ముంబై, ఢిల్లీ జట్లు తొలిసారి పంజాబ్ కింగ్స్ సవాలును ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ముంబై, ఢిల్లీ రెండూ జైపూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడవలసి ఉంది. జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియం రికార్డు ఢిల్లీకి అనుకూలంగా ఉంది. ముంబై కంటే ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడడమే కాకుండా, ఎక్కువ విజయాలు కూడా సాధించింది. మునుపటి గణాంకాల ప్రకారం ప్రతిదీ అలాగే ఉంటే, ప్లేఆఫ్ రేసులో ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ కంటే ముందుండటం కష్టమే అనిపిస్తుంది.

# టి 20లో యుఎఇ రికార్డు విజయం
### 2 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో పసికూన అయిన యూఏఈ రికార్డు విజయం సాధించింది. తమ చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్‌పై విజయం నమోదు చేసింది. టీ20 మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం బరిలోకి దిగిన యూఏఈ మరో బంతి మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లు తంజిద్ హసన్ (59), లిటన్ దాస్ (40), నజ్ముల్ హసన్ షాంటో (27), తౌహిద్ హృదోయ్ (45), జాకిర్ అలీ (6 బంతుల్లో 18) రాణించడంతో భారీ స్కోర్ చేసింది. యూఏఈ బౌలర్లలో జవాదుల్లా 3 వికెట్లు, సాఘిర్ ఖాన్ 2 వికెట్లు తీశారు. తదుపరి భారీ లక్ష్య ఛేదనకు దిగిన యూఏఈని కెప్టెన్ మహమ్మద్ వసీం (42 బంతుల్లో 82) అద్భుత ఇన్నింగ్స్ ఆడి గెలిపించాడు. వసీం ఔటయ్యే సరికి యూఏఈ లక్ష్యానికి ఇంకా దూరంలో ఉన్నా, వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు తలో సిక్సరో, బౌండరీనో బాది జట్టు గెలుపునకు దోహదపడ్డారు. చివర్లో ధృవ్ పరాషార్ (11), హైదర్ అలీ (15 నాటౌట్) జాగ్రత్తగా ఆడి యూఏఈకి రికార్డు విజయాన్ని అందించారు. యూఏఈ 18.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. బంగ్లా బౌలర్లలో షోరీఫుల్, నహీద్ రాణా, రిషద్ హొసేన్ తలో రెండు వికెట్లు తీయగా, తన్వీర్ ఇస్లాం, తంజిమ్ హసన్ చెరో వికెట్ పడగొట్టారు. కాగా ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో యూఏఈ 1-1తో సమంగా నిలిచింది. ఈ సిరీస్ కోసం యూఏఈలో (షార్జా) పర్యటిస్తున్న బంగ్లాదేశ్ తొలి మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నిర్ణయాత్మక మైన మూడో టీ20 ఈ నెల 21న షార్జాలో జరుగనుంది.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి బలహీన సంకేతా లు, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,700 దిగువకు చేరింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా నష్టపోగా, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ షేర్లు 1 శాతానికి పైగా నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.94 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.50 లక్షలు క్షీణించి రూ.440.23 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,116.17 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,153.70 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 872.98 పాయింట్ల నష్టంతో 81,186.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల నష్టంతో 24,683.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఐటీసీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అమెరికా ప్రభుత్వ అప్పులపై ఆందోళన నేపథ్యంలో యూఎస్ క్రెడిట్ రేటింగ్‌ను మూడీస్ డౌన్‌గ్రేడ్ చేసింది. దీంతో అక్కడి 30 ఏళ్ల బాండ్ రాబడులు 2023 నవంబర్ తర్వాత గరిష్ఠ స్థాయి అయిన 5.03 శాతానికి చేరాయి. బాండ్ రాబడులు పెరగడంతో భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లకు లిక్విడిటీ తగ్గొచ్చన్న భయాల తో మన మార్కెట్లు పడ్డాయి. గత కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థా గత ఇన్వెస్టర్లు మే 19న అమ్మకాలకు దిగారు. రూ.526 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత సైతం రూ.238 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు.



భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో 4 శాతం మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ వంటి లార్జ్‌క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతుండడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముమ్మరం

**న్యూఢిల్లీ, మే 20:** భారత్, అమెరికా ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఏ) మొదటి దశను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు దేశాలు చర్చలను ముమ్మరంచేశాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. మొదటి దశ ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేసే దిశగా తమ మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని ఎక్స్ వేదికగా తెలిపారు. మంత్రుల స్థాయి సమావేశాల అనంతరం రెండు దేశాల ప్రధాన సంధానకర్తల మధ్య చర్చలు ఈనెల 22 వరకు నిర్వహించను న్నారు. ఈ ఏడాది సెప్టెంబరు అక్టోబరు నాటికి తొలిదశ ఒప్పం దాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈచర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానికనిబంధనల అమలు, టారిఫ్ మినహాయింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ ఒప్పం దంలో భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయ నాలు,రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్



(ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తు లు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. ఈఒప్పందం కోసం రెండు దేశాలు నిబంధనల్ని ఖరారుచేశాయి. ఇందులో సుంకాలు, వస్తువులు, సేవలు, సుంకేతర అడ్డంకులు,కస్టమ్స్ వంటి అంశాలు ఉన్నాయి. అమెరికా, భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథం గా కొనసాగుతుంది. విస్తృతమైన వాణిజ్య లోటును తగ్గించేందుకు టారిఫ్ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఏప్రిల్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే.

# బంగ్లాదేశ్‌లో స్టార్‌లింక్ పాగా

**వాషింగ్టన్, మే 20:** ఎలాన్‌మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ యాజమాన్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ స్టార్ లింక్ బంగ్లాదేశ్‌లో అధికారికంగా సేవలు ప్రారంభించిట్లు ప్రకటించింది. ఇది దేశ డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పురోగతిని సూచిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్, నెట్‌వర్క్ సమస్యలతో పోరాడుతున్న మారుమూల, వెనుకబడిన ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్టార్ లింక్ విభిన్న యూజర్ అవసరాలను తీర్చడానికి బంగ్లాదేశ్‌లో వివిధ సబ్‌స్క్రిప్షన్ ప్యాకేజీలను ప్రవేశ పెట్టింది. స్టార్ లింక్ రెసిడెన్స్ ప్లాన్‌లో భాగంగా నెలకు 6వేల టాకా ధర రూ.4,200తో ప్రామానిక గృహ వినియోగానికి ఇంటర్నెట్ అందిస్తున్నారు. రెసిడెన్సీ లైట్ ప్లాన్‌లో భాగం గా నెలకు 4,200 టాకా రూ.2,900 ధరతో నెట్ సేవలు అందిస్తున్నారు. వన్ టైమ్ సెటప్ ఫీజు కింద 47వేల టాకాలు రూ.32వేలు చెల్లించాల్సి ఉంటుంది. స్టార్ లింక్ డిష్, రౌటర్‌తో సహా పరికరాల ఖర్చులు ఇందులో కవర్ అవుతాయి.



# నిస్సాన్ ప్లాంట్ల మూసివేత వార్తలపై కంపెనీ క్లారిటీ!

**న్యూఢిల్లీ, మే 20:** దేశంలోని కొన్ని తయారీ ప్లాంట్లను మూసివేస్తారని వస్తున్న వార్తలను నిస్సాన్ మోటార్ ఇండియా అధికారికంగా తోసిపుచ్చింది. తమ కార్యకలాపాలు, డీలర్లు, భాగస్వాములు, వినియోగదారులకు సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. ఇండియాలో తమ సర్వీసులపట్ల ఉన్నట్లు కంపెనీ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. నిస్సాన్ కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా మెక్సికోలో ఫ్రాంటియర్, నవరా పికప్స్ ఉత్పత్తి ఏకీకృతం చేస్తున్నట్లు ప్రకటించడం తో ఈ పుకార్లు వెలువడ్డాయి. అయితే ఈ మార్పుల వల్ల భారత తయారీ ప్లాంట్లు ప్రభావితం కావని నిస్సాన్ స్పష్టం చేసింది. భారత దేశంలో తమ వ్యాపార వ్యూహం బలంగాఉందని, ఏ కర్మాగారంలో కార్యకలాపాలను నిలిపి వేసే అధికారిక ప్రణాళికలు లేవని వాటాదారులకు హామీ ఇచ్చింది. మార్చి 2025లో రెనాల్ట్ గ్రూప్ రెనాల్ట్ నిస్సాన్ ఆటోమోటివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 51శాతం వాటాను కొనుగోలు చేస్తుందని నిస్సాన్ ప్రకటించింది. ఈ చర్య రెనాల్ట్-నిస్సాన్ ప్రపంచ



భాగస్వామ్యాన్ని కీలకం కానుందని కంపెనీ తెలిపింది. ఇది చెన్నై ఆధారిత ఉత్పత్తి రెనాల్ట్ పూర్తి నియంత్రణను తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇదిలా ఉండగా, నిస్సాన్ భారతదేశ వ్యాపారం పూర్తిగా పనిచేస్తుందని, కస్టమర్ నిమగ్నత, డీలర్‌షిప్ విస్తరణపై నిరంతరం దృష్టిపెడతామని కంపెనీ స్పష్టం చేసింది.

## వాణిజ్యం

# మహదేవ్ బెట్టింగ్‌యాప్ కుంభకోణంపై 'ఇడి' దర్యాప్తు

**ముంబై, మే 20:** మహదేశ్ బెట్టింగ్‌యాప్ కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సిఇఒ నిశాంత్ పిట్టిని విచారిస్తున్నట్లు తెలిపింది. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల్లో పిట్టి ప్రమేయం ఉందని ఇడి అనుమానిస్తోంది. ఈ వ్యవహారంతో స్టాక్ మానిప్యులేషన్, మనీలాండరింగ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసోసియేట్ ల్యాప్‌టాప్ నుంచి స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలు ద్వారా పిట్టిని అక్రమ బెట్టింగ్ ప్లాట్ ఫామ్ అయిన స్కై ఎక్ఛేంజ్‌కు ఏజెంట్‌గా గుర్తించినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ఆపరేటర్లతో సంబంధం ఉన్న డొల్ల కంపెనీలకు ఈజ్ మై ట్రిప్ చెల్లింపులు చేసిందని దర్యాప్తు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఇడి పిట్టి నివాసంలో సోదాలు నిర్వహించి రూ.7 లక్షలు స్వాధీనం చేసుకుంది. స్టాక్ ధరలను తారుమారు చేయడం, చట్టవిరుద్ధమైన ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడం లక్ష్యంగా ఉన్న బిగ్ నెట్‌వర్క్‌లో భాగంగా ఈ లావాదేవీలు జరిగాయని అధికారులు భావిస్తున్నారు. నిషాంత్ పిట్టి ఈ ఆరోపణలను ఖండిస్తూ ఇడి సూచించిన వ్యక్తులు, కంపెనీల గురించి తనకు తెలియదని స్పష్టం చేశారు. 2017 నుంచి ఈజ్ మై ట్రిప్ ఏ సంస్థలకు చెల్లింపులు చేయలేదని, పారదర్శకత, చట్టబద్ధమైన కార్యకలాపాలకు తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నానని, అన్ని ఆర్థిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు.




# ప్రొటీన్ ఈగవ్ షేర్లు భారీ పతనం

**ముంబై, మే 20:** ఇ-గవర్నెన్స్ సేవలు అందించే ప్రొటీన్ ఈగవ్ టెక్నాలజీ షేర్లు భారీ గా పతనం అయ్యాయి. రెండు ట్రేడింగ్ సెషన్లలో ఈ స్టాక్ విలువ దాదాపు 30 శాతం మేర క్షీణించింది. సోమవారం ట్రేడింగ్ 20 శాతం మేర పతనం కాగా, మంగళవారంట్రేడింగ్ ఆరంభంలో 13 శాతం మేర నష్టాన్ని చవిచూసి తర్వాత కోలుకుంది. మధ్యాహ్నం 1.15 గంటల సమయానికి 8.76 శాతం నష్టంతో 1,043.00 వద్ద కొనసాగింది. కీలకమైన పాన్ 2.0 ప్రాజెక్టుకు ప్రొటీన్‌ఈగవ్ అర్హత సాధించకపోవడమే షేర్లు పతనానికి కారణం. పాన్‌కు కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం పాన్ 2.0 ప్రాజెక్టును చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్, డెవలప్‌మెంట్, ఆపరేషన్స్, మెయింటెయినెన్స్ కోసం ఆదాయపు పన్ను శాఖ బిడ్డింగ్‌లు ఆహ్వానించగా, ప్రాజెక్టును చేజిక్కించుకోవడంలో ప్రొటీన్ ఈగవ్ విఫలమైంది. మేనేజ్డ్ సర్వీస్ ప్రొవై డర్‌గా వ్యవహరించేందుకు బిడ్డింగ్‌లో పాల్గొనగా తదుపరి రౌండ్‌కు అర్హత సాధించలేదంటూ ఐటీవిభాగం నుంచి తమకు కమ్యూనికేషన్ అందినట్లు ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ప్రొటీన్‌ఈగవ్ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పాన్ ప్రక్రియపై పెద్దగా ప్రభావం ఉండబోదంటూ ఇన్వె స్టర్లకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేసింది. ఈ వ్యాఖ్యలేవీ మార్కెట్‌ను మెప్పించకపోవడం తో షేర్లు పతనం అవుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps